

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 288 పేజీలు : 12 వెల : 6.50


**ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం**
రిక్టర్ స్కేల్‌పై 6.9గా నమోదు 5లో

**రాష్ట్రంలో 35,655 పోలింగ్ కేంద్రాలు** 9లో



శుక్రవారం కరీంనగర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్, హాజరైన ప్రజానీకం

# బిఆర్ఎస్ 100% సెక్యులర్

## దేశంలో అత్యధిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ

### 30న విపక్షాలు తమాషా చూస్తారు

### కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, ప్రజా ఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర విచ్ఛిత్తికి పాల్పడే రాజకీయ పార్టీలకు, నాయకులకు ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. నూటికి నూరు శాతం బిఆర్ఎస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అన్ని కులాలు, మతాలు, అన్ని అన్ని వర్గాల ప్రజల స్వేచ్ఛ, సమ లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానం, చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలం మధురనగర్, హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలలో ≫9

# ఇది కాంగ్రెస్ సునామీ



శుక్రవారం మణుగూరులో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ, హాజరైన ప్రజానీకం

### కెసిఆర్ కొట్టుకు పోవడం ఖాయం

### కాంగ్రెస్ 6 గ్యారంటీలకు నాదే హామీ

### తెలంగాణతో విడదీయరాని బంధం

### మణుగూరు రోడ్‌షోలో రాహుల్ గాంధీ

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబరు 17:** ఈనెల 30న తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలు దొరల పాలనకు ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్న పోరుగా ఎఐసిసి జాతీయ నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ అభివర్ణించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రోడ్ షోలో ఎంపి రాహుల్ గాంధీ పాల్గొన్నారు. శుక్రవారం ఢిల్లీ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్ గాంధీ అక్కడి నుండి హెలికాప్టర్ ద్వారా పినపాక నియోజకవర్గం మణుగూరు పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు మధ్యాహ్నం 12:30 గంటలకు చేరుకున్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ≫9

## పోల్ పోరు

### అమిత్‌షా నేడు హైదరాబాద్ రాక

#### 3 జిల్లాల్లో పర్యటన



**హైదరాబాద్, నవంబరు 17 ప్రభాతవార్త:** తెలంగాణలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా షెడ్యూల్‌లో మార్పు చోటుచేసుకుంది. వాస్తవంగా శుక్రవారం హోంమంత్రి పర్యటన ఖరారు అయింది. కానీ పలు కారణాల దృష్ట్యా షెడ్యూల్‌లో మార్పు జరిగింది. శనివారం 12గంటలకు హైదరాబాద్ రానున్నారు. బేగంపేట నుంచి నేరుగా గద్వాల సభకు అమిత్ షా వెళ్లి ప్రసంగిస్తారు. తరువాత నల్గొండ, వరంగల్ జిల్లాలో పర్యటనఉంది. తరువాత హైదరాబాద్‌కు రానున్నారు. హైదరాబాద్‌లో అమిత్ షా బిజెపి మేనిఫెస్టోలను విడుదల చేయనున్నారు. అనంతరం సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితితో పాటు అన్ని అనుబంధ విభాగాలతో నిర్వహించే జాతీయ సమావేశానికి అమిత్ షా హాజరుకానున్నారు. ఈ భేటి ముగిసిన తరువాత అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్‌కు వెళ్లనున్నారు.



శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే. చిత్రంలో మాణిక్‌రావ్ ఠాక్రే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, మధుయాష్కి, శ్రీధర్‌బాబు తదితరులు

## అభివృద్ధికి హామీ పత్రం

# కాంగ్రెస్ మేనిఫెస్టో

**హైదరాబాద్, నవంబరు17,ప్రభాతవార్త:** కాంగ్రెస్ మేనిఫెస్టో సర్వమతాల సంక్షేమం, అభివృద్ధికి హామి పత్రం వంటిది.. హిందువులకు భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్‌లకు బైబిల్ మాదిరిగా కాంగ్రెస్ పాలకులకు మార్గనిర్దేశనం కోసం అత్యంత విలువైనది అని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే శుక్రవారం 42 పేజిల ఎన్నికల ప్రణాళిక విడుదల చేస్తూ వ్యాఖ్యానించారు. నియామకాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఉద్యోగ నియామక భర్తీ తేదిలను కూడా ప్రకటిస్తూ నిరుద్యోగ యువతను ఆకట్టుకొనేలా జాబ్ క్యాలెండర్ ప్రకటించి కొత్త ఒరవడికి మేనిఫెస్టో తెరలేపింది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగ్యారెంటీలకు అనుబంధంగా 37 అంశాలతో మేనిఫెస్టోను రూపొం దించారు. తెలంగాణలో ప్రజాస్వామిక పాలన అంది స్తామనే హామితో మేనిఫెస్టో మొదలు పెట్టి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలను టిఎస్ పిఎస్‌సి ద్వారా నియామకాలు చేస్తామని గ్రూప్-1,గ్రూప్-2,గ్రూప్ -3, గ్రూప్ -4 నియామకాలతో పాటు డిఎస్‌సి ఉపాధ్యాయుల నియమకం, అగ్రికల్చరల్, పోలీసు, ఆర్ అండ్ బి, వైద్యం, మోటారురవాణశాఖ వంటి 13 రకాల ఉద్యోగాల నియామక పరీక్ష తేదిలతో రూపొం దించిన క్యాలెండర్‌తో ముగుస్తుంది.

సకలజనుల ఆశలకు అనుగుణంగా మేనిఫెస్టోను రూపొందించారు. సమకాలిన సమాజంలో ప్రతి సగటు పౌరుడు ఎదుర్కొనే ≫2

- ధరణికి బదులుగా భూమాత పోర్టల్
- వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంటు
- కులగణనతో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు
- విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు
- సిఎం కార్యాలయంలో ప్రతిరోజూ ప్రజా దర్బార్
- రూ. 500కే గ్యాస్ సిలిండర్
- ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు
- 50యేళ్లు దాటిన కళాకారులకు పెన్షన్‌లు

కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసిన పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



శుక్రవారం మంచిర్యాల రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

# కెసిఆరే మళ్లీ సిఎం

## డిసెంబర్ 3 తర్వాత 'సౌభాగ్య లక్ష్మి' అమలు

### కరెంటు కావాలా! కాంగ్రెస్ కావాలా?

### మంచిర్యాల రోడ్‌షోలో మంత్రి కెటిఆర్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంచిగా నడిచే ప్రభుత్వాన్ని ప్రగతిలో దూసుకెళ్తున్న రాష్ట్రాన్ని ఎవరు పడితే వారి చేతుల్లో పెడదామా? ప్రజలు ఆలోచించాలని మంత్రి కెటిఆర్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంత్రి కెటిఆర్ విస్తృతంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అందులోభాగంగా శుక్రవారం మంచిర్యాలలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్‌షోలో కెటిఆర్ పాల్గొన్నారు. మంచిర్యాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నస్పూర్ మీదుగా జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి శ్రీనివాస్ టాకిస్, ముఖరాం చౌరస్తా, అర్చన టెక్స్ చౌరస్తా, పోలీస్ స్టేషన్, బెల్లంపల్లి చౌరస్తా వరకు ముఖ్య కూడళ్లలోజరిగే రోడ్ షోలో పాల్గొన్నారు. ఒకవైపు కాంగ్రెస్.. మరోవైపు బిజెపి నేతలు ఢిల్లీ నుంచి రాష్ట్రానికి వస్తున్నారని వారందరి అజెండా ఒక్కటేనన్నారు. ఎలాటైనా కెసిఆర్ గొంతు నొక్కాలని చేస్తున్నారని ఆరోపించారు. ఎంత మంది వచ్చినా సరే బిఆర్ఎస్ మాత్రం రాష్ట్ర ప్రజల మాదే భారం వేసి ముందుకెళ్తుందన్నారు. రెవెన్యూ డివిజన్‌గా ఉన్న మంచిర్యాలను ముఖ్యమంత్రి కెసిఆర్ జిల్లాగా అభివృద్ధి చేశారన్నారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ తెలంగాణ ఇస్తానని వందల మందిని పొట్టన పెట్టుకుందన్నారు. కరెంటు కష్టాల గురించి కాంగ్రెస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదని మంత్రి కెటిఆర్ ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే మంచిర్యాలలో ఐటి హబ్ ≫2



శుక్రవారం మందా జగన్నాథంను పార్టీలోకి స్వాగతిస్తున్న ఖర్గే

### కాంగ్రెస్‌లో చేరిన మందా జగన్నాథం, విజయశాంతి

**హైదరాబాద్/ఇటిక్యాల, నవంబరు 17,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీలో వలసల వేగం పెరుగుతోంది. బిజెపి,బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ వైపు అడగులువేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ అధికారప్రతినిధి మాజీ ఎంపి మందా జగన్నాథం, బిజెపి నాయకురాలు మాజీ ఎంపి విజయశాంతి శుక్రవారం ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో చేరారు. తెలంగాణవ్యతిరేకులతో వేదిక పంచు ≫2



శుక్రవారం విజయశాంతిని పార్టీలోకి స్వాగతిస్తున్న ఖర్గే

## చిత్తశుద్ధిలేని కాంగ్రెస్ ప్రణాళిక



### ఎన్నికల్లో ఓట్ల కోసమే ఆ పార్టీ ఎత్తుగడ

### తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ కాదు.. ప్రజలే మెడలు వంచి తీసుకున్నారు

### - బిజెపి రాష్ట్ర చీఫ్ కిషన్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 17:** రాష్ట్రానికి బిజెపి అగ్రనేతలు వరుసగా రానుండటంతో శనివారం నుంచి ఆ పార్టీ ప్రచారం హోరెత్తనుంది. తదుపరి కార్యాచరణపై శుక్రవారం బిజెపి మీడియా సెంటర్‌లో పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొని శనివారం జరగబోయే కార్యక్రమాల కోసం వివరించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదని... ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని విస్తృతంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. ప్రచారంలో భాగంగా దేశ ప్రధాని మోడీ,కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ,యోగి ఆదిత్యనాత్,హిమంత విశ్వశర్మ సభల్లో పాల్గొంటారని తెలిపారు. ఇంటింటికి వెళ్లి కెసిఆర్ కుటుంబం, అవినీతి పాలనను ప్రజలకు తెలియజేస్తామని వివరించారు.

ఎన్నికల మేనిఫెస్టో క్షేత్ర స్థాయిలోకి వెళ్లేలా కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్ని హామీలు ఇచ్చినా.... 75ఏళ్లలో ఒక హామీ అమలు చేయలేదని విమర్శించారు. మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం, కాబట్టి ఆ పార్టీ ఇచ్చినటు వంటి ఎన్నికల ప్రణాళికపై, గ్యారెంటీలపైన ఎక్కువగా చర్చించాల్సిన అవసరం లేదని, ఎక్కువగా అంచనాలు వేయాల్సిన ≫2

# నేడే బిజెపి మేనిఫెస్టో

## ఇంద్రధనస్సుగా నామకరణం!

### ఆవిష్కరించనున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**హైదరాబాద్, నవంబరు 17 ప్రభాతవార్త:** బిజెపి ఎన్నికల మేనిఫెస్టో సిద్ధమైంది. నేడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆవిష్కరించనున్నారు. ఏడు ప్రధాన అంశాలపై ప్రధానంగా ప్రచారం చేయనున్నారు. వీటికి ఇంద్రధనస్సుగా నామకరణం చేసినట్లు సమాచారం. బిఆర్ఎస్ మేనిఫెస్టో, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు ధీటుగా రూపొందించారని బిజెపి నేతలు చెబుతున్నారు. అధికారంలోకి రాగానే ఏడు ప్రధాన అంశాలపై తక్షణమే అమలు చేయనున్నట్లు సమాచారం. ఈ హామీల అమలుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడినే గ్యారెంటీగా చెబుతూ శనివారం అమిత్ షా చేతులు మీదుగా విడుదల చేస్తున్నట్లు తెలిపారు. బిజెపి మేనిఫెస్టోలో ప్రధానంగా ఉచిత విద్య, వైద్యం ఉండనున్నాయి. నిరుద్యోగులు, రైతులపై కూడా దృష్టిసారించినట్లు తెలిసింది. కెసిఆర్ సర్కారు ఉపాధి కల్పనపై విఫలమైందని ప్రచారంచేస్తూ తాము వస్తే నిరుద్యోగలకు సంబంధించిన నోటిపికేషన్లు ఇవ్వడంతోపాటు ఉద్యోగ అవకాశాలపై మేనిఫెస్టోను చేర్చినట్లు పేర్కొంటున్నారు. సంక్షేమ పథకాలతో పాటు ప్రతి వ్యక్తికి భీమా పథకంతో అందరికి లబ్దిచేకూర్చే విధంగా భీమా పథకాన్ని తీసుకుని వస్తున్నారు. వరికి కనీసం మద్దతు ధర రూ.3100, ఆయూష్మాన్ భారత్ కింద ప్రస్తుతం ఉన్న రూ.5లక్షల పరిమితిని రూ.10లక్షల రూపాయల పెంచాలని భావిస్తున్నారు. పెళ్లైన ప్రతి మహిలలకు రూ.12000లతో పాటు రూ.500లకు సిలిండర్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, జన ఔషది కేంద్రాల ఏర్పాట్లు, వ్యవసాయ కార్మికులకు యేడాదికి రూ.20వేలు అందించే విధంగా మేనిఫెస్టో పలు అంశాలను పొందుపరిచారు.



ఓటువేసినట్లు వేలుచూపుతున్న మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ దంపతులు

### మధ్యప్రదేశ్ పోలింగ్‌లో ఘర్షణలు

# ఓటింగ్ 71 శాతం

### చత్తీస్‌గఢ్ మలి విడతలో 68 శాతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబరు 17:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు తీవ్ర ఉద్రిక్తతలు,హింసాత్మక ఘటనల మధ్య ముగిశాయి. 230 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు జరగ్గా... శుక్రవారం ఉదయం 7 గంటలనుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం 5 గంటల వరకు 71.11 శాతం పోలింగ్ నమోదైంది. ≫2



అజ్మీర్‌లోని పుష్కర్‌లో శుక్రవారం ఒంటెల పండుగకోసం పెద్ద సంఖ్యలో వచ్చిన వర్తకులు

### కాంగ్రెస్ అధికారంలోకి రాగానే
# ఆరు గ్యారంటీలు అమలు
### - పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**బొంరాస్‌పేట్,నవంబర్17,ప్రభాతవార్త:** పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బొంరాస్‌పేట్, దుద్యాల్, కోత్తపల్లి మండలల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్స్‌లో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి పాల్గోన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వారికి భూ పంపిణీ పట్టాలను పంపిణి చేయడం జరిగిందన్నారు. కొడంగల్ ఎమ్మెల్యేగా నేను ఉన్న ప్పుడు అభివృద్ధి బొంరాస్‌పేట్ అభివృద్ధి చెందిం దని, దుద్యాల్‌ను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని 2018లోనే నేను మాట ఇవ్వడం జరిగిందని నేడు మండల ఏర్పాటు జరిగిందన్నారు. మండల కేంద్రం ఏర్పాటుచేసిని ఇక్కడ ఉండాల్సి న పోలీస్‌స్టేషన్, జూనియర్ కళాశాలతోపాటు ఏ ప్రభుత్వ కార్యలయం కూడా ఇక్కడ ఏర్పాటు కాలేదన్నారు.

నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతలను పడావు పెట్టి కృష్ణ జలాలను ఈ ప్రాంతంకు తీసుకువస్తాం అని ఇక్కడి ప్రజలను కేసీఆర్ మోసం చేశారని, మదన్‌పల్లి నుండి కోస్గి బిటీ రోడ్డు ఇక్కడ ఉన్న తాండలకు రోడ్లు వేయించింది తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే అన్నారు. బిఆర్ఎస్ ఓటుకు పదివేల మనీ మద్యం పంపిణీ చేసి ఈ ఎన్నికలలో గెలవాలనుకుంటుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6గ్యారంటీలను అమలు చేసితీరుతాం అన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వార మహిళలకు ప్రతి నెల 1వ తేదిన 2వేల 5వందల రూపాయాలు వారి బ్యాంకుఖాతాలో వేస్తాం. 5వందల రూపాయాలకే గ్యాస్ సిలిండర్ అందిస్తాం. మహిళలకు అర్టీసీ బస్సులలో ఉచితప్రయాణం, ప్రతి ఇంటికి 2వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తాం. రైతులకు కౌలు రైతులకు ప్రతి సంవత్సరం 15వేల రైతుబంధు, రైతు కూలీలకు ప్రతి సంవత్సరం 12వేల రూపాయాలు అందిస్తామన్నారు. ఇల్లు నిర్మించుకునే ప్రతి పేదవాడికి 5లక్షల రూపాయాల ఆర్థిక సహాయం, రైతులకు 2లక్షల రుణమాఫీతో పాటు వ్యవసాయంకు 24గంటల ఉచిత విద్యుత్ అమలు చేస్తామన్నారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టో

≫ సమస్యలకు ప్రభుత్వ పరంగా పరిష్కారవేదికగా కాంగ్రెస్ మేనిఫెస్టో ఉందనడంలో అతిశయోక్తి లేదు. కాంగ్రెస్ మేనిఫెస్టో ముఖ్యంశాలు ఇలా వున్నాయి.... ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రతిరోజు ప్రజా దర్బార్ నిర్వహణ. తెలంగాణ తొలి మలి దశ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ.25వేలు గౌరవ పెన్షన్,వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం. తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేత. ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ళ స్థలాల పంపిణీ. రైతుకు రూ.2లక్షల రుణమాఫీ. వడ్డీలేని పంట రుణాలను రూ.3 లక్షలకు అందజేస్తాం. వ్యవసాయనికి ఉచితంగా 24గంటల కరెంటు. అన్నిరకాల పంటలకు సమగ్ర బీమా పథకం వర్తింపు. హైకోర్టు ఆదేశానుసారం ప్రజాభిప్రాయం తీసుకొని ఫార్మాసిటిలను రద్దుచేయడం. ప్రతి విద్యార్థికి ఇంటర్‌నెట్ ఉచితంగా సరఫరాచేస్తాం. విద్యారంగంకు 15శాతం నిధులు కేటాయింపు. మూతపడిన ఆరువేల ప్రభుత్వ పాఠశాలలను తిరిగి ప్రారంభిస్తాం. బాసర ట్రిపుల్ ఐటి తరహా మరో నాలుగు ట్రిపుల్ ఐటిలను ఏర్పాటు చేస్తాం. ఆర్యోగశ్రీ పథకం పరిమితి పదిలక్షలకు పెంచి మోకాలు ఆపరేషన్ వర్తించేలా సవరణలు చేస్తాం. విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజనం కార్మికులకు పదివేల రూపాయలు వేతనం చెల్లించాలని ప్రతిపాదన. ధరణి పోర్టల్ స్థానంలో అంతకంటే మెరుగైన భూమాత పోర్టల్ ప్రవేశపెడుతాం, ధరణితో భూమిపై హక్కులు కోల్పోయిన వారికి తిరిగి హక్కులు కల్పిస్తాం. ల్యాండ్ కమిషన్ ఏర్పాటు చేసి భూమిహక్కుల సమస్య పరిష్కరిస్తాం. పేదలకు పంపిణి చేసిన 25లక్షల ఎకరాలపై పూర్తి స్థాయిలో భూయాజమాన్యహక్కులు కల్పిస్తాం. మూడంచెల స్థానిక సంస్థలను బలోపేతం చేసి 73,74 సవరణల ద్వారా సంక్రమించిన బాధ్యతలు హక్కులు అప్పగిస్తాం. గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు 15వందల గౌరవవేతనం ఇస్తాం. మాజీ ఎంపిటిసి ఎంపిపి జడ్పీటిసి సభ్యులకు కూడా పెన్షన్ అందిస్తాం.

ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్‌దారులకు డిఏ తక్షణమే చెల్లిస్తాం. ప్రభుత్వ ఉద్యోగులు కోసం రూపొందించిన సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేస్తాం. ఆర్టీసి ఉద్యోగులకు పిఆర్‌సి ఆరునెలలో ఇచ్చేస్తాం. ఆర్టీసికి రెండు పిఆర్‌సి బకాయిలు కూడా చెల్లిస్తాం. ఆటోడ్రైవర్‌కు సంవత్సరంకు 12వేల రూఎపాయలు ఆర్థిక సహాయం అందిస్తాం. ట్రాఫిక్ చాలనాలు 50శాతం రాయితీ ఇస్తాం. బెల్టుషాపులు రద్దు.

ఎస్సీ వర్గీకరణ అనంతరం మాదిగ, మాల, ఇతర కులాలకు ఆర్థిక సహకార సంస్థలు ఏర్పాటు చేస్తాం. కులగణన చేసి బిసి రిజర్వేషన్ జనాభాదామాషా పద్ధతిలో పెంచుతాం. వెనుకబడిన తరగతుల కులాలు అన్నింటికి ప్రత్యేకంగా ఒక ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. సంచార జాతులకు విద్యా ఉద్యోగ అవకాశాలలో 5శాతం రిజర్వేషన్. బిసి ఆత్మగౌరవ ప్రతికగా ప్రతి జిలా ల్లో ప్రొఫెసర్ జయశంకర్ భవన్ నిర్మిస్తాం. జనగామా జిల్లా పేరు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెడుతాం. వెనుకబడితరగతులకు సబ్‌ప్లాన్ ఏర్పాటు. ఆర్థికంగా వెనుకబడిన ఇబిసిల కోసం ప్రత్యేక సంక్షేమబోర్డు ఏర్పాటు. మైనార్టీ సబ్‌ప్లాన్, హిందు మహిళలకు వివాహసమయంలో లక్ష రూపాయలు నగదు, 10గ్రాముల బంగారం ఇందిరమ్మకానుకగా ఇవ్వడం. సింగరేణిలోలో కారుణ్యనియమాకాల విధానం పున: పరిశీలన చేయడం. సింగరేణి ప్రైవేటీకరణకు చేయకుండా ప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగించడం. బిడికార్మికులకు ఎల్ఐసి తో భీమా, ఇఎస్ఐ పరిధిలోకి తీసుకొనివస్తాం. గీతకార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం. యాదవులకు, కురుమ కులస్థులకు గొర్రెలు పెంచకునేందుకు రూ.2 లక్షల సహాయం ఇవ్వడం.

రాజస్థాన్ తరహాలో అసంఘటిత కార్మికులకు భద్రత. స్వయం ఉపాధి సంఘాలకు పావాలకు వడ్డీ రుణాలు 10లక్షలకు పెంపు, పుట్టిన ప్రతిబిడ్డకు బంగారుతల్లి పథకం వర్తింపు. ప్రతి యుక్తవయస్సు బాలికకు కళాశాలకు వెళ్ళడానికి ఎలక్ట్రిక్ బైక్ ఉచితంగా అందిస్తాం. అన్ని జిల్లా కేంద్రా లలో వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేస్తాం. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇస్తాం. జర్నలిస్టులు, గల్ఫ్‌లో కార్మికులు మరణిస్తే కుటుంబసభ్యులకు ఐదులక్షలు చెల్లిస్తాం. రేషన్‌డీలర్‌కు గౌరవవేతనం రూ.5 వేల గౌరవ వేతనం చెల్లిస్తాం. తెల్లరేషన్‌కు సన్నబియ్యం ఇస్తాం.

దివ్యాంగులకు నెలకు ఆరువేల పెన్షన్ . హోంగార్డుల వేతనం పెంచి వారి సమస్యలు తీర్చుతాం. అంగన్‌వాడీ టీచర్‌కు ఆయాకు నెలకు 18వేల వేతనం పెంచుతాం ఈపిఎఫ్‌పరిధికి తీసుకొస్తాం. 50 సంవత్సరాలు దాటిన కళాకారులకు పెన్షన్ ఇస్తాం. కొత్త మెట్రో రైల్వే మార్గాలు హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తాం. ఆస్థిపన్ను బకాయిలు రద్దుచేస్తాం. నగరపాలక మునిసిపల్ కేంద్రాలలో బస్తీ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తామంటూ కాంగ్రెస్ ఆకర్షణీయమైన మేనిఫెస్టోను విడుదల చేసింది.



### భావనపాడు తీరానికి కొట్టుకొచ్చిన భారీ తిమింగలం

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) నవంబరు 17 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్ర తీరానికి శుక్రవారం ఉదయం మృతి చెందిన ఒక భారీ తిమింగలం కొట్టుకు వచ్చింది. ఈ తిమింగలం సుమారు 10 టన్నులు బరువు ఉంటుందని స్థానిక మత్స్య కారులు తెలిపారు. ఈ తిమింగలం సుమారు 45 మీటర్ల పొడవు, పది మీటర్ల వెడల్పు ఉంది. సముద్రంలో ట్రాలర్లకు తగలడంతో మృతి చెంది కెరటాలకు కొట్టుకు వచ్చిందని మత్స్యకారులు అంటున్నారు.



శుక్రవారం ఛత్తీస్‌గఢ్‌లో ఓటు వేసినట్లు వేలు చూపుతున్న సిఎం భూపేష్ భగేల్, కుటుంబ సభ్యులు

# ఓటింగ్ 71 శాతం

≫ రాజ్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి కార్యకర్తల మధ్య ఘర్షణలు చెలరేగగా... హస్తం పార్టీకి చెందిన ఓ కార్యకర్త ప్రాణాలు కోల్పోయాడు. కేంద్ర మంత్రి నరేంద్రసింగ్ తోమర్ ప్రాతినిధ్యం వహిస్తున్న దిమనీ నియోజకవర్గంలో జరిగిన ఘర్షణలో ఇద్దరు గాయపడ్డారు. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, బిజెపి అధ్యక్షుడు వీడీ శర్మ తదితరులు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగ నుంది. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ సాగింది. సాయంత్రం 5 గంటల వరకు 68.15శాతం ఓటింగ్ నమోదైందని ఎన్నికల సంఘం ప్రకటించింది. నక్సల్ ప్రభావిత గరియాబాద్ జిల్లా బింద్రనవాగఢ్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పోలింగ్ మధ్యాహ్నం 3 వరకే కొనసాగింది. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలు ఉండగా, తొలి విడతలో 20 సీట్లకు ఎన్నికలు జరిగాయి. మిగిలిన 70 స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు నిర్వహించారు.

# బిఆర్ఎస్‌ను ఓటు ఆయుధంతోనే సాగనంపాలి
### సిఎం కెసిఆర్ విధానాలపై ధ్వజమెత్తిన మాజీ మంత్రి ఈటల

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి),నవంబరు 17, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓటు అనే ఆయుధంతోనే సాగనంపాలని, ప్రజల మధ్య ఉండేవారినే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సిఎం కెసిఆర్ విధానాలపై ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలో బిజెపి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ డబ్బులు ఖర్చు పెట్టు..గెలుపు సంపాదించు అనే విధంగ డబ్బు రాజకీయాలు కొనసాగుతున్నట్లు విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రగతిభవన్‌లో ఎంపిలు, ఎమ్మెల్యేలు కలవటానికి వెళ్లాలన్నా అనుమతి ఇవ్వరని, వాస్తుపేరుతో కొత్తగ సచివా లయం నిర్మించినా సిఎం కెసిఆర్ సచివాలయంకు కూడ రారని, వచ్చినా ఎంపిలను, ఎమ్మెల్యేలను కూడ అనుమతించరని, ప్రజలను, ప్రజా ప్రతినిధులను కలవని సిఎం మనకు ఎందుకు అంటూ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. గత పదేళ్ల నుంచి శామీర్‌పేట మీదుగా నగరం నుంచి ఫామ్‌హౌజ్‌కు రాజీవ్‌రహదారిన సిఎం కెసిఆర్ రాకపోకలు నిర్వహిస్తున్నా ఏనాడు కూడ శామీర్‌పేటలో ఆగి ప్రజలను కలిశారా సమస్యలు విన్నారా అంటూ ఆయన ప్రశ్నించారు. తాను గజ్వేల్‌లో పోటీకి వస్తున్నా అని తెలియగానే కామారెడ్డిలో పోటీకి వెళ్లారని ఈటల రాజేందర్ అన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడి ప్రభుత్వంగ మారిందని ఆయన విమ ర్శించారు. శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేట్ గ్రామంలో గత 50ఏళ్ల నుంచి వ్యవసాయం సాగుచేసుకుంటూ జీవిస్తున్న రైతుల భూములపై ధరణి లొసుగులతో దాన్ని వాడుకుని కొందరు భూకబ్జాదారులు కొల్లగొట్టె ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

### కాంగ్రెస్ ప్రణాళిక

≫పనిలేదన్నారు. ఏదో రకంగా ఎన్నికల్లో ఓట్లు పొందాలనే దుర్మార్గపు ఆలోచన తప్పు... కాంగ్రెస్ మేనిఫెస్టోలో చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణను ఆలస్యంగా ఇవ్వడం వల్లే ఆత్మ బలిదానాలు చేసుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం చెబుతున్నారు. తెలంగాణ ఇస్తానని వెన కడుగు వేయడంతోనే... పన్నెండు వందల మందిని పొట్టన పెట్టుకున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

### వారం - వర్జ్యం

తేది : 18-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
పంచమి ఉ.9.18, ఉత్తరాషాఢ
రా.12.06, వ.ఉ.8.53-10.25,
2) రా.3.53-5.24,
దు.ఉ.6.13-6.58, విశాఖ కార్తె
శుభసమయం ఉ.7.40-8.05
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

### వార్తాఫలం

**మేషం:** పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు సానుకూలపడతాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం:** వేదాంతధోరణిని కనబరుస్తారు. ప్రత్యర్థులను పరాజయం పాలు చేస్తారు.

**మిథునం:** ఇష్టంలేని అంశాలపట్ల అంటి ముట్టనట్లు వ్యవహరిస్తారు. ముఖ్యమైన పత్రాలు చేతికందుతాయి.

**కర్కాటకం:** నేర్పును కనబరుస్తారు. నేల విడిచి సాము చేయరు. భూమిని మించిన ఓర్పును కనబరుస్తారు.

**సింహం:** ఆత్మసాక్షికి విరుద్ధంగా వ్యవహరించవలసి వచ్చినప్పటికీ పరిస్థితులకు లొంగరు.

**కన్య:** ప్రయోజనాలకు ముప్పువాటిల్లకుండా జాగ్రత్త పడతారు. దైవదర్శనం చేసుకుంటారు.

**తుల:** ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి. నలుగురిలోనూ ఆకర్షణ బిందువుగా నిలుస్తారు.

**వృశ్చికం:** అనుకూలమైన బదిలీకోసం చేసే ప్రయత్నాలలో సానుకూలత కనబడుతుంది.

**ధనుస్సు:** అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కీలక వ్యవహారాలలో ఆచితూచి వ్యవహరిస్తారు.

**మకరం:** విద్యార్థినీ విద్యార్థులకు అనుకూలం. క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** మనీ రొటేషన్స్ స్కీమ్‌లు, లక్కీడ్రాలు అమితంగా ఆకర్షిస్తాయి. ఆరోగ్యం సాధారణం.

**మీనం:** స్వల్పకాలిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కెసిఆరే మళ్లీ సిఎం

≫ ఏర్పాటు చేస్తామని గోదావరి వరద నీరు కాలనీలలో చేరకుండా కరకట్టలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఒక కెసిఆర్‌ను ఎదుర్కొనేందుకు దేశంలోని పెద్ద నేతలు రాష్ట్రానికి దిగుతున్నారని, ఐనా మేము వాళ్లకు భయపడమని అన్నారు. మేం రాష్ట్ర ప్రజలను నమ్ముకున్నాం. కష్టపడి సాధించుకున్న రాష్ట్రాన్ని ఢిల్లీ నేతల చేతులు పెట్టద్దని, రాష్ట్రం ఆగమవుతుందని, లేదంటే రాబందుల చేతులలో పడి చావండి అని మంత్రి రోడ్ షోలో అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన కెటిఆర్ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు.

రాష్ట్రంలో 46లక్షల మంది లబ్దిదారులకు ఆసరా ఫించన్లు వస్తున్నాయి. కాంగ్రెస్ హయాంలో కేవలం 29లక్షల మందికి మాత్రమే ఫించన్లు వచ్చేవి బీడిలు చేసే అక్కా చెల్లెళ్లను గతంలో ఏ ముఖ్యమంత్రి పట్టించుకోలేదు. కెసిఆర్ సిఎం అయ్యాకనే కదా రూ.2వేలు ఫించన్ ఇస్తున్నారు. తెలంగాణ సాధించుకున్నాం కాబట్టే.. మన డబ్బులు మనం తీసుకుంటున్నాం. రైతు భీమా, రైతు బంధు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటున్నాం. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు మేనమామలా కెసిఆర్ అండగా ఉన్నారు. కాంగ్రెస్ హాయంలో సర్కారు దవాఖా నాకు వెళ్లను బాబోయో అని అనేవారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయి వెళ్తే ప్రభుత్వ ఆస్పత్రికే వెళ్తామని ప్రజలు అంటున్నారు. తాగు నీరు, సాగునీరు, కరెంటు, సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ బ్రహ్మాండంగా అభివృద్ధి బాటలో ముందుకెళ్తున్నాం నీరు, కరెంటుతో పాటు అనేక సమస్యలు పరిష్కరించిన బిఆర్ఎస్.. మాకేం చేస్తుందని సంగతి ఏంటని కోడళ్లు ప్రశ్నిస్తున్నారు. అందుకే డిసెంబర్ 3 తర్వాత కోడళ్లకు కెసిఆర్ శుభవార్త చెబుతారు. 18ఏళ్ళు నిండిన ఆడబిడ్డ లందరి కొత్త పథకాన్ని అమలు చేస్తాం దాని పేరు "సౌభాగలక్ష్మీ" నెలకు రూ.3వేలు మీ ఖాతాల్లో వేస్తాం అని మంత్రి కెటిఆర్ అన్నారు.

# మందా జగన్నాథం, విజయశాంతి

≫ కోవాల్సి వచ్చి నందని అవిభక్త ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్య మంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని ఉద్దేశించి ఆమె ఎక్స్ వేదికపై ట్వీట్ చేస్తూ తన బిజెపి రాజీనామా ఘట్టంను కాంగ్రెస్‌లో చేరిక సంద ర్భంగా గుర్తుచేసుకున్నారు. విజయశాంతి శుక్రవారం సాయంత్రం ఐదున్నరకు తాజ్‌కృష్ణాలో ఏఐసిసి అద్యక్షుడితో సమావేశం అయింది. అక్కడే భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు సౌజన్యంతో ఖర్గే సమ క్షంలో కాంగ్రెస్‌లో ఆమె చేరినారు. ఆమెకు పార్టీ కండువాను కప్పి మల్లికార్జునఖర్గే సాదరంగా ఆహ్వానించారు. విజయశాంతి రెండు రోజుల క్రితం బిజెపికి రాజీనామాచేశారు. కిషన్‌రెడ్డి అధ్యక్ష బాధ్య తలు చేపట్టినప్పటి నుంచి ఆమె ఆగ్రహంతో వున్నారు. బిజెపి జాతీయ కార్యవర్గసభ్యులుగా ఉన్నారు. ఆమె ఆ పదవికి మరియు ప్రాథమిక సభ్యత్వంకు ఆమె రాజీనామా చేశారు. ఎంతో ఆదరణతో సమున్నతమైన గౌరవంతో స్వాగతించిన కాంగ్రెస్ అదిష్ఠానంకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ టికెట్ హామితో ఆమె కాంగ్రెస్‌లో చేరారని కథనాలు అధికంగా ప్రచారం అవుతున్నాయి. ఏఐసిసి ఇంచార్జీ మానిక్‌రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమారులు మంద జగన్నాథం చేరిక సమయంలో ఉన్నారు.

**ఢిల్లీ అధికార ప్రతినిధి పదవికి రాజీనామా...**

ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికార ప్రతినిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన క్యాబినెట్ హోదా పదవికి శుక్రవారం తన పదవికి ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం రాజీనామా చేసినట్లు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ పంపినట్లు మాజీ ఎంపి మంద జగన్నాథం తెలిపారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:17/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 749969
2nd Prize Rs.7000/- 70961
3rd Prize Rs.3500/-
06990 11566 20146 21881 27146
41236 79792 81072 84188 89790
4th Prize Rs.200/-
0872 2048 2085 2704 2870 3093 4937
6404 8496 8657
5th Prize Rs.100/-
2111 4346 6323 7039 8158 8247 8376
8912 9134 9229
6th Prize Rs.50/-
0050 1563 3194 4974 6396 7743 9172
0058 1733 3222 5351 6648 7868 9243
0117 1738 3390 5367 6707 8108 9255
0144 1831 3450 5425 6927 8145 9447
0187 1841 3506 5443 6937 8188 9560
0361 1901 4199 5494 6991 8295 9709
0464 1968 4255 5508 7008 8426 9727
0732 1991 4292 5628 7045 8478 9795
0797 2010 4567 5726 7172 8698 9837
0860 2129 4625 5728 7187 8839 9919
0873 2175 4720 5806 7208 8860
1002 2210 4736 5865 7372 8874
1023 2638 4789 6226 7562 8961
1370 2806 4790 6264 7663 9053
1469 2866 4944 6311 7723 9099

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 347154
2nd Prize Rs.7000/- 38945
3rd Prize Rs.3500/-
13706 19966 36299 43580 49231
54078 75030 83271 91242 91661
4th Prize Rs.200/-
0387 0810 1476 4590 6527 6654 7437
7478 8544 9891
5th Prize Rs.100/-
0069 1338 2244 2777 3263 3686 5313
5382 5993 9347
6th Prize Rs.50/-
0029 1794 2621 3680 5268 7215 8228
0111 1964 2764 3735 5577 7338 8289
0314 2052 2827 4058 5600 7350 8571
0354 2079 2860 4070 5755 7410 9039
0476 2104 2996 4072 6388 7520 9111
0744 2164 3001 4090 6637 7562 9356
0745 2205 3241 4180 6698 7612 9395
0768 2254 3278 4201 6761 7674 9413
1044 2279 3289 4418 6971 7712 9508
1197 2339 3318 4429 7051 7827 9538
1232 2349 3352 4573 7082 7934
1256 2351 3376 4583 7085 7944
1327 2413 3560 4596 7179 8120
1331 2533 3587 4861 7194 8131
1518 2548 3604 5072 7203 8134

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:17/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 584936
2nd Prize Rs.7000/- 26805
3rd Prize Rs.3500/-
13407 19033 21580 43691 49837
63861 76195 77278 95763 96934
4th Prize Rs.200/-
0467 1428 3287 5257 7416 7512 7848
8068 9131 9591
5th Prize Rs.100/-
0189 1076 2035 5881 6245 6263 7023
7730 8366 9794
6th Prize Rs.50/-
0102 1275 2561 4036 5297 7229 9001
0197 1388 2664 4039 5355 7258 9129
0350 1560 2680 4042 5396 7611 9171
0363 1563 2802 4076 5441 7759 9254
0451 1595 2837 4282 5829 7785 9400
0469 1860 2941 4372 6120 7831 9407
0528 1939 3059 4544 6162 7862 9555
0544 1981 3177 4599 6237 7941 9614
0570 2044 3395 4635 6338 7956 9807
0654 2130 3505 4777 6350 8085 9864
0711 2203 3721 4794 6693 8262
0831 2207 3821 4835 6932 8272
0868 2271 3905 5012 7113 8448
0890 2350 3982 5156 7176 8686
1185 2510 3984 5280 7222 8943

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 636174
2nd Prize Rs.7000/- 10696
3rd Prize Rs.3500/-
05760 12902 34242 43731 55064
69341 86193 92687 95047 95850
4th Prize Rs.200/-
1410 1835 1850 2358 3859 5913 6036
7438 8263 8368
5th Prize Rs.100/-
0656 1415 2268 2853 4453 5728 6478
6573 8396 8885
6th Prize Rs.50/-
0021 1663 2889 4588 5517 7196 8478
0118 1700 3054 4894 5894 7374 8600
0307 1828 3126 4943 6157 7448 8815
0314 1829 3158 4953 6197 7542 8918
0330 1871 3517 4984 6257 7690 8997
0483 1977 3627 5246 6259 7738 9067
0689 2054 3637 5301 6311 7811 9138
0881 2353 3672 5318 6367 7892 9759
1203 2413 3732 5331 6526 7963 9890
1221 2509 3814 5334 6599 7966 9996
1252 2557 3915 5351 6755 8074
1335 2625 3979 5386 6883 8124
1358 2856 4095 5413 7018 8280
1480 2858 4392 5459 7073 8303
1499 2880 4509 5504 7155 8348

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:17/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 459191
2nd Prize Rs.7000/- 02265
3rd Prize Rs.3500/-
00598 17901 34214 46273 50972
52489 69413 72354 81268 96473
4th Prize Rs.200/-
0146 0169 0912 1445 3440 4814 4927
7882 8187 8369
5th Prize Rs.100/-
0765 1691 1815 3903 4907 4937 7279
8013 8542 8815
6th Prize Rs.50/-
0013 1781 3033 4548 6192 8069 9435
0050 1982 3076 4720 6292 8110 9529
0078 2020 3099 4722 6428 8137 9615
0160 2108 3222 4919 6531 8270 9619
0347 2124 3380 5178 6777 8358 9624
0471 2133 3588 5192 6793 8383 9628
0529 2228 3785 5344 6863 8408 9657
0786 2416 3906 5350 6979 8460 9828
0843 2654 3963 5360 7203 8719 9851
0922 2739 4053 5482 7267 8999 9892
1145 2740 4063 5550 7289 9101
1423 2824 4081 5556 7442 9208
1639 2835 4179 5614 7496 9214
1646 2836 4298 5715 7609 9260
1747 2915 4310 6072 7629 9333

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 292692
2nd Prize Rs.7000/- 05659
3rd Prize Rs.3500/-
13780 15253 16152 21044 47413
62493 70189 70800 74023 94699
4th Prize Rs.200/-
0299 1252 2904 5341 5472 6438 6761
6901 6940 7611
5th Prize Rs.100/-
1211 1309 2335 2965 4266 7453 7831
7992 8477 8843
6th Prize Rs.50/-
0145 1322 3117 4279 6380 7968 8905
0271 1366 3130 4308 6898 7970 9031
0396 1578 3173 4337 6913 8125 9269
0545 1651 3247 4470 6991 8127 9389
0575 1718 3284 4582 7018 8211 9593
0664 1835 3469 4938 7193 8242 9809
0676 2158 3613 5034 7220 8299 9835
0786 2448 3648 5273 7223 8400 9871
0834 2644 3786 5551 7419 8415 9897
0930 2669 3803 5563 7462 8427 9979
1043 2806 3830 5633 7531 8576
1098 2843 3945 5725 7774 8589
1155 2853 4013 5855 7785 8673
1260 2882 4129 5880 7814 8821
1269 2886 4241 6298 7925 8835

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:17/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 883938
2nd Prize Rs.7000/- 23754
3rd Prize Rs.3500/-
04855 30685 38486 40438 60840
62670 68125 85204 97368 99718
4th Prize Rs.200/-
0142 2401 2742 3117 6015 6875 8562
8719 8974 9421
5th Prize Rs.100/-
2453 2842 2979 3169 3575 5473 5822
7493 8149 9941
6th Prize Rs.50/-
0119 1246 2455 3984 4838 6690 8469
0231 1293 2548 4004 4894 6975 8513
0241 1295 2553 4247 5103 7124 8586
0363 1677 2564 4264 5122 7144 9022
0364 1765 2614 4402 5265 7202 9084
0397 1793 2663 4418 5474 7296 9125
0605 1798 2770 4505 5506 7328 9239
0687 1809 2921 4578 5565 7849 9455
0728 1824 3157 4603 5946 7857 9584
0754 1828 3192 4625 5954 7873 9958
0838 1841 3223 4676 5983 7886
0876 1920 3298 4698 6047 8062
0945 1973 3308 4733 6187 8066
1069 2133 3333 4736 6284 8084
1163 2155 3386 4827 6508 8132

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 276717
2nd Prize Rs.7000/- 03356
3rd Prize Rs.3500/-
00614 05873 19330 41612 42995
69143 71997 92762 97195 98949
4th Prize Rs.200/-
0964 1461 3437 4025 5681 6445 8513
8909 9284 9608
5th Prize Rs.100/-
0344 2321 5567 6274 8534 8743 9350
9659 9953 9974
6th Prize Rs.50/-
0393 1602 3443 4542 5523 7457 8800
0478 1890 3463 4594 5674 7462 8915
0826 1989 3546 4749 5693 7488 9026
0882 2093 3630 4777 5771 7548 9208
0960 2185 3702 4954 5800 7703 9211
0963 2249 3843 4963 6092 7730 9221
1011 2269 3860 4985 6541 7774 9343
1063 2326 3941 5071 6572 7906 9725
1099 2377 3956 5093 6680 8098 9808
1145 2392 4083 5191 6697 8170 9932
1160 2545 4125 5194 6862 8191
1256 2559 4190 5200 6939 8245
1374 2818 4209 5218 7224 8349
1488 2976 4287 5229 7294 8472
1561 3333 4397 5320 7349 8483

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:17/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 678234
2nd Prize Rs.7000/- 59612
3rd Prize Rs.3500/-
13188 18939 28976 42812 43133
45038 51385 74474 86334 95037
4th Prize Rs.200/-
0701 2002 2704 3104 4044 4886 6491
8247 8974 9101
5th Prize Rs.100/-
0134 1101 1219 2505 3824 4217 4771
6894 8098 9294
6th Prize Rs.50/-
0585 1793 2896 4430 6431 7815 8898
0681 1835 2908 4530 6514 7862 8995
0723 1909 2975 4602 6783 7935 8997
0941 2188 3295 4677 6875 7986 9322
1016 2194 3587 4875 6880 8140 9377
1128 2206 3834 4906 6975 8175 9500
1131 2456 3843 4971 7169 8242 9571
1164 2497 3927 5255 7190 8251 9651
1213 2576 3944 5262 7209 8316 9838
1320 2691 4002 5434 7219 8345 9933
1365 2692 4072 5509 7243 8543
1384 2729 4200 5927 7302 8679
1537 2776 4314 5967 7379 8775
1558 2847 4338 6002 7486 8801
1564 2892 4385 6282 7563 8882

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 184957
2nd Prize Rs.7000/- 43826
3rd Prize Rs.3500/-
14499 18439 19441 22735 48801
53126 55215 77663 83273 94619
4th Prize Rs.200/-
0600 0866 1826 2056 2716 3909 5717
8239 8344 9334
5th Prize Rs.100/-
0974 2988 3309 4933 4959 4972 7143
8109 8611 9242
6th Prize Rs.50/-
0136 1689 2946 4560 6038 7473 8913
0178 1943 3030 4692 6070 7503 8916
0242 2109 3100 4809 6184 7682 8993
0700 2264 3120 4858 6211 7698 9038
0791 2383 3311 4926 6527 7766 9091
0832 2486 3535 4984 6556 8012 9254
0852 2671 3576 5046 6574 8052 9305
0905 2692 3814 5155 6627 8061 9375
0996 2761 3979 5200 6628 8214 9802
1318 2765 4032 5254 6664 8358 9998
1479 2819 4085 5433 6702 8587
1616 2837 4232 5531 6884 8667
1638 2860 4369 5626 7090 8772
1680 2861 4452 5756 7358 8811
1682 2865 4491 5941 7364 8884

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:17/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 347948
2nd Prize Rs.7000/- 69179
3rd Prize Rs.3500/-
18390 21963 37485 44882 57583
63549 64893 80756 83905 96456
4th Prize Rs.200/-
1418 2763 3121 5080 5484 6992 7532
9264 9281 9644
5th Prize Rs.100/-
0814 1161 1424 2067 2221 2522 5508
5852 7651 8606
6th Prize Rs.50/-
0021 1713 3034 4643 6916 8126 9544
0102 1746 3054 5011 6919 8149 9593
0242 1767 3143 5172 6931 8189 9649
0281 1814 3299 5312 7136 8195 9672
0468 1819 3430 5766 7265 8202 9742
0509 1920 3581 6091 7390 8287 9906
0577 2174 3590 6108 7522 8521 9932
0768 2176 3639 6125 7564 8554 9972
0898 2253 3663 6248 7713 8620 9976
1046 2433 3680 6286 7725 8629 9997
1064 2438 3813 6367 7914 8750
1391 2508 4008 6524 7928 8838
1427 2777 4102 6713 7974 9019
1555 2873 4455 6738 8028 9109
1593 2999 4491 6841 8067 9523

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 479873
2nd Prize Rs.7000/- 13185
3rd Prize Rs.3500/-
15684 25860 32953 37864 58906
68967 72246 87342 97481 99567
4th Prize Rs.200/-
2155 2628 4101 4331 5447 6384 7918
8413 8955 9171
5th Prize Rs.100/-
0149 1752 1777 1948 2810 4803 6516
7260 7619 8680
6th Prize Rs.50/-
0154 1351 3014 4266 5979 7765 9128
0410 1575 3052 4308 6179 7811 9146
0516 1596 3135 4447 6741 7909 9205
0592 1603 3308 4511 6827 8285 9234
0605 1682 3508 4664 6895 8327 9401
0693 1756 3618 4722 6966 8349 9465
0708 1884 3656 4725 7042 8489 9681
0749 2097 3693 4842 7248 8545 9812
0819 2125 3733 4896 7305 8665 9862
1064 2192 3817 4990 7314 8744 9870
1125 2411 3907 5264 7333 8924
1139 2414 3980 5285 7392 8925
1155 2469 4114 5505 7432 9030
1246 2658 4127 5760 7435 9039
1327 2727 4202 5773 7678 9079

# మీ భవిష్యత్‌కు పూచి నాది!

## మల్లికార్జున్‌ఖర్గేతో పటేల్ రమేశ్‌రెడ్డి భేటీ

### నామినేషన్ ఉపసంహరించుకున్న తిరుగుబాటు నేతలకు ప్రశంసలు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని గత పదేళ్ళు కాంగ్రెస్ సంస్థాగత అభివృద్ధికి కృషిచేసిన అందరికి మంచి రోజులు వస్తాయని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అన్నారు. శుక్రవారం హైదరాబాద్ వచ్చిన ఏఐసిసి అధ్యక్షుడు నామినేషన్ ఉపసంహరించుకున్న తిరుగుబాటు అభ్యర్థులతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. సూర్యపేట నియోజకవర్గం టికెట్టు ఆశించి భంగపడిన పటేల్ రమేష్ రెడ్డి భవిష్యత్ పూచి నాదని మల్లికార్జునఖర్గే హామి ఇచ్చారు. పటేల్‌రమేష్‌రెడ్డి ఇటీవల టికెట్టురాకపోవడంతో బావోద్వేగంకు గురైనారు. ఆయనను ప్రత్యేకంగా కలిసి మల్లికార్జునఖర్గే అభ్యర్థి విజయం కోసం కృషిచేయాలని కోరారు. టిపిసిసి వ్యవవహారాల ఇంచార్జీ మాణిక్‌రావు ఠాక్రే, సిఎల్‌పి నేత భట్టీవిక్రమార్క సమక్షంలో రమేష్‌రెడ్డి అభినందించారు. అధిష్ఠానం సూచనలు గౌర వించి గొప్ప నాయకత్వ పటిమ చూపావని ఆయను ఖర్గే ప్రశంసించారు. సూర్యపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రతిష్ఠపెరగడానికి రమేష్ చేసిన ప్రజాపోరాటాలను కూడా ఈ సందర్భంగా మల్లికార్జున్ గుర్తుచేసుకున్నారు. రమేష్ కృషికి త్యాగానికి గుర్తింపు వస్తుందని తెలిపారు. మీకు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ ఠాక్రే, ఎంపి ఉత్తమ్, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర్ రెడ్డి లనుంచి భవిష్యత్‌లో సహాయసహకరాలు అందుతాయని అదే విధంగా రాహుల్‌గాంధీ, నేను కూడా ప్రత్యేకమైన దృష్ఠితో మీ రాజకీయ భవిష్యత్ ప్రయోజనాల పరిరక్షణకు చిత్తశుద్దితో కృషిచేస్తామని హామి ఇచ్చారు. నామినేషన్ ఉపసంహరించుకొని కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కృషిచేస్తున్న అందరిని ఆయన ప్రశంసించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వారి సేవలు ఉపయోగించుకుంటామని తెలిపారు. లోక్‌సభ ఎంపిలుగా, ఎమ్మెల్సీలుగా రాజ్యసభ్యులుగా ప్రతి ఒక్కరి సేవలకు అనుగుణంగా అవకాశాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. సైనికుడిగా పనిచేస్తానని రమేష్ ఖర్గేకు హామి ఇచ్చారు.

# నిష్క్రమించడానికి కెసిఆర్ సిద్ధం.. గద్దె దింపడానికి ప్రజలు సిద్ధం



శుక్రవారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే

## బైబై టాటా చెప్పి ఫామ్‌హౌజ్‌కు పంపండి

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** 'కెసిఆర్ రిటైర్మెంట్ టైమ్ వచ్చింది ఇది నేను అనడంలేదు ఆయనే ఈ మధ్య అన్నారు. కెసిఆర్ సర్వాంగ సుందరంగా అన్ని వసతులతో ఇళ్లు కట్టుకున్నారు.. ఆయన అక్కడ సేద తీర్చుకోవాలనుకుంటున్నారు.. తెలంగాణ ప్రభుత్వాధి నేతగా నిష్క్రమించడానికి ఆయన సిద్ధంగా ఉన్నారు.. ప్రజలు కూడా ఆయనను గద్దె దింపడానికి సిద్దంగా ఉన్నారని, ఈ నెల 30న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ శాసనసభ్యులు బైబై టాటా చెప్పి ఫామ్‌హౌజ్‌కు పంపించండి' అని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఎన్నికల మేనిఫెస్టోను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్దిరోజులుగా కెసిఆర్‌కు భయం పట్టుకొంది. ఆయన గొంతులో ఆందోళన కనిపిస్తున్నది.

మోడీ, కెసిఆర్ కలిసి ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం. ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌ను గెలిపించాలనే నిశ్చయానికి వచ్చారు. ఇక కెసిఆర్ ఫామ్‌హౌజ్‌లో వుండిపోతారు. విద్యార్థులు, ఉద్యోగులు బలిదానాలు చూసి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. ప్రజలు బాగుపడుతారని తెలంగాణ ఇస్తే ప్రజలను దోచుకొనే వాళ్లు రాజ్యమేలుతున్నారని మల్లికార్జునఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రతి అభివృద్ధిలో పనిలో అవినీతి పడగవిప్పి బుసకొడుతోందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ అవినీతికి ఒక ప్రబలమైన ఉదాహరణగా మారిందని గుర్తుచేశారు.

### తెలంగాణలో కాంగ్రెస్ తుఫాను రాబోతుంది: టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

ఇందిరమ్మరాజ్యంలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలనే ఆలోచనలతో ప్రజలు ఉన్నారు. కెసిఆర్‌కు గుణపాఠం చెప్పడానికి మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజలు ముందుకు వస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను కెసిఆర్ కాలరాసినాడు. పదేళ్ళ అహంకారంకు ఇది గుణపాఠం చెప్పే సమయం. ధనిక రాష్ట్రంను దివాళా తీయించారు. పెనంనుంచి పొయ్యిమీద పడ్డట్లుగా మారింది. బిఆర్‌ఎస్ పాలకులు ప్రజలకు నమ్మకద్రోహం చేయడంతో తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్ రాబోతుంది. భారత్‌జోడో యాత్ర ద్వారా రాహుల్‌గాంధీ స్ఫూర్తి నింపారు.

### దగాపడిన బిడ్డలు రూపొందించిన మేనిఫెస్టో : డి.శ్రీధర్‌బాబు

బిఆర్‌ఎస్ పాలనలో దగాపడ్డ బిడ్డలు మేనిఫెస్టోను రూపొందించారు. తెలంగాణ జిల్లాలు పర్యటించి సంప్రదింపులు జరిపాం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే అమలు చేస్తాం. అభయ హస్తంతోపాటు ఆరు గ్యారెంటీలతోపాటు మేనిఫెస్టోని పొందుపరిచామని అన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వాదించాలని అన్నారు.

### కులగణన చేస్తాం.. బిసి సబ్‌ప్లాన్ తీసుకొస్తాం: సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

తెలంగాణలో కులగణన చేస్తాం బిసి సబ్‌ప్లాన్ కూడా తీసుకొస్తాం అని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. ఇది ప్రజల మేనిఫెస్టో ప్రజాప్రభుత్వం రాబోతుంది. నీళ్ళు నిధులు, నియామకాలు ఆకాంక్షను సాకరం చేస్తాం. ప్రజల సంపదను ప్రజలకు పంపిణీ చేయడం మేనిఫెస్టోలో ఉంది. దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య పోరు అని రాహుల్ గాంధీ ఇప్పటికే ఈ ఎన్నికలకు భాష్యం చెప్పారని ఆయన గుర్తుచేశారు. మల్లికార్జునఖర్గే మేనిఫెస్టో విడుదల చేయడం సంతోషంగా వుంది. ఈ కార్యక్రమంలో మాణిక్‌రావ్ ఠాక్రే, ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కి తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర రూపం దాల్చిన వాయుగుండం

## తెలంగాణలో విస్తృతంగా వర్షాలు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర రూపం దల్చింది. దీని ప్రభావంతో తెలంగాణ, తమిళనాడులోని వివిధ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 18వ తేదీ నాటికి వాయుగుండం బంగ్లాదేవ్‌లోని ఖేపు పారమొంగానమధ్య తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. మరోపక్క ఉత్తర, ఈశాన్య దిశల నుండి తెలంగాన వైపునకు గాలులు వీస్తున్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మరో 48 గంటల పాటు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. అయితే కొన్ని ప్రాంతాల్లో మబ్బులతో కూడిన వాతావరణం, జల్లులు పడే వీలుందని తెలియచేశారు. ఇక ఉత్తర తెలంగాణను చలి వణికిస్తోంది. ఉష్ణోగ్రతు తగ్గుతుండటంతో చలి తీవ్రత పెరుగుతుందని పేర్కొన్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT HYDERABAD**

**O.A. No.373 of 2023**

Between :
PUNJAB NATIONAL BANK, Circle Sastra Hyderabad, Plot No.03, Regency Plaza, Maitrivihar Area, Ameerpet, Hyderabad-500038.
Rep. by its Chief Manager .....Applicant
And
Mrs. M.Radhamma w/o Late Satyanarayana Reddy, Aged Major, R/o H.No.1-37, Penjarla, Kothur, Mahabubnagar, Telangana – 509228 and 2 others .....Defendants

To,
Mr. Mamidi Amruth Reddy, s/o Late Satyanarayana Reddy, Aged Major, R/o Flat No.914, Vayu Block, My Home Navadweepa, Madhapur, Hyderabad, Telangana – 500081.

Whereas, the Hon'ble Tribunal is pleased to issue summons on the said Application u/s 19(4) of the RBD Act, 1993 filed against you for recovery of a sum of Rs.28,49,806.74/- together with future interest, costs and for other reliefs (application along with copies of documents etc., annexed/ can be obtained from the counsel).

In accordance with sub-section(4) of the section 19 of the Act, you the defendants are directed as under:-
1. To show cause within 30 days of the service of summons as to why the reliefs prayed for should not be granted;
2. To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
3. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial No. 3A of the original application pending hearing and disposal of the Application for attachment of properties;
4. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business and of the assets and properties specified or disclosed under serial No. 3A of the original application without the prior approval of the Tribunal;
5. You shall be liable to account for sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
6. You are also directed to file Written Statement with a copy thereof furnished to the applicant and to appear before The Debts Recovery Tribunal-II at Hyderabad on 28-12-2023 at 10:30 AM failing which the application shall be heard and decided in your absence.

(BY ORDERS OF THE HON'BLE DRT-II, AT HYDERABAD)

**Sd/- N.V. SUBBA RAJU**
ADVOCATE
# 6-4-471, Krishna Nagar Colony, Opp: Gandhi Hospital, Bholakpur, Secunderabad – 500 080
Phone : 040-29705178, 9246580178
Counsel for Applicant/Bank

# బిజెపి హయాంలోనే దేశంలో శాంతిభద్రతలు

## జార్ఖండ్ మాజీ సిఎం బాబూలాల్ మరాండి

**జహీరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ హయాంలోనే భారత దేశంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి బాబూలాల్ మారండి అన్నారు. శుక్రవారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజక వర్గంలోని మొగుడంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సిఎం మాట్లాడుతూ భారత దేశంలో ఉండి కూడా ఏఐసిసి నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు భారత మాతాకీ జై అన్న దాఖలాలు లేవని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో దేశంలోని హైద్రాబాద్, ఢిల్లీ, ముంబాయి, కాశ్మీర్ ప్రాంతాల్లో బాంబు పేలుళ్ల జరిగాయని గుర్తు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోది పాలనలో దేశం ప్రశాంతంగా ఉందని, ఎలాంటి అలజడులకు ఆస్కారం లేకుండా పోయాయన్నారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా సమయంలో భారత దేశంలోని 140 కోట్ల మందికి వ్యాక్సిన్ అందించి ప్రాణాలను కాపాడారని పేర్కొన్నారు. నిరుపేదలు పస్తులు ఉండకుండా ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

తెలంగాణలో కుటుంబ పాలన సాగుతోంని విచారం వ్యక్తం చేశారు.

దేశంలో ఎక్కడా ఇలాంటి కుటుంబ పాలన లేదని, అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసి, కోట్ల రూపాయలను దోచుకున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఆయన కుటుంబ సభ్యులకే దక్కుతుందన్నారు. బిజెపికి మద్దతు పలికితే రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రామచందర్ రాజనర్సింహా, జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, అసెంబ్లి ఇంచార్జి మాధవరావు పాటిల్, నాయకులు నౌబాద్ జగన్, శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, వీరారెడ్డి, బిజెపి అభ్యర్థి సతీమణి సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.



మొగుడంపల్లిలో బిజెపి ఆత్మీయ సమ్మేళసభలో మాట్లాడుతున్న జార్ఖండ్ మాజీ సిఎం బాబూలాల్ మరాండి

# వెన్నుపోటు కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తప్పదు గుండెపోటు

## మంత్రి హరీశ్‌రావు ఘాటు వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై మంత్రి హరీశ్‌రావు తనదైన శైలిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆరు నెలల క్రితం కర్ణాటక ప్రజలు చేసిన తప్పునకు ఇప్పుడు బాధపడుతున్నారని అన్నారు. ఆరు నెలల క్రితం కర్ణాటక ప్రజలు చేసిన తప్పునకు ఇప్పుడు బాధపడుతున్నారని అన్నారు. శుక్రవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరు నెలల క్రితం కన్నడ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ నేతలు... ఇప్పుడేమో నరకం చూపిస్తున్నారని విమర్శించారు. ఆ రాష్ట్రంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ.. ఎన్నికల తర్వాత ఒక్కసారిగా కూడా వెళ్లలేదని వ్యాఖ్యానించారు. ఢిల్లీ నేతలు హామీలను నమ్ముకుంటే మోసపోతారని రాష్ట్ర ప్రజలకు సూచించారు. కర్ణాటక ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి... ఇప్పటి వరకు ఇవ్వలేదని హరీశ్‌రావు అన్నారు. కర్ణాటకలో ఉన్న పథకాలకే కోత పెడుతున్నారని... అక్కడ రోడ్లు వేయడానికి డబ్బులు లేవని డికె శివకుమార్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో కర్ణాటక దివాలా తీసిందని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో 350 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. వెన్నుపోటు కాంగ్రెస్‌ను నమ్ముకుంటే... గుండెపోటు గ్యారెంటీ అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమాన్ని చిన్నది చేసేలా కాంగ్రెస్ నాయకుడు చిదంబరం మాట్లాడారని మండిపడ్డారు. చిదంబరం చెప్పిన సారీ... అణుబాంబు వేసిన అమెరికా... జపాన్‌కు సారీ చెప్పినట్లుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో కర్ణాటక అని రంగాల్లో విఫలమైందని, ఆరు నెలల క్రితం చేసిన తప్పునకు కర్ణాటక ప్రజలు బాధపడుతున్నారని, ప్రజలకు కాంగ్రెస్ నరకం చూపిస్తోందని తెలిపారు. నేను రైతును అని గర్వంగా చెప్పుకునే స్థితికి తెలంగాణను కెసిఆర్ తీసుకొచ్చారని మంత్రి అన్నారు. కర్ణాటకలో రైతుబంధు ఇవ్వడం లేదని... తెలంగాణలో అమలు అవుతుందని చెప్పారు. నవంబర్ 19న ఇండియా మూడోసారి వరల్డ్ కప్ కొడుతందని, అదే విధంగా రాష్ట్రంలో కూడా బిఆర్‌ఎస్ హ్యాట్రిక్ ఖాయమని జోస్యం చెప్పారు. కర్ణాటకలోని గ్రామాల్లో నీళ్ల రావడం లేదని తెలంగాణ ప్రతి పల్లెలోను నీళ్ల పుష్కలంగా లభిస్తున్నాయని తెలిపారు.

**VAARTHA CLASSIFIEDS**

**PLOTS FOR SALE**

★ Diwali Dhamaka Offer: Mumbai Highway Facing, DTCP & RERA Approved, Residential Villa Plots @ Sadashivpet, Clear title, Resale Assurance, Agents welcome Ph: 9381305267.
(Ro.No.876)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**FORMAT C-1**

**Declaration about criminal cases** (As per the Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. vs. Union of India & Anr.)

Name and Address of Candidate: **NVSS PRABHAKAR** S/o. Late N.J.Muralidhar Rao R/o. H.No.3-16-5, Nehru Nagar, Ramanthapur, Uppal Mandal, Medchal-Malkajgiri District, Telangana, India - 500013.

Name of Political Party : **BHARATIYA JANATHA PARTY**
Name of Election : **LEGISLATIVE ASSEMBLY - 2023**
Name of the State : **TELANGANA**
Name of the Constituency : **47-UPPAL**

| S.I | Case No. | Section's | Court Name | Brief Description of offences |
|---|---|---|---|---|
| 1. | Cr.No.351 / 2018, P.S.Uppal. | U/s. IPC.427, 447, R/W.34 | VI ADD MM at L.B.Nagar | Criminal Trespass, Mischief, |
| 2. | Cr.No.550 / 2018, P.S.Uppal. | U/s.IPC.427, 447, 188 | VI ADD MM at L.B.Nagar | Disobedience to order of public servant |
| 3. | Cr.No.1053 / 2018, P.S. L.B.Nagar. | U/s.IPC.143, 144, 188, 290, 341, R/W.149, & 21/76, CPA. Act | II ADD MM at L.B.Nagar | Unlawful assembly, wrongful restraining, public nuisance |
| 4. | Cr.No.765 / 2018, P.S. Vanasthalipuram | U/s.IPC.143, 188, 341, 290, R/W.149 & 21/76, CPA. Act | VII ADD MM at Hayath-nagar | Unlawful assembly, wrongful restraining, public nuisance |
| 5. | Cr.No.273 / 2018, P.S. Abdullapurmet. | U/s.IPC.143, 188, 290, 341, R/W.149 & 21/76, CPA. Act | XIV ADD MM at Hayath-nagar | Unlawful assembly, wrongful restraining, public nuisance |
| 6. | Cr.No.626 / 2018, P.S. Hayathnagar. | U/s.IPC.143, 188, 290, 341, R/W.149 & 21/76, CPA. Act | XIV ADD MM at Hayath-nagar | Unlawful assembly, wrongful restraining, public nuisance |
| 7. | Cr.No.337 / 2017, P.S. Kushaiguda. | U/s.151 of Cr.P.C. | II ADD MM at Malkajgiri | Unlawful assembly, |
| 8. | Cr.No.225 / 2014, P.S. Kushaiguda. | U/s.188 of IPC, | II ADD MM at Malkajgiri | Disobedience to order of public servant |
| 9. | Cr.No.91 / 2009, P.S. Uppal. | U/s.151 of Cr.P.C. | VI ADD MM at L.B.Nagar | Unlawful assembly, |
| (a) | Dates of orders of Conviction | NOT APPLICABLE | | |
| (b) | Punishment imposed | NOT APPLICABLE | | |
| (c) | Whether any appeal has been filed against conviction order (Mention YES or NO) | NO | | |
| (d) | If answer to (g) above is YES, give details and present status of appeal | NOT APPLICABLE | | |

I, **NVSS PRABHAKAR,** a candidate for the above mentioned election declare for public information the following details about my criminal antecedents.

6A I have given full and up-to-date information to my political party about all pending criminal cases against me and about all cases of conviction as given in paragraphs (5) and (6).

[candidates to whom this item is not applicable should clearly writ NOT APPLICABLE IN VIEW OF ENTRIES IN 5(i) and 6(i), above]

Sd/- **NVSS PRABHAKAR, 47-Uppal Candidate**

# మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అఫిడవిట్‌పై పిటిషన్.. డిస్మిస్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి, మహబూబ్‌నగర్ అభ్యర్థి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల అఫిడవిట్‌పై దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. శ్రీనివాస్‌గౌడ్ నామినేషన్ తిరస్కరించాలని అభ్యర్థిస్తూ దాఖలైన రిట్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యంతరాలను విచారించిన న్యాయస్థానం వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్‌కు (ఆర్ఓ) సూచించింది. పిటిషన్‌పై విచారణను ముగించింది. మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేందర్ రాజు ఈ పిటిషన్ దాఖలు చేశారు. శ్రీనివాస్‌గౌడ్ తన పిటిషన్‌లో తన భార్య వృత్తికి సంబంధించిన వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో నమోదు చేయలేదని పేర్కొన్నారు. ఈ విషయమై ఆర్ఓకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవటం లేదని కోర్టుకు నివేదించారు. పిటీషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.... రాఘవేంద్రరాజు వేసిన పిటీషన్‌ను డిస్మిస్ చేసింది.

# కాంగ్రెస్ విజయం ప్రజల తెలంగాణకు నాంది: రాహుల్ ట్వీట్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** 'కాంగ్రెస్ విజయం ప్రజల తెలంగాణ' అనే స్వర్ణయుగానికి నాంది పలుకుతుంది అని రాహుల్‌గాంధీ 'ఎక్స్' వేదికపై ట్వీట్ చేశారు. ప్రగతిభవన్ పేరు కూడా ప్రజాపాలనభవన్ అని పేరు మార్చబడుతుందని ఆయన తెలిపారు. 24x7 తలుపులు తెరిచి వుంటాయని అందరికి అవకాశాలు వుంటాయని ఆయనతెలిపారు. 72గంటల్లో ప్రజల ఫిర్యాదులను వినడానికి పరిష్కరించడానికి సిఎం మంత్రులు క్రమం తప్పకుండా ప్రజాదర్బార్‌లు నిర్వహిస్తారు. జవాబుదారి తనం పారదర్శకత ప్రజలు మాకు ముందు ప్రాధాన్యత, ప్రజా తెలంగాణ నిర్మాణంలో మాతో చేరండి అని రాహుల్ ట్వీట్ చేశారు.

**BEFORE THE HON'BLE PRINICIPLE JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDITIONAL METROPOLITIAN MAGISTRATE AT: L.B.Nagar (MEDCHAL-MALKAJGIRI DISTRICT)**

**O.S. No: 649 OF 2023**

BETWEEN:
1. **Kotti Rajeshwari,** W/o. Kotti Mahender Reddy, Occ: house-wife, age; 50years,
2. **Kotti Sunil Reddy,** S/o. Kotti Mahender Reddy, Occ: Business, age; 34 years,
3. **Kotti Anil Reddy,** S/o. Kotti Mahender Reddy, Occ: Business age; 33 years,
4. **Kotti Naveen Reddy,** S/o. Kotti Mahender Reddy, Occ: Business, age; 32 years, All are R/o. H:No: 5-44/3, Aushapur Near Rice Mill, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist, Telangana-501301 **...Plaintiffs**

AND

1. **The Tahasildar** (Mandal Revenue Officer), Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, T.S
2. **All concerned** **...Defendants**

To,
**ALL CONCERNED**

Whereas the above-named Plaintiffs has instituted the above suit O.S.No: 649 of 2023 for declaration to declare them as the legal heirs of deceased Kotti Mahender Reddy.

You, the defendant No.4. In the above suit, are hereby summoned to appear before the court in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **20th Day of November 2023 at 10:30 A.M,** if you fail to appear before the court, the suit will be heard and determined your absence.

Take notice that in default of your appearance the suit will be heard and determined your absence.

BY ORDER OF THE COURT)

**Sd/- M/s. Bazar Kiran Kumar Goud Rajshekhar Reddy**
**Advocates**
#3-6-203/1,Street No.15, Himayathnagar, Hyderabad-500029. **Mobile: 9959143111.**

Notice to show Cause
(General form)

**IN THE COURT OF HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE AT :: Malkajgiri**

**IA NO: 718 OF 2023**
**IN**
**IA NO: 394 OF 2023**
**IN**
**OS NO: 218 OF 2019**

**Between:**
Andhra Bank, Makajgiri Branch, **...Petitioner**

AND

1. Mr. Bala Chennaiah R/o:-10-4/2, Prem Vijay nagar Colony, Malkajgiri -500040.
2. Ravinuthala Nageswar Rao S/o R.Subbaiah, R/O Railway quarters No: 748/1, North lalaguda, Secunderabad,500017.

**....Respondents**

Whereas the above mentioned Petitioner has made an application to this court. You are hereby wanted to appear in his court in person or by a pleader duly instructed on the **28 th day of November, 2023 at 10:30 O' clocks** in the forenoon to show cause of against the application, failing which the said application will be heard and determined exparty

Given under my hand seal of this court this 03 rd day of November, 2023.

// By Order of Court//
Sd/-
**M.KANAKADURGA**
LL.M, M.COM, MBA
Advocate
H.No19-4, NiharikaNivas, Gautam Nagar Road, Near Rail Gate, Malkajgiri Medchal-Malkajgiri Dist 500 047
Cell No: +91 **9030484458**
Email:durgaimpeccable@gmail.com

**FORMAT C-1**

**Declaration about criminal cases.** (As per the Judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in W.P (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and Address of Candidate: **SAMA RANGA REDDY,** H.No. 4-13-262/263, Huda Sai Nagar, Vanasthalipuram, R.R.District - 500070.

Name of Political Party : **BHARATIYA JANATHA PARTY**
Name of Election : **GENERAL ELECTION - 2023**
Name of the Constituency : **49-LAL BHAHADUR NAGAR**

**I, SAMA RANGA REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and Status of Case | Section (s) of Act concerned and brief description of offence (s) | Name of Court & Date(s) of Order (s) | Description of Offence (s) & Punishment imposed |
| 1. | XIV AMM Hayathnagar | CR.No. 1176 / 2016, P.S.Hayathnagar | 324 I.P.C, Grevious Hurt | Nil | Nil |
| 2. | II AMM Cum Juvenil Court, L.B.Nagar | CR.No. 1464/2022, P.S. L.B.Nagar | 355, 324, 342, 504, 506 I.P.C. Grevious Hurt | Nil | Nil |
| 3. | II AMM Cum Juvenil Court, L.B.Nagar | CR.No. 1476/2019, P.S. L.B.Nagar | 506 I.P.C. Criminal Intimidation | Nil | Nil |
| 4. | XV AMM Ibrahimpatnam | CR.No. 496/2018, P.S. Ibhrahim-patnam | 188 I.P.C, Disobedience to an order lawfully promulgated by a public servant | Nil | Nil |
| 5. | XII ACMM Hyderabad | CR.No. 267/2018, P.S. Nampally | 419, 420, 465, 468, 471r/w 120B I.P.C, Cheating, forgery | Nil | Nil |
| 6. | III ACMM, Hyderabad | CR.No. 655/2022, P.S. Banjara Hills | 147, 148, 149, 332, 341, 353, 509, I.P.C, Unlawful Assembly | Nil | Nil |
| 7. | XXIV MM Hayathnagar | CR.No. 734/2019, P.S. Hayathnagar | 447, 427 r/w 34 I.P.C Trespass | Nil | Nil |
| 8. | Additional Junior Civil Judge, Jag-gaiahpet | C.C.No. 678/2023 | 138, 142/NI Act Negotiable Instruments Act | Nil | Nil |
| 9. | VII MM Court Hayathnagar | CR.No. 599/2023 P.S. Vanast-halipuram | 120-B, 406, 420 I.P.C Punishment of Criminal Conspiracy | Nil | Nil |
| 10. | I AC MM Nampalli, Hyderabad | CR.No. 289/2021 P.S. Saifabad | 143, 147, 152, 188, 341, 447, 269, R/W 149 I.P.C 3 of epidemic diseases Act 51(I)(B) of disaster management Act. Unlawful assembly | Nil | Nil |

Sd/- **SAMA RANGA REDDY, 49-LAL BHAHADUR NAGAR Candidate**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD/SOUTH, AT ERRAGADDA.**
**ABR.CF.NO: 46 OF 2023**

BETWEEN:-
M/s.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, PUNJAGUTTA BRANCH, rep. By its Foreman/Branch Manager. ......**DISPUTANT**
MRS.GALAKAM SATYAMMA & Others .....**OPPONENTS**

To
**OPPONENT NO.1:**
MRS.GALAKAM SATYAMMA, W/O LATE GALAKAM MASANNA, DOB:01/01/1960, OCC:PENSIONER, HNO:14-42-227, SAI NAGAR COLONY, WANAPARTHY, WANAPARTHY DIST-509103. MBL:7032943556.
**OPPONENT NO.2:**
MRS.KAVALI ANITHA, W/O KAVALI KRISHNAIAH, DOB:19/06/1981, OCC:JOINT PROPERTY HOLDER, HNO:2-38/10, P.NO:54, SRI RAMA COLONY, MADHAPUR, HYD-81. MBL NO: 7032943556.
**OPPONENT NO.3:**
MR.VEMURI SURESH BABU, S/O VEMURI DATTATREYA SHARMA, DOB:01/03/1973, W/AS:ASST., MANAGER, EMP CODE:MA020079, VARUN MOTORS PVT LTD., 1-10-177, VARUN TOWERS 1, BEGUMPET, HYD-16. R/O.F.NO:409, B-BLOCK, TNR SULAKSHNA, LAXMI NARASIMHA PURAM COLONY, HASTHINAPURAM, SAGAR ROAD, HYD-79. MBL NO: 9885032624.
**OPPONENT NO.4**:
MRS.YERALA WILSON JASMINE, W/O NALLABALLI MAHENDRA, DOB:17/03/1968, W/AS:SCHOOL ASSISTANT-SOCIAL, EMP CODE:2566466, GOVT HIGH SCHOOL FOR THE DEAF, MALAKPET, NALGONDA X ROADS, HYD-36. R/O. P.NO:24, ROYAL KUTEER, NARAPALLY, VIA UPPAL, HYD-88. MBL NO:8639640258.
**OPPONENT N0.5**:
MRS.KONKA PRAMEELA, W/O TELU CHINNA BALAIAH, DOB:15/06/1967, W/AS:MULTI HEALTH SUPERVISOR, EMP CODE:1822239, M P H S (F), O/O: PRIMARY HEALTH CENTRE, SHIVAMPET, MEDAK DIST-502110. R/O.HNO:9-16, HOSTEL ROAD, GUMMADIDALA , JINNARAM (M), MEDAK DIST-502313. MBL NO:7893644193.
**OPPONENT NO.6:**
MR.LAVANG SATYANARAYANA, S/O LAVANG JAYARAMULU, DOB:13/04/1974, W/AS:KAMATI, EMP CODE:636012, MECHANICAL ENGG DEPARTMENT, OSMANIA UNIVERSITY, HYD-07. R/O.D.NO:B/21, OSMANIA UNIVERSITY CAMPUS, NEAR PGRR DISTANCE EDUCATION, OSMANIA UNIVERSITY, HYD-07. MBL:9848279291.
**OPPONENT NO.7:**
MR.KAVALI KRISHNAIAH, S/O KAVALI PULLAIAH, DOB:15/04/1976, OCC:FINANCIER & REALTOR, HNO:2-38/10, P.NO:54, SRI RAMA COLONY, GUTTALA BEGUMPET, MADHAPUR, HYD-81. MBL NO:9866001940.

Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs.8,84,611/-** (Rupees EIGHT LAKHS EIGHTY FOUR THOUSAND SIX HUNDRED ELEVEN Only) and the same is posted to **15-12-2023** for your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator, Hyderabad/South at Erragadda at **3.00 p.m.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
**(Foreman / Branch Manager)**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD/SOUTH, AT ERRAGADDA.**
**ABR.CF.NO: 87 OF 2023**

BETWEEN:-
M/s.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, PUNJAGUTTA BRANCH, rep. By its Foreman/ Branch Manager. ........**DISPUTANT**
MRS.KORUDU SHARADA & Others ......**OPPONENTS**

To
**OPPONENT NO.1:**
MRS.KORUDU SHARADA, W/O.LATE KORUDU SRI HARI, DOB:01/05/1966, W/AS: WORK SHOP ATTENDANT, EMP CODE:ATIH/PG-58, ADVANCED TRAINING INSTITUTE, VIDYA NAGAR, HYD-44. R/O.HNO:16-1-135, NEAR JEEVAN JYOTHI SANGAM, SAIDABAD, HYD-59. MBL:9949165223. PHN NO:040-27428058.
**OPPONENT NO.2:**
MRS.BALUSUPATI RAJESWARI DEVI, W/O.M.VENKATA KRISHNA, DOB:24/04/1965, W/AS: INTERNAL AUDITOR, EMP CODE:ATIH/IA-1642, ADVANCED TRAINING INSTITUTE, VIDYA NAGAR, HYD-44. R/O.Q.NO:3/1, GOVERNMENT QUARTERS, ATI CAMPUS, OPP:SHIVAM ROAD, VIDYA NAGAR, HYD-44. MBL:9948882767, PHN NO:040-27428058.
**OPPONENT NO.3:**
MR.KONDAPOGU SOLOMON RAJU, S/O.LATE K.DEVANANDAM, DOB:10/06/1985, W/AS: MULTI TASKING STAFF, EMP CODE:ATIH/MTS-1655, ADVANCED TRAINING INSTITUTE, VIDYA NAGAR, HYD-44. R/O.Q.NO:II/10, GOVERNMENT QUARTERS, ATI CAMPUS, OPP:SHIVAM ROAD, VIDYA NAGAR, HYD-44. MBL:9652351304. PH NO:040-27428058.
**OPPONENT NO.4:**
MR.BODA ASHOK, S/O. LATE B.ACHAIAH, DOB:26/08/1975, W/AS:ASSISTANT STORE KEEPER, EMP CODE:ATIH/ASK-1650, O/O:NATIONAL SKILL TRAINING INSTITUTE, SHIVAM ROAD, OPP: VIDYA NAGAR, SBH COLONY, AMBERPET, HYD-07. R/O.HNO:10-1-765/2, VEER NAGAR, KHAIRATABAD, NEAR VIJAYA MARY HOSPITAL, CHINTAL BASTI, KHAIRATABAD, HYD-04. MBL:9866082869, PH NO:040-27428058.PREVIOUS WORKING AT:ADVANCED TRAINING INSTITUTE, VIDYA NAGAR, HYD-44.
**OPPONENT NO.5:**
MR.KONDA BALRAJ NARSING RAO, S/O.LATE K.BALRAJ, DOB:01/04/1971, W/AS: WORK SHOP ATTENDANT, EMP CODE:ATIH/WSA-1651, ADVANCED TRAINING INSTITUTE, VIDYA NAGAR, HYD-44. R/O.HNO:6-3-161/2, PREM NAGAR, NEAR BHAGYA NAGAR APTS LANE, BACKSIDE CARE HOSPITAL, KHAIRATABAD, HYD-04. MBL:9182173601.

Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.33,429/- (Rupees THIRTY THREE THOUSAND FOUR HUNDRED TWENTY NINE Only) and the same is posted to 15-12-2023 for your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator, Hyderabad/ South at Erragadda at **3.00 p.m.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
**(Foreman / Branch Manager)**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD/SOUTH, AT ERRAGADDA.**
**ABR.CF.NO: 88 OF 2023**

BETWEEN:-
M/s.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, PUNJAGUTTA BRANCH, rep. By its Foreman/ Branch Manager. ....**DISPUTANT**
MR.VADAPARTHI LOKESH & Others ......**OPPONENTS**

To
**OPPONENT NO.1:**
MR.VADAPARTHI LOKESH, S/O VADAPARTHI NOOKA RAJU, DOB:25/12/1993, OCC: PROPRIETOR, M/S.SRI NIDHI A TO Z SERVICES, (PRINTING WORKS & SERVICES), 11/A, KARUNA SREE APARTMENTS, FLAT NO:103, S.R NAGAR X ROADS, VENGAL RAO NAGAR, HYD-38. R/O.HNO:8-3-318/19, M.G.CLASSICS, JAYA PRAKASH NAGAR, YELLAREDDYGUDA, HYD-73. MBL:9959742577.
**OPPONENT NO.2:**
MR.BADETI LEELA VEERA VENKATA PRASAD AYYAPPA SWAMY, S/O B.SUBBA RAO, DOB: 23/01/1978, OCC:PROPRIETOR, M/S.ABHYUDAYA ASSOCIATES, (ADVERTISEMENT AGENCY), #6-3-836, F3, PREETHI COMPLEX, OPP:MCH MARKET, AMEERPET, HYD-16. R/O.HNO:49-285/B/205, FLAT NO:205, AFCONS PRESTIAGE, PADMA NAGAR, PHASE-I, CHINTAL, HYD-24. MBL:9866663191, PH NO:66777237.
**OPPONENT NO.3:**
MR.CHIKKAVARAPU DURGA BHAVANI SANKAR, S/O CH VENKATA NARAYANA RAO, DOB:05/12/1975, OCC:PROPRIETOR, M/S.BHAVANI SHANKAR ADVERTISEMENTS, PLOT NO.D, D.NO:3-2-21, FLAT NO:102, SRI SAI NEST, BAGH AMEER, KUKATPALLY, HYD-72. MBL:9603678999.
**OPPONENT NO.4:**
MR.POLUKONDA NAGESWARA RAO, S/O LATE POLUKONDA SAI BABU, DOB: 30/12/1975, W/AS:LINEMAN EMP CODE: 00001615, O/O/ AE/SE/APSPDCL,SURYARAOPET, VIJAYAWADA, KRISHNA DIST, AP.,-520001. R/O. D.NO:23-22-62, SIVALAYAM STREET, SATYANARAYANA PURAM, BACK SIDE OF FOOD JUNCTION, VIJAYAWADA, KRISHNA DIST, AP.,-520012. MBL.7901052531.
**OPPONENT NO.5:**
MR.SUBRAMANI BASKARAN, S/O.SUBRAMANI MUNISWAMY NAIDU, DOB:02/07/1976, OCC:PROPRIETOR, M/S.MON-AMI, (ELECTRONICS ITEMS VENDOR), FLAT NO.106, ABISHEK TOWERS, OPP:HAL MAIN GATE, BALANAGAR, HYD-42. R/O.PLOT NO.35, P.P.NAGAR, NEAR BHARATH FUNCTION HALL, CHITTARAMMA DEVI NAGAR, GAJULARAMARAM, MEDCHAL-MALKAJGIRI DIST-501401. MBL:9393609090.

Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs.64,604/-** (Rupees SIXTY FOUR THOUSAND SIX HUNDRED FOUR Only) and the same is posted to **15-12-2023** for your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator, Hyderabad/South at Erragadda at **3.00 p.m.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
**(Foreman / Branch Manager)**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD/SOUTH, AT ERRAGADDA.**
**ABR.CF.NO: 86 OF 2023**

BETWEEN:-
M/s.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED,PUNJAGUTTA BRANCH, rep. By its Foreman/Branch Manager. .....**DISPUTANT**
MRS.DASARI GEETHANJALI & Others ......**OPPONENTS**

To
**OPPONENT NO.1:**
MRS.DASARI GEETHANJALI, W/O.MARAM EZRA, DOB:30/06/1984, OCC:PROPRIETOR, M/S.ASHWINI'S LADIES CORNER, (BEAUTY PARLOUR & BOUTIQUE), D.NO:8-4-370/36, SAGAR HOUSE, RAJ NAGAR, BORABANDA, HYD-18. R/O.HNO:8-4-370/506, RAJ NAGAR, BORABANDA, HYD-18. MBL.6300510475.
**OPPONENT NO.2:**
MR.CHIRALA SURYA PRAKASH, S/O.CHIRALA PEDDI RAJU, DOB:25/04/1986, W/AS:POLICE CONSTABLE, EMP CODE:PC-4032, O/O: UPPAL POLICE STATION, UPPAL, MEDCHAL-MALKAJGIRI DIST-501401. R/O.HNO:8-1-82/A, NEW PADMA NAGAR, ROAD NO.4, KARMANGHAT, HYD-03. MBL:9100660293. PHNO: 7901114497. PREVIOUS W/AS: SHAMEERPET POLICE STATION, SHAMEERPET, MEDCHAL-MALKAJGIRI DIST.
**OPPONENT NO.3:**
MR.CHINTA VENKATESHAM, S/O.CH.NARSIMULU, DOB:10/03/1984, W/AS:POLICE CONSTABLE, EMP CODE:PC-4404, SHAMEERPET POLICE STATION, SHAMEERPET, MEDCHAL-MALKAJGIRI DIST-501401. R/O.HNO:4-63, KONDAKAL (V), SHANKARPALLY, RR DIST-501203. MBL:9989551320.
**OPPONENT NO.4:**
MRS.VELPULA SUNITHA, W/O.VERADASARI RAVI KUMAR, DOB:20/06/1974, W/AS:JUNIOR ASSISTANT, EMP CODE:2600569, POLICE CONTROL ROOM, O/O:COMMISSIONER OF POLICE, HYDERABAD CITY DEPARTMENT, BASHEER BAGH, HYD-01. R/O.BLOCK NO.5, FLAT NO.6, S.I QUARTERS, YOUSUFGUDA CHECK POST, POLICE LINE HYD-45. MBL:9885340402.
**OPPONENT NO.5:**
MR.MARAM ISAIAH S/O.LATE MARAM DEVADAS, DOB:21/07/1964, OCC:MARAM MARRIAGE BEAURO, R/O.HNO:8-4-370/506, RAJ NAGAR, BORABANDA, HYD-18. MBL:8978004217.
**OPPONENT NO.6:**
MR.SAKAMURI KRISHNA, S/O.SAKAMURI YESU, DOB:05/03/1986, W/AS:ASSOCIATE CONSULTANT, EMP CODE:1441847, M/S.TATA CONSULTANCY SERVICES, GACHIBOWLI, HYD-08. R/O.FLAT NO:202, GAYATRI SAI NILAYAM, JAI BHARATH NAGAR, NIZAMPET ROAD, KPHB, KUKATPALLY, HYD-72. MBL:8328198366.
**OPPONENT NO.7:**
MR.MARAM EZRA, S/O.MARAM ISAIAH, DOB:15/02/1989, OCC:GYM COACH, R/O.HNO:8-4-370/506, RAJ NAGAR, BORABANDA, HYD-18. MBL:8978004217.

Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs.99,820/-** (Rupees NINETY NINE THOUSAND EIGHT HUNDRED TWENTY Only) and the same is posted to **15 -12-2023** for your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator, Hyderabad/South at Erragadda at **3.00 p.m.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
**(Foreman / Branch Manager)**

ప్రకృతిని కాపీ కొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

-రేనాల్డ్స్

# యువజన సంక్షేమమా! సంక్షోభమా?


చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. ఏది మంచో? ఏది చెడో? గ్రహించే విచక్షణ ఈ చదువులతోపాటు పెంపొందించాలి. అందుకు విద్యాబోధనే కాదు ఆ పరిసరాలు కూడా దోహదపడాలి. అందుకే గతంలో రాజులు తమ కుమారులను విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు పంపేవారు. ఇతర విద్యార్థులతోపాటు వారు కలిసిమెలిసి చదువుకునేవారు. సాధ్యమైనంతవరకు వారు రాజబిడ్డలని, రాజరిక ప్రభావం వారిపై పడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు.మన పురాణ ఇతిహాసాలను గమనించినా రాజపుత్రులందరూ విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు వెళ్లినవారే. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన విద్యావిధానంలో కూడా సమగ్రమైన మార్పులు వచ్చాయి. కానీ విద్యాబోధన వసతులు, పరిసరాల్లో మాత్రం వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంది. అది రానురాను పెరిగిపోతున్నది. లక్ష్మీపుత్రులు చదువుకునే విద్యాలయాలు వేరు, నిరుపేదల పిల్లలు అభ్యసించే బోధనాలయాలు వేరు. ఈ రెండుచోట్ల పరిసరాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లోని విద్యాలయాలు వక్రమార్గాలు పట్టడానికి అనేక అవకాశాలు కన్పిస్తున్నాయి. అందుకే ఎంతోమంది యువకులు పెడమార్గం పడుతున్నారు. ముఖ్యంగా పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితులను గమనిస్తే రానురాను మన సంస్కృతి అదృశ్యమైపోతున్నదేమోననే కలవరం కలగక తప్పదు. దేశవ్యాప్తంగా పరిశీలించినా రోడ్లపై విద్యార్థులు ఒకరిపై ఒకరు ముష్టిఘాతాలతో దాడులు చేసుకున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. కత్తిపోట్లకు కూడా వెనుకాడడం లేదు. ఇదంతా టీవీల్లో చూస్తుంటే మన సమాజం ఎటువైపుపోతున్నది? ఎటు దారితీస్తున్నది? అన్న ప్రశ్న ఉదయించకతప్పదు. వెలుగు చూసిన సంఘటనలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.ఆ చర్యలు కూడా ఈ సంస్కృతిని ఆపలేకపోతున్నాయి. ఇక మత్తులో కొందరు యువతీయువకులు చేస్తున్న విన్యాసాలు జుగుప్సాకరంగా మారుతున్నాయి. రేవ్‌పార్టీల పేరుతో జరుగుతున్న ఈ తతంగం పోలీసులకు తెలియందికాదు. అప్పుడప్పుడు పోలీసుల దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి. కేసులు, అరెస్టులు జరుగుతూనే ఉన్నాయి. అయినా ఇవేమీ ఆగడం లేదు. ముఖ్యంగా రేవ్ పార్టీల్లో నృత్యాలపేరుతో వేసే వెకిలి చేష్టలు వెర్రితలలు వేస్తున్న విషసంస్కృతి పరాకాష్టగా చెప్పొచ్చు. నగరాల్లో ముఖ్యంగా హైదరాబాద్ లాంటి రాజధాని కేంద్రాల్లో బైక్ రేసులకు అంతే లేకుండాపోతున్నది. ఇందులో యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. అవి ప్రమాదాలుగా సృష్టించి కేసులు మూసివేయించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. యువతే జాతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి భవిష్యత్ నిర్ణేతలు. యువజనుల శక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ యువత దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు యువజన సంక్షేమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. మరోకపక్క యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులేకాదు ఉన్నత చదువులు అభ్యసించినవారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో ఉన్న యువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లోని యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరకకపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీలుగా వెళ్లలేక పరిస్థితుల ప్రభావంతో ఒకవేళ వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది. కొద్దో గొప్పో మేధశక్తిఉంది. పనిచేయాలనే ఉత్సాహం, తపన ఉంది. సంఘంలో తమకు ఒక గౌరవం సంపాదించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక మార్గాలు కానరాక నిరుత్సాహంతో, అర్ధాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇక మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు ఉపాధికోసం స్వదేశాన్ని వదిలి విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామనే విషయం తెలిసి కూడా యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడ సేవలు అందించేందుకు ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్లుతున్నవారిలో మనదేశం నుంచి వెళుతున్నవారే అధిక శాతంలో ఉన్నారు. అందులోనూ తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఇక యువజన సంక్షేమం కోసం పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాయి. ముఖ్యంగా రాజకీయజోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం అంటూ ఈ పథకాలకు తూట్లుపొడుస్తున్నాయి. ఫలితంగా నిజమైన లబ్ధిదారుల చెంతకు చేరకుండా డబ్బు పలుకుబడి ఉన్నవారికో లేక కొందరు రాజకీయ నాయకుల అనుచరులకో ఇవి చేరడంతో యువజనుల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ఈ నిరాశానిస్పృహల్లో పడిన యువకులు ఇతర మార్గాలవైపు అడుగులు వేస్తున్నారు. సమాజంపై ప్రేమ,అభిమానం ఉన్న యువకులే అసంతృప్తి, ఆవేదన, పగ,ద్వేషంతో రగిలిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాలి. ఇందుకు ప్రధానంగా పాలకుల వైఖరిలో మార్పురావాలి.

రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమల్లో పడిపోతారు.



అరిస్టాటిల్

# 'ఇసి'ని ఉత్సవ విగ్రహాంగా మార్చొద్దు

**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకుఅతీతంగా నిష్పక్షపాతంగా, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్‌లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయి. అప్పుడే ప్రజాస్వామ్యానికి ఓ అర్థం ఉంటుంది.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకపాత్ర వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన గురుతర బాధ్యత మన రాజ్యాంగ నిర్మాతలు ఎన్నికల కమిషన్‌పై ఉంచారు. అలాంటి ఎన్నికల కమిషన్ (ఇసి)ను నిర్వీర్యం చేసేందుకు ఒక వ్యూహం ప్రకారం ప్రయత్నాలు ఏనాటి నుంచో జరుగుతున్నాయి. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దలు ఇసి తమ చెప్పుచేతల్లో పనిచేసేవిధంగా ఉండాలనే ధ్యేయంతో ఎప్పటికప్పుడు పావులు కదుపుతూనే ఉన్నారు. సాధ్యమైనంతవరకు తమకు విధేయులుగా, తమ మాటను ఆదేశంగా భావించి తూ.చ తప్పకుండా అమలు చేసే అధికారులను ఎన్నికల కమిషన్‌లో నియమించేందుకు ప్రయత్నాలు ఏనాటి నుంచో ఆరంభమైనాయి. అధికారంలో ఉన్న పెద్దలు సిబిఐ, ఐటి, లాంటి దర్యాప్తు సంస్థలను తమ పనిముట్లుగా మార్చుకొనేందుకు వెనుకాడని కేంద్రపెద్దలు ఇసిని అదే మార్గంలో నడిపించేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతూనేఉన్నారు. ఈ యేడాది మళ్లీ అలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పొచ్చు. ఇప్పటికే భారత్‌లో ఎన్నికలు ఒక ప్రహసనంగా మారిపోయాయి. బడిత గల వారిదే బర్రెఅన్నట్లు ఎన్ని అడ్డదారులు తొక్కిఅయినా అధికారం దక్కించుకోవాలని ఆరాటపడేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఫలితంగా అధికారం,పదవులు, డబ్బున్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నాయి.దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపులేకుండాపోతున్నది.డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులా పారించో అవీఇవి కాకపోతే భయపెట్టో, బతిమాలో ప్రలోభపెట్టో ఏదోరకంగా ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు.అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమ ఆస్తులను కాపాడుకొనేందుకో, వ్యాపారాలను విస్తరించేందుకో, సంఘంలో గౌరవప్రతిష్టలుంటాయని భావనతో ఇలా రకరకాల ఆలోచనలు, ప్రణాళికలతో రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. పదవుల కొనుగోళ్లకు కోట్లాది రూపాయలు వెచ్చించడానికి వెనుకాడడం లేదు. అలాంటి వారికి కొన్ని సందర్భాల్లో పార్టీలు కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి. ఆర్థికబలం లేని వారికి ఆ ఛాయలకు వెళ్లే పరిస్థితులు కన్పించడం లేదు. ఒక పక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇచ్చే పార్టీనేతలు టిక్కెట్లు ఇచ్చేటప్పుడు మాత్రం ఆయా ప్రాంతాల్లో ఉన్న కులబలమెంత? ఏమేరకు నిధులు సమీకరించగలుగుతారు? ఆర్థిక స్తోమత ఎంత? అంగబలమెంత? తదితర వివరాలు సమగ్రంగా సేకరించివాటి ఆధారంగానే టిక్కెట్లు ఇస్తున్నారు. కప్పదాట్లకు అదుపే లేకుండాపోతున్నది. అధికారం,పదవులు లక్ష్యంగా ఫిరాయింపులు జరిగిపోతున్నాయి. మొన్న ఆ మధ్య ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో తెలంగాణలో ఏకంగా స్వామిజీలు కూడా పాల్గొన్నట్టు ఆరోపణలు ప్రజాస్వామ్యవాదులను విస్తుపోయేలా చేస్తున్నాయి.ఫలితంగా రాజకీయ రూపురేఖలే మారిపోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో వెదజల్లుతున్న డబ్బు, ఏరులాపారిస్తున్న మద్యం, కానుకలకు అంతేలేకుండా పోతున్నది. పట్టుబడుతున్నది కూడా తక్కువేమీ కాదు. మొన్న అక్టోబరు నాటికే ఐదురాష్ట్రాల్లో 1,021 కోట్ల రూపాయల విలువైనమద్యం, మాదకద్రవ్యాలు, బంగారం, వెండి, అక్రమ నగదు పట్టుబడినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఛైర్మన్ బుధవారం ప్రకటించారు. 2021లో ఈ ఐదురాష్ట్రాల్లో రూ.322 కోట్లు, 2022లో రూ. 347 కోట్లు పట్టుబడ్డాయి. ఈసారి ఇప్పటికే మూడింతలు పెరిగిపోయాయి. మొన్న మంగళ, బుధవారాల్లో హైదరాబాద్‌లో జరిగిన తనిఖీల్లో ఒకేచోట ఐదున్నర కోట్లకుపైగా పట్టుబడింది. ఇప్పటికే తెలంగాణలో రూ.577 కోట్లకు చేరిందని ఎలక్షన్ కమిషనర్ ప్రకటించింది. ఎక్కడ ఎన్నికలు ఎప్పుడు జరిగినా, ఎంతపెద్ద ఎత్తున డబ్బులు వెచ్చిస్తున్నారో, మద్యం ఏమేరకు అందిస్తున్నారో బహిరంగ రహస్యమే. మద్యంసేవించి వాహనం నడిపితే కేసులు, శిక్షలు,మత్తులో ఆఫీసులకు వస్తే నేరం, కానీ మద్యం పీకలవరకు తాగి తూలుతూ పోలింగ్ బూత్‌లోకి వచ్చి ఎవరికి ఓటు వేస్తున్నాడో తెలియని మత్తులో అక్కడే పడిపోయినా నేరం కాదు. మద్యం సేవించి పూర్తి మైకంలో ఉన్న వ్యక్తులను పోలింగ్ బూత్‌ల్లోకి

## ఒక్క మాట

ఎందుకు నిషేధించలేకపోతున్నారు? ఇక నేరచరితులు రాజకీయాల్లో ప్రవేశించడంతో హింసకు హద్దే లేకుండాపోతున్నది. అది క్రమేణా పెరిగిపోతున్నది. ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికల్లో అక్రమాలు జరగకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికల్లో ఓటు వేసే వాతావరణం కల్పించలేరా? మద్యం,డబ్బు పంపిణీ చేయకుండా చట్టాలు లేవా?అధికారులు లేరా? అయినా ఇంత బాహాటంగా ఎందుకు జరుగుతున్నాయి.తదితర ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పడం కష్టతరంగా మారింది.చట్టాలు లేకకాదు, చట్టాలున్నాయి. అధికారులున్నారు. ఎన్నికల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని చట్టాలకు మరింత పదునుపెట్టాలనే డిమాండ్ చాలా కాలంగానే ఉంది.అయితే ఉన్న చట్టాలను ఏమేరకు త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారు? అనే ప్రశ్న ఉదయించకతప్పదు. వాస్తవంగా పరిశీలిస్తే భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలోనే, పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. ఎలా ప్రచారం చేయాలి?ఎంత డబ్బు ఖర్చుపెట్టాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. ఆ నియమావళి ప్రకారం ప్రస్తుతం నియోజకవర్గంలో అభ్యర్థి మొత్తం ఖర్చు నలభైలక్షల రూపాయలకు మించకూడదు. ఇలాంటి నిబంధనలు ఎన్నో ఉన్నాయి. కానీ ఒక్కొక్క నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయలు గుమ్మరిస్తున్నారు.ఇది బహిరంగరహస్యమే. వాస్తవంగా ఈ నియమావళి, నిబంధనలు చాలా కాలంపాటు ఫైళ్లల్లోనే నిద్రపుచ్చారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు టి.ఎన్ శేషన్ నియామకం జరిగిన తర్వాత ఎలక్షన్ కమిషన్‌కు గతంలో ఎప్పుడూ లేని ప్రాధాన్యత, గుర్తింపు లభించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ ఒకటుందని, దానికి నియమావళి, నిబంధనలున్నాయని సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చేసి చూపించారు. 1990 డిసెంబరు నుంచి 1996 డిసెంబరు వరకు సిఇసి పదవిలో ఉన్న శేషన్ ఎన్నికల నిర్వహణలో పెనుమార్పులు చూపించారు.ఇసి స్వయం ప్రతిపత్తి, సమగ్రతను నిలబెట్టారు. కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలు పట్టించారు. కొందరి నాయకులకు పగటిపూటే కలలు తెప్పించారు. చివరకు కరెంటు స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా, మైకుల్లో ఇష్టానుసారంగా ప్రచారం చేయాలనుకున్నా వెనుకాముందు ఆలోచించే పరిస్థితులు తెప్పించారు. తప్పుచేస్తే ఏమూలనుంచో కనిపెట్టి చర్యలకు ఒడిగడుతారోననే భయం అభ్యర్థుల్లోనే కాదు వారిని బలపరుస్తున్న అనుచరులకు కూడా నెలకొనే పరిస్థితులు తీసుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఆనాడు ఇదే అధికార గణం ఏమాత్రం వెనుకంజ వేయలేదు.అందుకే ఏకసభ్య కమిషన్‌గా ఉన్న ఇసిని త్రిసభ్య కమిషన్‌గా ఒకవ్యూహం ప్రకారం మార్చారని వాదనను తోసిపుచ్చలేం. గత యేడాది ఎన్నికల కమిషనర్ల ఎంపికకు జాతీయ కొలీజియం అనేవ్యవస్థను నెలకొల్పాలంటూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాలను విచారిస్తూ శేషన్ నిజాయితీని, నిర్భయత్వాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎమ్ జోసెఫ్ ప్రస్తావించారు. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నియమ నిబంధనలకు అనుగుణంగా శేషన్ నడుచుకున్నారని, అటువంటి ప్రధాన ఎన్నికల కమిషనర్ మళ్లీ రావాలని ఆయన వ్యాఖ్యానించారు. మళ్లీ ఇప్పుడు తాజాగా కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకాల ఎంపిక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్రమంత్రిని తీసుకునేందుకు ప్రతిపాదిస్తూ బిల్లును మొన్న ఆగస్టులో రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ ఎన్నికల సంఘం నియామకాల్లో ప్రభుత్వ జోక్యం, పెత్తనాన్ని పెంచి, ఇసిని కీలుబొమ్మలా చేసేందుకు ఉపయోగపడు తుందని వెల్లుబుకే విమర్శలను కొట్టివేయలేం. కేంద్ర పెద్దలు మనస్సుపెట్టి ఆలోచించాలి. రేపు ఈ ప్రభుత్వం ఉండొచ్చు, ఉండకపోవచ్చు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బదులుగా కేంద్ర మంత్రిని నియమించే ప్రతిపాదన ఏమాత్రం సమంజసం కాదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్‌లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయి. అప్పుడే ప్రజాస్వామ్యానికి ఓ అర్థం ఉంటుంది. ●

# ప్రలోభాలకు ఓటు.. ప్రజాస్వామ్యానికి చేటు!

మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రంలో ఓట్ల పండుగ వచ్చిందంటే ఎక్కడ చూసినా సందడే! ఓటర్లకు ఎక్కడలేని గౌరవ మర్యాదలు ఇస్తారు. ప్రజలు తమనుతాము పాలించుకునే గొప్ప అవకాశం ఒక్క ప్రజాస్వామ్యంలోనే ఉంది. అంతటి శక్తివంతమైన ఓటు అనేఅస్త్రాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలి. లేకుంటే అంతకు మించిన అపరాధం మరొకటి లేదు. ప్రజాస్వామ్యదేశంలో ఇదే అన్ని మతాలసారాంశం. అన్ని వర్గాల ప్రజలు, తమ ప్రార్థనా మందిరాలకు వెళ్లి తమకు, తమ కుటుంబ సభ్యులకో ఉద్యోగాలు రావాలనో, మెరుగైన వైద్యం అందాలనో కష్టాలు తీరాలనో కోరికలు కోరుకుంటారు. ఇవన్నీ సాధించుకోవడానికి లౌకిక రాజ్యంలో ప్రజాస్వామ్యం వ్యవస్థలో బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందరికి సమాన విలువనిచ్చే 'ఓటు' హక్కును కల్పించారు. దాన్నిసరిగ్గా వాడుకుంటే మంచి నాయకులు అసెంబ్లీకి వెళ్తారు.ప్రజాసమస్యలు పరిష్కరిస్తారు. ఇంత చక్కటి అవకాశం వినియోగించుకోవాలని అన్ని మతగ్రంథాల సారాంశం కూడా. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇన్నాళ్లు కాలు కింద పెట్టని నాయకులు ఎసి గదులు, బంగ్లాలు, అట్టహాసాలు వదిలి గల్లి గల్లి తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లకు దండాలు పెడుతున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఉన్న విలువ అలాంటిది. కానీ కొందరు పోలింగ్ అంటే అయిష్టత చూపుతుంటారు. ఆ రోజు వేతనంతో కూడిన సెలవు దినం కావడంతో ఇంట్లో కాలక్షేపం చేస్తూ ఉంటారు. మరికొందరు యువత ఓటింగ్ కంటే క్రికెట్ ఆటపై ఆసక్తి కనబరుస్తారు. కానీ ఈసారి మాత్రం ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం యువత తక్షణ కర్తవ్యంగా తీసుకోవాలి. ఈ నెల 30వ తేదీన పోలింగ్ రోజు ఎన్ని పనులు ఉన్నా తప్పనిసరిగా ముందుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలంటున్నారు. ఎన్నికల సంఘంతోపాటు ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఓటు చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ఒకవైపు రాజకీయ పార్టీలు ఓటర్ని ఎన్నో విధాలుగా ప్రలోభపెట్టి



ఓట్లు పొందడానికి నానా ఎత్తులేస్తుంటారు. ఆ భ్రమలో పడకుండా చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యదేశంలో ప్రతి ఒక్కరిపై ఉంది. అలాగే ఫోర్త్ ఎస్టేట్ ప్రచార, ప్రసార సాధనాలు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, ఆధునిక టెక్నాలజీలోని సామాజిక మాధ్యమాలతోపాటు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి పార్టీలు అనేకమార్గాలు ఎంచుకుంటున్నాయి. వీటి భ్రమలో పడకుండా ఇక్కడే ప్రతిఒక్క ఓటరు చైతన్యంతో ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటి ఓటును తప్పనిసరిగా పోలింగ్ కేంద్రం దాకా వెళ్లి వందశాతం ఓట్లను వేస్తూ ప్రజల అవసరాలు తీర్చే నైతిక విలువలతో కూడిన వ్యక్తులను వారికి నచ్చిన వారికి వేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను బోనాలు,బతుకమ్మ, పాటలనుకూడా బాణీలు మార్చి ప్రచారానికి వాడుకుంటున్నారు. ఇలా గ్రామాలు, పట్టణాల్లో మంగళవాయిద్యాలు, డప్పుచప్పుళ్లు,బోనాలు,బతుకమ్మలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాటాల కళారూపాలు ఆటపాటలతో ఆకర్షిస్తూ పార్టీల అధినేతలు బహిరంగసభల్లో జన సమీకరణకు కూడా ఇవి కీలకంగా ఉపయోగపడుతున్నాయి. అలాగే సినిమా మాధ్యమం ప్రజలను అత్యంత ఉత్తేజితపరిచే సాధనం. వీటిలో కూడా సందేశాత్మక చిత్రాలుంటాయి. అందులోని పాత్రలు చెప్పే మాటలు,డైలాగ్స్ తూటాల్లా దూసుకుపోతాయి. అలా కొన్ని చిత్రాలు ఓటు విలువ గురించి ప్రజాస్వామ్య విలువలు మనసుకు హత్తుకునేలా ఉంటాయి.ఎన్నికల్లో విలువలు నిజమైన నాయకుడి వల్ల దేశానికి, సమాజానికి కలిగే ప్రయోజనం ఇలా ఎన్నో సందేశాత్మక చిత్రాలు ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించేలా వచ్చాయి. రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే సాంఘిక, ఆర్థిక, సమానత్వం సాధించాలని రాజ్యాంగ లక్ష్యం. రాజకీయ ప్రజాస్వామ్యం సామాన్యులకు అందకపోతే బాధితులు ఈ రాజ్యాంగ వ్యవస్థను కూల్చేస్తారని నవంబర్ 26, 1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంటుకు సమర్పిస్తూ అంబేద్కర్ హెచ్చరించారు. అందుకే రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలంటే దానికోసం పోరాడే వారికి చైతన్యవంతులై ఓటు వేసి గెలిపించుకోవాలని సూచించారు. అలా ఈ ఎన్నికల్లో ఓటు విలువని తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా చైతన్యవంతులై ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించుకోవాలి. ●

# ప్రజావాక్కు

### పథకాల వల్ల ప్రయోజనం శూన్యం

దసరా పర్వదినం పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ సంస్థ ఆయా తేదీల్లో ఆర్టీసీబస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులకు నగదు బహుమతులంటూ ప్రకటన ఇచ్చింది. సెప్టెంబరులో కూడా ఇలాగే ప్రకటించినా నగదు బహుమతులు ఇంతవరకు అందించలేదు. దీనివల్ల ఆర్టీసీకి వచ్చే అదనపు లాభం ఏమిటో తెలియదు. ఇలాంటి లాటరీలు ప్రవేశపెట్టుటకు బదులు ఆర్టీసీ బస్సులను ప్రయాణఇబ్బందులు ఎదుర్కొంటున్న మారుమూల గ్రామాలకు నడపడానికి కృషి చేస్తే బాగుంటుంది. ఆర్టీసీ సంస్థసేవాభావాన్ని మరిచిపోయిలాభాపేక్షతో కార్పొరేట్ సంస్థగా మారిపోయింది. దీంతో ముఖ్యంగా గ్రామీణ ప్రయాణికులు ప్రైవేట్‌వాహనాల్లో ప్రయాణిస్తూ అధికఛార్జీలు చెల్లిస్తున్నారు. ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ప్రాథమిక బాధ్యతగా భావించాలి.ఇలాంటి లక్కీలాటరీ పథకాలవల్ల ప్రయోజనం ఉండదు.

-జి.అశోక్, గోదూరు, కరీంనగర్‌జిల్లా

### హిందూధర్మంపై డిగ్రీ కోర్సు!

హిందూ ధర్మంపై డిగ్రీకోర్సు ప్రతి విశ్వవిద్యాలయం నెలకొల్పాలి. చాలా ఆసక్తికరమైన విషయాలు హిందూ ధర్మంపై ఉన్నాయి. వేదాలు, ఉపనిషత్తులు,రామాయణం, భారతం, పురాణ ఇతిహాసాలు, సూక్తులు ఇలా హిందూధర్మంపై ఉన్నాయి. వాటిని ఇష్టం అయిన వారికి చేరువ చేయాలి. అలాగే హిందూ ధర్మంపై ప్రొఫెసర్లను అసోసియేట్‌ప్రొఫెసర్లను యూనివర్సిటీ స్థాయిలో నియమించాలి. హిందూధర్మం డిగ్రీ కోర్సు చదివిన వారికే పూజారులుగా,ఆలయ సిబ్బందిగా నియమించాలి. వేషధారణ చేసి కొన్ని శ్లోకాలు కంఠస్తం చేసిన వారికి కాదు.

-వి. కనకమ్మ, విశాఖజిల్లా

### ఎన్నెన్నో ఎన్నికల హామీలు

ఎన్నికల సమయంలో మాత్రమే ఢిల్లీలో ఉండే నాయకులు సైతం గల్లీల్లో గస్తీ గా తిరుగుతూ ఓట్లు అడుగుతున్నారు. ప్రజలు అడిగే పనులకు నాయకులు నీటి మూటల వలె అమలుకాని అసాధ్యం అయ్యే హామీలను కూడా ఇస్తున్నారు. లక్షలు, కోట్ల రూపాయలతో పూర్తి అయ్యే పనులకు కూడా హామీలు ఇస్తూ,ప్రజలను నమ్మిస్తున్నారు. ఎన్నికల తర్వాత ఎవరు అడగరు ఎవరూ కనబడరు. తిరిగి ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ ఇదే హామీల వర్షం. గ్రామాలలో మౌలిక వసతులను కూడా పరిశీలించలేని నాయకులు నానతంటాలు పడుతూ ఓట్ల ఘట్టంపూర్తి చేసుకుంటున్నారు. ఎన్నికలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### బస్సుల సంఖ్యను పెంచాలి

రాష్ట్ర ప్రజలు ఆర్టీసీ బస్సు ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు.ఆర్టీసీబస్సును కదిలే దేవాలయంలా భావిస్తారు ప్రయాణికులు. ఆర్టీసీల అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన సహకారం ఎంతో ఉంది.అయితే రాష్ట్రంలో ప్రభుత్వంతో విలీనంతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఎన్నోహక్కులను కోల్పోయారు. ఉదాహరణకు ఒకవేతన ఒప్పందాన్ని సైతంనష్టపోయారు. రివర్స్ పిఆర్సీ కారణంగా ప్రతిఒక్కరు 20శాతానికిపైగా వేతనాలను కోల్పోయారు. మిగతా ప్రభుత్వ ఉద్యోగులకంటే అనేక పారామీటర్లలోఎంతో ముందడుగులో ఉంటూ,ఆర్టీసీ ఉద్యోగులు రేయింబవళ్లు శ్రమిస్తున్నా బోనస్‌లను ప్రభుత్వం వర్తింపచేయలేదు. విలీనం తర్వాత వెంటనే విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామన్న ప్రభుత్వ వాగ్దానం ఇప్పటివరకు నెరవేర్చలేదు. నేడు రవాణా రంగంలో యేటా 16 శాతంకొత్త బస్సులు డిమాండ్ పెరుగుతోందని కేంద్రప్రభుత్వ రవాణా మంత్రిత్వ శాఖ ఇటీవల అంచనా వేసింది. మన రాష్ట్ర ప్రజలకు ఇప్పుడున్న బస్సులు ఏమాత్రం సరిపోవు సరికదా కొత్తగా కనీసం 30వేల బస్సులు అవసరం ఉంది.

-కె.అంజనేయులు, నల్గొండజిల్లా

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మనదేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులు చేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం. ఇక గ్రామీణ వృద్ధుల జీవితాలు గాలిలో దీపం చందాన తయారయ్యాయి.వృద్ధులకునిత్యావసరాలు తీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే, ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి.

-ఎన్.సాయిరాం, నల్గొండ

### కల్తీపాలను అరికట్టాలి

కొందరు వ్యాపారస్తులు కల్తీపాలను తయారు చేసి విక్రయిస్తున్నారు.ఈ పాలల్లోప్రమాదకర రసాయనాలు ఉపయోగిస్తున్నారు. ఇందువలన ప్రజలకు నష్టం. అలాగే కల్తీ నూనెలు సరుకులు విక్రయిస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తులు స్వలాభాలకొరకు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

# జంతు సంరక్షణ మన సామాజిక బాధ్యత

రామకిష్టయ్య సంగనభట్ల

జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులుల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18వ తేదీన భారత జాతీయ జంతువుగా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణకొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రీయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరకు బరువు ఉంటుంది. సుమారు ఐదు మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటిమీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు. పెద్దపులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమతుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్దపులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్ద అన్నిరకాల జంతువులు ఉండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి అయి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మనదేశంలో రాయల్‌బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి ఫెలిడే కుటుంబానికి చెందినది. భారతదేశం ప్రపంచంలోకెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం.



వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో ఎక్కువగా భారతదేశంలోనే ఉన్నాయి. పూర్వకాలంలో పులులు ఎక్కువగా ఉండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరవైంది అనటంలో ఎటువంటి సందేహం లేదు. పులులను వేటాడటానికి, స్మగ్లింగ్ చేయడానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవిగా భావిస్తున్నారు. పులిలో ఔషధగుణాలు ఉన్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు ఉన్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవు. పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయడం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మెడలో వేసుకోవడం రాచరికానికి హోదాగా భావించేవారు.జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. పూర్వపు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీద, మిలటరీ చిహ్నాలుగానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయా దేశాల మస్కట్‌లుగా కూడా రూపొందిస్తున్నారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల వేటగాళ్ల వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరం లెక్కల ప్రకారం 3,200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్దసైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి ఉంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు. సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నోరకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలనే పులుల సంరక్షణ చాలా అవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి. భారత్, నేపాల్, టర్కీ, భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచవ్యాప్తంగా పులులు లక్షదాకా ఉండేవి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411ఉన్న వీటి సంఖ్య,2010లో 1,706గా ఉన్న పులులసంఖ్య 2014నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకుపైగా పెరిగింది. ఎపిలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గాజాలో అల్-షిఫా ఆస్పత్రి కింద సొరంగం కనిపెట్టిన ఇజ్రాయెల్ సైన్యం



**గాజా, నవంబరు 17:** గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అల్-షిఫాకింద సొరంగాన్ని కనుగొన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. దీనికి సంబంధించిన ఫొటోలు, విడియోలను శుక్రవారం విడుదల చేసింది.'ఆస్పత్రిలోని హమాస్ సొరంగం నెట్‌వర్క్‌ను గుర్తించాం' అని ఇజ్రాయెల్ సైన్యం ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ దేశ ప్రత్యేక దళాలు బుధవారం తెల్లవారు జామున తొలిసారి అల్-షిఫా ఆస్పత్రిలో తనిఖీలు చేపట్టాయి. ఆ తర్వాత ఎమ్మారై గదిలో భారీగా ఆయుధాలను గుర్తించాయి. తర్వాత శుక్రవారం సొరంగాన్ని కనుగొన్నారు. ఈ సొరంగం మూతను హమాస్ దళాలు కాంక్రీట్‌తో సీల్ చేసినట్లు ఉంది. దీనికి వెళ్తున పైపులు, కేబుల్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు అక్కడ ఆయుధాలు దాచిన ప్రాంతంలో పేలుడు పదార్థాలతో ఓ ఉచ్చును అమర్చిన కారును అడ్డం పెట్టినట్లు తాము గుర్తించామన్నారు. ఇక తమ ఇంజినీర్లు టన్నెల్ నెట్‌వర్క్‌ను బయటపెట్టడానికి తీవ్రంగా యత్నిస్తున్నట్లు ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు.

**బందీలను అల్-షిఫాలో ఉంచినట్లు ఆధారాలు : ప్రధాని నెతన్యాహు:** ఇజ్రాయెల్ నుంచి కిడ్నాప్ చేసిన బందీలను అల్-షిఫా ఆస్పత్రిలో ఉంచినట్లు తమ వద్ద బలమైన సంకేతాలున్నాయని ఆ దేశ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. తమ సైన్యం దానిపై ఆపరేషన్ మొదలుపెట్టడంతో ప్రస్తుతానికి వారిని అక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించారని పేర్కొన్నారు. కొన్ని రోజుల కిందటి వరకూ హమాస్ అక్కడ కార్యకలాపాలు నిర్వహించిందన్నారు. ఆ వైద్యశాలలోకి తమ దళాలు అడుగుపెట్టడానికి అదే ప్రధాన కారణమని ఆయన అన్నారు. బందీలకు సంబంధించి తమ ప్రభుత్వం వద్ద కీలకమైన నిఘా సమాచారం ఉందని ఆ వివరాలను తాము బహిర్గతం చేయలేమని పేర్కొన్నారు. తమ బలగాలు ఆస్పత్రిలో కచ్చితమైన లక్ష్యాలపైనే దాడులు చేస్తున్నాయని అన్నారు.

హమాస్‌తో కాల్పులు విరమణ ఒప్పందంపై నెతన్యాహు స్పందిస్తూ గ్రౌండ్ ఆపరేషన్ విజయవంతంగా కొనసాగుతోందని, హమాస్ కాల్పుల విరమణ ప్రకటించేలా ఒత్తిడి పెంచుతున్నామని వెల్లడించారు. హమాస్ మొత్తం బందీలను విడుదల చేస్తే గానీ తాము పాలస్తీనా బందీలను విడుదల చేస్తామన్న ప్రచారంపై మాత్రం నెతన్యాహు ఏమీ మాట్లాడలేదు. కేవలం 'రహస్యం' అని మాత్రమే చెప్పారు. పాలస్తీనాలో నాయకత్వ మార్పు అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాలస్తీనీయులు వారిని వారు పాలించుకొనే అధికారం ఉంది, కానీ, ఇజ్రాయెలీలను భయపెట్టే అధికారం మాత్రం లేదు. అంటే గాజాను నిస్సైనికీరణ చేయడంతోపాటు, 'డీర్యాడికలైజ్ చేస్తాం' అని నెతన్యాహు స్పష్టం చేశారు.

## పౌర మరణాలను తగ్గించడంలో విఫలమయ్యాం
### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

**టెల్‌అవీవ్, నవంబరు 17:** హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దళాలు గాజాపై విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే యుద్ధంలో పెద్ద ఎత్తున పౌర మరణాలు చోటుచేసుకుంటున్నాయి. సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిణమాలపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతు..తమ సైన్యం గాజాలో పౌరులను రక్షించేందుకు చేయగలిగినదంతా చేస్తోందని తెలిపారు. అయితే.. ప్రాణనష్టాన్ని తగ్గించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదని చెప్పారు. అక్టోబరు 7న హమాస్



చేసిన దాడికి ప్రతీకారంగా వేల మంది పాలస్తీనీయన్లను చంపడం కొత్త తరంలో ద్వేషాన్ని పెంచుతుందా? అని ఓ టివి ఛానెల్ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు నెతన్యాహూ ఈ మేరకు స్పందించారు. 'పౌర మరణాలు విషాదకరం. వాస్తవానికి ఇలాంటి ఘటనలు సంభవించకూడదు. ఎందుకంటే ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో పౌరులకు ఎటువంటి హాని కలుగకుండా ఉండేందుకుగానూ చేయగలిగినదంతా చేస్తున్నాం. అయితే హమాస్ ఉగ్రవాదులే వారిని ముప్పు ముంగిట ఉంచుతున్నారు' అని నెతన్యాహు ఆరోపించారు. 'పౌర మరణాలను నివారించేందుకు ముందస్తు హెచ్చరికగా కరపత్రాలు చేరవేస్తున్నాం. యుద్ధ క్షేత్రంనుంచి తరలివెళ్లాలని సెల్‌ఫోన్‌ల ద్వారా సమాచారం అందిస్తున్నాం. దీంతోచాలామంది వెళ్లిపోయారు' అని తెలిపారు. ఇటీవల దక్షిణగాజాలోని పౌరులను కూడా స్వీయభద్రతకోసం ఖాళీ చేయాలంటూ ఇజ్రాయెల్ కరపత్రాలను జార విడిచిన విషయం తెలిసిందే. అయితే వారిని ఎక్కడికి తరలివెళ్లాలని సూచించిందో స్పష్టంగా తెలియదు.

యుద్ధం ప్రారంభంలోనూ ఉత్తర గాజాలోని పౌరులను దక్షిణం వైపు వెళ్లమని ఇజ్రాయెల్ సూచించింది. దీంతో లక్షల మంది పాలస్తీనియన్లు తరలివెళ్లారు. అప్పటికే గాజాను దిగ్బంధం చేయడంతో స్థానికంగా మానవతా సంక్షోభం తలెత్తింది. ఆహారం, నిత్యావసరాలు, ఔషధాలు, ఇంధనం తదితరాల కొరతతో గాజావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆస్పత్రుల్లో పరిస్థితి దిగజారింది. ఇదిలా ఉం డగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న భీకర దాడుల్లో ఇప్పటి వరకు 11,500 మందికిపైగా పౌరులు మృతి చెందినట్లు నివేదికలు వస్తున్నాయి.

## సాధారణ పౌరుల మృతిని ఖండించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబరు 17 :** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడాన్ని ప్రధాని మోడీ ఖండించారు. శుక్రవారం వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ ఖండించారు. శుక్రవారం వాయిస్ ఆఫ్ ది గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. సంప్రదింపులు, దౌత్యమార్గాల ద్వారానే సమస్యను పరిష్కరించేందుకు భారత్ ప్రాధాన్యమిస్తుంది. ఇజ్రాయెల్‌పై జరిగిన దాడిని భారత్ ఖండించింది. అదే సమయంలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడాన్ని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది' అని ప్రధాని మోడీ అన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తలు నెలకొన్నప్పటికీ భారత్ సంయమనంతో వ్యవహరించిందని ప్రధాని గుర్తుచేశారు. 'గ్లోబల్ సౌత్ అనేది 21వ దశాబ్దంలో మారుతున్న ప్రపంచాన్ని ప్రతిబింబించే ప్రత్యేకమైన వేదిక. ఇందులో వందకుపైగా దేశాలున్నాయి. మనందరి ప్రాధాన్యం ఒకటే, దానికోసం మనమంతా ఏకం కావాలి. కన్సల్టేషన్, కమ్యూనికేషన్, కో-ఆపరేషన్, క్రియేటివిటీ, కెపాసిటీ బిల్డింగ్ అనే ఐదు సూత్రాల ఆధారంగా గ్లోబల్ సౌత్ దేశాలు సహకారం అందించుకోవాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంతర్జాతీయంగా దక్షిణ ఉతనతర దేశాల మధ్య దూరాన్ని పెంచకూడదు అన్నారు.




## నిజ్జర్ కేసులో భారత్ సహకారంపై దృష్టి: కెనడా

**ఒట్టవా,నవంబరు 17:** ఖలిస్థానీ ఉగ్రవాది హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యకేసు దర్యాప్తులో భారత్ సహకారం కోసం కృషి చేస్తున్నట్లు కెనడా తెలిపింది. తాజాగా శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ సమావేశంలో కెనడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి మేరి ఈ మేరకు వెల్లడించారు.'మా దృష్టి దర్యాప్తుపైనే ఉంది. దానికి సంబంధించి పురోగతి ఉంది. ప్రస్తుతానికి దర్యాప్తు జరిగేలా చూడటంపైనే కెనడా దృష్టి పెట్టింది. కెనడా గడ్డపై కెనడా వాసి హత్యకు గురైతే దర్యాప్తు ఎంత కీలకమో మా ప్రభుత్వం గతంలోనే పేర్కొంది. ఇప్పుడు అది సజావుగా జరిగేటట్లు చూడటమే మా లక్ష్యం. దర్యాప్తు జరుగోతోంది' అని పేర్కొన్నారు. ఇక భారత్‌లో పెట్టుబడులు, వ్యాపారంపై మేరీ స్పందిస్తూ 'కెనడా వాసులు భారత్‌లో వ్యాపారాలు కొనసాగిస్తారు. వాణిజ్య మంత్రిగా మా పౌరులు, సంస్థలు భారతలో పెట్టే పెట్టుబడులు,వ్యాపారాలకు అవసరమైన సదుపాయాలు కల్పించేలా చేయడమే నా విధ్ది అని పేర్కొన్నారు. బుధవారం భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తన యూకే పర్యటనలో భాగంగా మాట్లాడతూ ఉగ్రవాది నిజ్జరన హత్యకేసులో కెనడా ఇంత వరకు ఎటువంటి ఆధారాలను పంచుకోలేదని ప్రకటించారు.

తాజాగా మరోసారి ఆయన స్పం దిస్తూ తగిన ఆధారాలను కెనడా సమర్పిస్తే విచారణ జరిపేందుకు సిద్ధమేని పునరుద్ఘాటించారు. బ్రిటన్‌లో ప్రధాని రిషి సునాక్‌తో ఆయన చర్చలు జరిపారు. అనంతరం లండన్ నుంచి బయల్దేరే మందు విలేకరులతో మాట్లాడడంతో పాటు రాయల్ ఓవర్సీస్ లీగ్ వద్ద ముఖాముఖిలో పాల్గొన్నారు. తమపై ఆరోపణలు చేసిన కెనడా ఎలాంటి ఆధారాలు ఇవ్వలేదన్నారు. 'భారత్ నుంచి ఖలిస్థాన్ విడిపోవడాన్ని ప్రోత్సహించేలా రాజకీయాలలో స్థానం కల్పించారు. వాక్ స్వాతంత్ర్యానికి కొన్ని పరిమితులు, బాధ్యతలు ఉంటాయి. అవి దుర్వినియోగం అవుతున్నప్పుడు చూస్తూ ఊరుకోవడం తప్పు. దానిపై బ్రిటన్ కూడా అప్రమత్తంగా ఉండాలి. కెనడాలో మా దౌత్యవేత్తల్ని బహిరంగంగా బెదిరించినవారిపై అక్కడి వర్గాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని ఆరోపించారు. ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య తర్వాత భారత్-కెనడా సంబంధాలు భాగా దెబ్బతిన్నాయి. భారత్ దాదాపు 40 మంది కెనడా దౌత్యవేత్తలను వెనక్కి పంపించింది. మరో వైపు కెనడాలోని భారత దౌత్యవేత్తలకు తరచూ బెదిరింపులు వస్తున్నాయి.



## చైనాతో వాస్తవంగా విభేదాలున్నాయి: బైడెన్

**వాషింగ్‌టన్, నవంబరు17:** చైనా పలు విషయాల్లో విభేదాలు ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయిన 24 గంటల తర్వాత ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.పారదర్శకమైన ఆర్థిక సంబంధాల విషంలో బీజింగ్-వాషింగటన్ మధ్య విభేదాలున్నాయని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ వెల్లడించారు. ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆప రేషన్ సీఈవో సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా -చైనా మధ్య పోటీలో బాధ్యాతాయుతంగా వ్యవహరించాలని నేను భావిస్తున్నాను. ప్రపంచం మానుంచి ఆశిస్తున్నదే నేను చేస్తున్నానని హామీ ఇస్తున్నాను. ఎలాంటి కమ్యూనికేషన్ లోపాలు ఉండకూడదనే ఉద్దేశంతో నేను నిన్న జిన్‌పింగ్‌తో భేటీలు అయ్యాను. నేను ఉపాధ్యక్షుడిగా ఉన్నప్పటినుంచే ఏ దేశాధినేతతో సమావేశం కానన్నిసార్లు జిన్‌పింగ్‌తో భేటీలు నిర్వహించాను. తాజాగా భేటీకి ముందు దాదాపు 68 గంటలపాటు ప్రైవేటు సమావేశాలు జరిగాయి. నేను సంక్షోభం కోరుకోవడం లేదని మరోసారి ఆయనకు వెల్లడించాను. ఈ క్రమంలో ఇరు దేశాల సైన్యాల మధ్య కమ్యూనికేషన్‌ను పునరుద్ధరించాం. ఇక పారదర్శక ఆర్థిక విధానాలు, సమాన అవకాశాలున్న ఆర్థిక వేదికలు, మేధో సంపత్తి హక్కుల విషంలో చైనాతో మాకు విభేదాలున్నాయి. బలమైన దౌత్యమార్గాలతో పాటు తెలివైన విధానాలతో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాం'అని పేర్కొన్నారు. ఇక చైనా విషయంలో అమలు చేస్తున్న డీరిస్కింగ్, ప్రత్యామ్నాయాలవైపు మొగ్గ వంటి ఆ దేశంతో ఆర్థిక సంబంధాల నుంచి దూరం కావడం కాదని బైడెన్ వివరించారు. 'మా జాతీయ భద్రతతో రాజీ పడకుండా కొన్ని లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకొంటా. మా విలువలు, ప్రయోజనాలు కాపాడుకొనే విషయంలో బలంగా నిలబడతాం. ఆయన(జిన్‌పింగ్)నాతోఎంతో నిర్మొహమాటంగా ఉన్నారో నేను కూడా అంతే నిర్మొహమాటంగా ఉన్నాను' అని బైడెన్ వెల్లడిం చారు. నిన్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం జోబైడెన్ విలేకర్ల సమా వేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు ఓ నియంత అని కరకు వ్యాఖ్యలు చేశారు.అదే సమయంలో బైడెన్ ఎదురుగా కూర్చొన్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈ వ్యాఖ్యలతో చాలా ఇబ్బంది పడ్డారు. ఈ విషయం ఆయన ముఖకవళికల్లో స్పష్టంగా కనిపించింది. ప్రస్తుతం నెట్టింట ఈ వీడియో వైరల్‌గా మారింది.

## చాముండేశ్వరీ అమ్మవారికి 'గృహలక్ష్మి' నెలకు రూ.2వేలు జమ

**బెంగళూరు,నవంబరు 17:** కర్ణాటక సర్కారు అర్హులైన మహిళలకు గృహలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.2వేలు చొప్పున జమచేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా లబ్దిదారుల జాబితాలో సాక్ష్యాత్తూ మైసూరు చాముండేశ్వరీ అమ్మవారు కూడా ఉండనున్నారు. మహిళా శక్తికి ప్రతీక అయిన చాముండేశ్వరీ దేవికి నెలకు 2వేల చొప్పున ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ, పార్టీ మీడియా విభాగం అధ్యక్షుడు దినేశ్ గోలిగౌడ శుక్రవారం వెల్లడించారు. గృహలక్ష్మి పథకం కింద అమ్మవారికి నెల నెలా డబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు తాను లేఖరాసినట్లు దినేశ్ పేర్కొన్నారు. నా లేఖకు డిప్యూడీ సిఎం తక్షణమే స్పందించారు. ప్రతినెలా చాముండేశ్వరీ దేవీ ఆలయ బ్యాంకు ఖాతాకు రూ.2000 లు జమచేయాలని మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మి హెబ్బాళ్కర్‌ను ఆదేశించారు. అని ఎమ్మెల్యే దినేశ్ ఓ ప్రకనటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మందిపైన లబ్దిదారులకు అందిస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ ఇచ్చిన ఈ 'గ్యారెంటీ'కి విశేషస్పందన లభించడంతో ఐదురాష్ట్రాల్లో హస్తంపార్టీ ఇదే గ్యారంటీని తమ ప్రచారాస్త్రంగా మలుచుకుంది. తాము అధికారం లోకి వస్తే దేశవ్యాప్యంగా 'గృహలక్ష్మి'ని అమలు చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు.

## ఉత్తరాఖండ్‌లో లోయలో పడిన ట్యాక్సీ
### 7గురు మృతి, 4గురికి గాయాలు

**డెహ్రాడూన్, నవంబర్ 17:** ఉత్తరాఖండ్‌లో మరో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. జాతీయ రహదారిపై ట్యాక్సీ లోతైన లోయలో పడిపోవడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందారు. నలుగురిని రక్షించి సమీప ఆసుపత్రికి తరలించారు. నైనిటాల్ జిల్లా ఓఖల్‌కండ బ్లాక్‌లోని చీరాఖాన్, రీతాసాహిబ్ మోటార్ రోడ్డులో శుక్రవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. హైవేపై 500 మీటర్ల లోతైన లోయలో టాక్సీ పడిపోవడంతో 7గురు చనిపోయారు. అలాగే నలుగురికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామసభ దాల్కన్య సర్పంచ్ రాజు పనేరు శిబిరం అధౌడ నుంచి హల్ద్వానీ వైపు ఉదయం 8 గంటలకు ఒకలకండ బ్లాక్‌లోని దాల్ కన్య, చిదాఖాన్ సమీపంలో వెళుతున్నాడు. ఆ తర్వాత ఆకస్మాత్తుగా ఎదురుగా బైక్ రావడంతో వాహనం అదుపు తప్పి కాలువలోకి బోల్తా కొట్టింది. టాక్సీలో 11 మంది ప్రయాణించే అవకాశం ఉంది. ప్రమాదంలో వాహనంలో ఉన్న ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి, నలుగురు పరుషులు అక్కడికక్కడే మృతి చెందారు. వాహనం పడిపోయిన శబ్దం విన్న గ్రామస్థులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తులు సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులను కూడా పిలిచారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసు బృందం సహాయక చర్యలు చేపట్టింది.

## 'డీప్‌ఫేక్'ఆందోళనకరం: మోడీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,నవంబరు 17:** సెలబ్రిటీలను భయపెడుతున్న 'డీప్‌ఫేక్'లపై వీడియోలపై ప్రధాని మోడీ తీవ్రంగా స్పందించారు.దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న డీప్‌ఫేఖ్ ఫొటోలు, వీడియో సినీతారలు, సెలబ్రిటీలను తీవ్రంగా కలవరపాటుకు గురిచేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగాప్రధాని మోడీ స్పందించారు. కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి ఇలా డీప్ ఫేక్ వీడియోలు సృష్టించడం సమస్యాత్మకం పెను ఆందోళనకరమన్నారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని దీనిపై స్పందించారు. 'డీప్‌ఫేక్' వీడియోలు మన వ్యవస్థకు పెనుముప్పుగా మారుతున్నాయి. ఇవి సమాజంలో గందరగోళానికి కారణమవుతున్నాయి. ఇటీవల నేను పాట పాడినట్లుగా ఓ వీడియో వైరల్ అయ్యింది. తెలిసినవాళ్లు కొందరు దాన్ని నాకు ఫార్వర్డ్ చేశారు. ఈ డీప్‌ఫేక్ వీడియోలపై,జర్నలిస్టులు.. ప్రజలు తప్పని సరిగా అవగాహన కల్పించాలి. అభివృద్ధి చెందుత్ను సాంకేతికత వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, వాటి నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలన్న దానిపై అవగాహన కల్పించాల్లి అని మోడీ వ్యాఖ్యానించారు. ఇలాంటి వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయినప్పుడు వాటిని ఫ్లాగ్ చేసి, వార్నింగ్ ఇవ్వాలని చాట్‌జీపీటీ బృందాన్ని తాను కోరినట్లు ప్రధాని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇటీవల నటి రష్మికకు చెందిన ఓ డీప్ వీడియో దుమారం రేపింది. ఆ తర్వాత బాలీవుడ్ నటీమణులు కత్రినాకైఫ్, కాజోల్ దీని బారినపడ్డారు. దీంతో ఈ వీడియోలపై నెటిజన్లు తీవ్ర ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల కేంద్రం దీనిపై స్పందిస్తూ.. మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలపై ఎక్స్ (ట్విట్టర్) ఇన్‌స్టా గ్రామ్‌లో, ఫేస్‌బుక్ తదితర సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేసింది. మార్ఫింగ్ ఫొటోలపై ఫిర్యాదు అందిన 36 గంటల్లోపు వాటిని తొలగించాలని సామాజిక మాధ్యమాలను ఆదేశించింది. నిబంధనలు



పాటించని సంస్థలపై కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపింది. ఎవరైనా, ఏదైనా కమ్యూనికేషన్ పరికరం లేదా కంప్యూటర్ రిసోర్స్ వినియోగించి వ్యక్తులను మోసం చేస్తే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష రూ. లక్షవరకు జరిమానా పడుతుందని హెచ్చరించింది.

## 18 గంటలు ఎన్‌కౌంటర్..ఐదుగురు ఉగ్రవాదులు హతం



**శ్రీనగర్,నవంబరు 17:** జమ్మూ-కాశ్మీర్‌లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. జమ్మూ-కశ్మీర్‌లో మరోసారి కాల్పుల మోత మోగింది. ఇక్కడ కుల్గాం జిల్లాలో జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం అయిదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతులను లష్కర్ తోయిబాకు చెందినవారిగా అధికారులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం కుల్గాంలోని సామ్నో ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కిఉన్నారనే సమాచారంతో భద్రతాబలగాలు గురువారంరాత్రి స్థానికంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదులు కాల్పులుజరపడంతో భద్రతాబలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. అయితే చీకటిపడటంతో, పకడ్బందీ నిఘా మధ్య ఆపరేషన్ విరామం ఇచ్చారు. మళ్లీ రెండోరోజు శుక్రవారం తెల్లవారు జామున ఇరుపక్షాల నడుమ కాల్పులు జరిగాయి. మొత్తం 18 గంటలపాటు సాగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు. కాల్పులధాటికి ఉగ్రవాదులు దాక్కుని ఉన్న ఇల్లుమంటల్లో కాలిపోయిందని, దాంతో బయటకు వచ్చినట్లు చెప్పారు. మరోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దు వెంబడి పూంచ్‌జిల్లాలో అనుమానాస్పద కదలికలు కనిపించడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమైంది. ఈక్రమంలోనే తనిఖీలు ముమ్మరంచేసింది. అంతకుముందు ఉరీ సెక్టార్‌లో కీలక ఉగ్రవాది, లాంచ్‌కమాండర్ బషీర్ అహ్మద్ మాలిక్‌ను భద్రతాబలగాలు మట్టుబెట్టిన విషయం తెలిసిందే. నియంత్రణరేఖవెంబడి సైన్యం, జమ్మూ-కశ్మీర్ పోలీసులుకలిసి 'ఆపరేషన్ కాళీ'తో చేపట్టిన సంయుక్తచర్యల్లో మాలిక్ సహామరో ఉగ్రవాదిని మటుబెట్టినటు అధికారులు తెలిపారు.

## అహ్మదాబాద్‌కు పోటెత్తిన 'కప్' అభిమానులు
### 300 శాతం పెరిగిన ఫ్లైట్ టిక్కెట్ల రేట్లు


**హైదరాబాద్,నవంబరు 17 ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌పై భారత్ క్రికెట్ ప్రియుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించిన భారత్ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లడంతో క్రికెట్ అభిమానుల ఆనందం కొత్త పుంతలు తొక్కుతోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ఈ నెల 19వ తేదీన ఆస్ట్రేలియాతో జరగనున్న తుది పోరును వీక్షించేందుకు క్రికెట్ లవర్స్ ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్నారు. భారత్, మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు తహతహలాడుతున్న సెలబ్రిటీలు, విఐపీలు,ఫ్యాన్స్ భారీగా అహ్మదాబాద్‌కు పోటెత్తుతున్నారు. ప్రేక్షకుల తాడికి పెదరగడంతో అహ్మదాబాద్‌లో ధరలు మండిపోతున్నాయి. ముఖ్యంగా ఇక్కడి హోటల్ గదులు, ఫ్లైట్‌లు, నగరంలో ట్రావెల్ టికెట్లకు భారీఎత్తున డిమాండ్ ఏర్పడింది.దీంతో వాటిరేట్లను భారీగా పెంచేశారు. అహ్మదాబాద్‌లో ప్రస్తుతం హోటల్ రూమ్‌లన్నీ బుక్ అయిపోయాయి. అలాగే అహ్మదాబాద్‌కు వెళ్లే విమానాల టికెట్లకు రిజర్వేషన్లు పూర్తి అయ్యాయి. దీంతో బ్లాక్ మార్కెటింగ్ మొదలైంది. సాధారణంగా అహ్మదాబాద్‌లోని బేసిక్ హోటల్ రూమ్ ధర ఒక్కరాత్రికి సుమారు 10వేల రూపాయలు ఉండగా, ఇక, ఫోర్, ఫైవ్ స్టార్ హోటళ్ల ధరలు మాత్రం మామూలుగా లేవు. ఒక్క గదిని అద్దెకు తీసుకోవాలంటే ఒక్క రాత్రికి దాదాపు లక్ష రూపాయల వరకూ చెల్లించాల్సిందే. ఇంకొన్ని లగ్జరీ హోటళ్ల యాజమాన్యాలు అయితే ఒక్కో గదికి 50 వేల రూపాయల నుండి ఏకంగా 2 లక్షల 15 వేల రూపాయల మేరకు ఛార్జ్ చేస్తున్నారు. అయితే అక్టోబరు 15వ తేదీన భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరిగిన సమయంలోనూ అహ్మదాబాద్‌లోని హోటల్ ధరలు విపరీతంగా పెరగ్గా, ఇప్పుడు వాటి కంటే రెట్టింపుగా చేరుకోవడం విశేషం. మరో వైపు అహ్మదాబాద్‌కు విమాన టికెట్ ధరలు కూడా సగటు ప్రయాణికుడిని బెంబేలెత్తిస్తున్నాయి. కొన్ని ఎయిర్‌లైన్లలో టికెట్ ధరలు సుమారు 200 నుండి 300 శాతం వరకూ పెద్ద ఎత్తున పెరిగాయి. ఫ్లైట్ టికెట్ ధర 35వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకూ ఉంది. కాగా మరోవైపు ఫైనల్ మ్యాచ్ కోసం ఈనెల 13వ తేదీన తుది దశ టికెట్ల విక్రయాలు చేపట్టగా క్షణాల్లోనే అమ్ముడయ్యాయి.

## బైడెన్‌ను కలిసిన పీయూష్ గోయెల్

**న్యూఢిల్లీ, నవంబరు 17:** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయుష్ గోయల్ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌ను కలిశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో జరుగుతున్న ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి శిఖరాగ్ర సదస్సులో బైడెన్‌తో సమావేశమైనట్లు గోయల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో బైడెన్‌తో సంభాషిస్తున్న ఫొటోను షేర్ చేశారు. 'అమెరికా అధ్యక్షుడిని కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను' అని మంత్రి ట్వీట్ చేశారు. అనంతరం పర్యావర పరిరక్షణ గురించి పలు అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోడీ ప్రస్తావించిన అంశాలతో అంగీకరిస్తున్నట్లు బైడెన్ తనతో చెప్పారని పీయూష్ గోయల్ తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఆమెరికాకు వెళ్లిన పీయూష్ గోయల్ జపాన్ ప్రధాని ఫ్యుమియో కిషిదాతోపాటు పలు దేశాలకు చెందిన మంత్రులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ అయ్యారు. మరోవైపు బ్రిటన్‌తో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంలో మొత్తం 26 అంశాల్లో 20మంది ముగించామని తెలిపారు. అనిశ్చితి నెలకొన్న అంశాలను త్వరలో పరిష్కరిస్తామని వెల్లడించారు. అదే విధంగా 2023-24 మధ్య కాలంలో రికార్డుస్థాయిలో కొత్త ఆవిష్కరణలకు పేటెంట్‌లు జారీ చేసినట్లు తెలిపారు. దేశ యువత సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఇది గొప్ప పురోగతిగా మంత్రి అభివర్ణించారు.

## ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం
## రిక్టర్ స్కేల్‌పై 6.9గా నమోదు

**మనీలా, నవంబర్ 17:** ఫిలిప్పీన్స్‌లో శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. దక్షిణ ఫిలిప్పీన్స్ మిందానో ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 6.9 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు జర్మనీ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ తెలిపింది. భూకంప కేంద్రం 10కిలోమీటర్ల లోతులో ఉందని పేర్కొంది. అయితే పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం మాత్రం సునామీ వచ్చే అవకాశం లేదని, భూకంప నష్టం గురించి తక్షణ నివేదికలు అందలేదని చెప్పింది. భూకంపం కారణంగా ప్రాణ, ఆస్తినష్టం గురించి సమాచారం అందాల్సి ఉంది. కొన్ని సెకన్లపాటు భూకంపం కొనసాగిందని, అనంతర ప్రకంపనలు, నష్టం గురించి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఫిలిప్పీన్స్ సిస్మాలజీ ఏజెన్సీ సూచించింది. దక్షిణ కోటాబాటోలోని జనరల్ శాంటోస్ నగరానికి చెందిన రేడియో అనౌన్సర్ సిస్మాలజీ ఏజెన్సీ సూచించింది. దక్షిణ కోటాబాటోలోని జనరల్ శాంటోస్ నగరానికి చెందిన రేడియో అనౌన్సర్ లెనీ అరనెగో మాట్లాడుతూ బలమైన భూకంపంతో గోడలు దెబ్బతిన్నాయని, డెస్కులపై నుంచి కొన్ని



కంప్యూటర్‌లు కింద పడిపోయాయని అన్నారు. గోడలకు పగుళ్లు, కంప్యూటర్ల కిందపడటం వంటివి చోటుచేసుకున్నట్లు చెప్పారు. జనరల్ శాంటాస్ సిటీ విమానాశ్రయంలోని ప్రయాణికులను టార్మాక్‌కు తరలించారని భూకంపం సంబవించినప్పుడు మనీలాకు విమానం ఎక్కబోతున్న మైఖేల్ రికాఫోర్ట్ అనే వ్యక్తి తెలిపారు. భూకంప కార్యకలాపాలకు అవకాశం ఉన్న పసిఫిక్ మహాసముద్రం చుట్టూ ప్రదక్షిణ చేసే అగ్నిపర్వతాల బెల్ట్ రింగ్ ఆఫ్ ఫైర్‌పై ఫిలిప్పీన్స్ ఉంది.

హైదరాబాద్ వార్త

## పద్మారావు గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి పద్మారావు గౌడ్

తార్నాక, నవంబర్ 17 (ప్రభాతవార్త): లాలాపేట్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్ వైశ్నావ్ వినోభానగర్‌కు చెందిన బంగారి చంద్రకళ ఆద్వర్యంలో పలువురు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు అభ్యర్థి పద్మారావు గౌడ్ పార్టీలో చేరిన వారిని అభినందించి శాలువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరి వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. తన గెలుపుకోసం అందరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ తనయులు త్రినేత్ర గౌడ్, రామేశ్వర్ గౌడ్, పార్టీలో చేరిన వారిలో బంగారి పాండురంగా రావు, బంగారి చైతన్య, బంగారి జయశ్రీ, రమాదేవి, శైలజ, రాములు, ఆండాలు, బంగారు సత్తమ్మ, యాదమ్మ, లక్ష్మి, వెంకటమ్మ, పల్లవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంత్రి తలసాని విజయానికి గుర్తింపు పొందిన ఉపాధ్యాయుల మద్దతు



గుర్తింపు పొందిన పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 17 ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రి, సనత్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల అసోసియేషన్ సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు ఉమా మహేశ్వర్, సయ్యద్‌లు తెలిపారు. శుక్రవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమై ఈ ఎన్నికల్లో తమ గెలుపుకు సంపూర్ణ మద్ధతు తెలుపడం అభినందనీయమని మంత్రి తలసాని వారిని అభినందించారు. అసోసియేషన్ ప్రతినిధులు సయ్యద్ రఘు, ప్రశాంత్, అల్తాఫ్ పాల్గొన్నారు.

**సంజీవరెడ్డి నగర్..** ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారంతో ప్రజలను మోస గించే ప్రయత్నం చేస్తున్నారని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్య ర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్ర వారం సనత్‌నగర్‌లోని సుభాష్‌నగర్, సాయిబాబా నగర్, జై ప్రకాష్‌నగర్, కైలాష్‌నగర్‌లలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు ప్రతి ఇంటా మంగళహారతులు పట్టి, ఇండ్లపై నుండి పూలు చల్లుతూ తమ అభిమానాన్ని చాటు కున్నారు. మా సమస్యలు పరిష్క రించి, మాకు అన్ని విధాలుగా అండగా నిలిచిన శ్రీనన్నకే మా ఓటు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో కార్పోరేటర్ కొలను లక్ష్మీబా ల్‌రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ శేఖర్, మాజీ అధ్య క్షుడు ఖలీల్, నాయకులు బాలరాజ్, సరాఫ్ సంతోష్, నోమాన్, సురేష్‌గౌడ్, కర్నా కర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాజేష్, పుష్పలత పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో లక్ష మెజారిటీతో విజయం సాధిస్తా

- బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్
- రోడ్‌షోలో పాల్గొన్న మాజీ శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్
- మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు



బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 17 ప్రభాతవార్త : ఈ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నుంచి లక్ష మెజారిటీతో విజయం సాధిస్తానని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ రాందాస్ ముదిరాజ్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు నాగరాజు, గోపాల్, మద్దెల యాదయ్యగౌడ్‌లతో కలిసి ప్రకాశ్‌గౌడ్ కిస్మత్‌పూర్, హిమాయత్‌సాగర్, బండ్లగూడ గ్రామాలలో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. వందలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తల జయ జయ ధ్వనుల మధ్య ఈ రోడ్‌షో ముందుకు సాగింది. ప్రజల స్పందన చూసిన ప్రకాశ్‌గౌడ్ ఆనందపరవశులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15.ఏళ్ల నుంచి రేయింబవళ్లూ ప్రజల మధ్యనే ఉంటూ, వారి ఇబ్బందులు తెలుసుకొని వేగంగా పరిష్కరిస్తున్నామన్నారు. ఐదేళ్ల ఇళ్లకు పరిమితమై, సొంత వ్యాపారాలు చేసుకుంటూ ఏనాడు ప్రజల ఇబ్బందులపై పోరాడని నాయకులు ఇప్పుడు వచ్చి ఓట్లు వేయాలని అడుగుతుండడం సిగ్గు చేటని, అలాంటి వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. గెలిచినా, ఓడినా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం పని చేసే వారికే జై కొట్టాలని సూచించారు. మంచినీటి సరఫరా వంటి పతకాలే మమ్ములను మరోమారు గెలిపించి తీరుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు చంద్రశేఖర్, పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, మాలతీ నాగరాజు, మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, నిఖిలా సంగారెడ్డి, శ్రీలత సురేష్‌గౌడ్, అనితా వెంకటేష్, సాగర్‌గౌడ్, అస్లాం పాల్గొన్నారు.

## పాతబస్తీలో 37 లక్షల రూపాయలు సీజ్ చేసిన చార్మినార్ పోలీసులు



చార్మినార్,నవంబరు 17 ప్రభాతవార్త : ఎన్నికల నియమావళి నేపధ్యంలో భాగంగా చార్మినార్ పోలీసులు గురువారం రాత్రి దివాన్‌దేవిడి వద్ద తనిఖీలు చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేక పోవటంతో ఇద్దరు వ్యక్తుల నుంచి 37 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య ఈ కేసుకు సంబంధించిన వివరాలను విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

## తెలంగాణలో ఇంకెన్నాళ్లు కుటుంబ పాలన

**కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ ఆరోపణ**



బండి రమేష్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

కూకట్‌పల్లి, నవం బర్ 17, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో సిండికేట్ బ్యాంక్ కాలనీ యాదవ్ బస్తీ, కుమ్మరి బస్తీ, పాతబస్తీ, మల్లికార్జున కాలనీ, బడగూడ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. బండి రమేష్ రాకతో ఓల్డ్ బోయిన్‌పల్లి వాసులు ఇంటింటా నీరాజనాలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు, వికలాంగులకు, పెన్షన్స్ రాలేదని, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గాలేదని, త్రాగునీటి లైన్‌లో డ్రైనేజీ వాటర్ కలుస్తున్న పట్టించుకునే నాధుడేలేదని, అప్పులు చేసి పిల్లలను చదివించుకుంటున్నామని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకుల అరాచకమైన పాలన చేస్తున్నారని కుటుంబ పాలన గడీల పాలన చేస్తున్న కెసిఆర్ మనకు ముఖ్యమంత్రి కావడం దురదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, మహిళా నాయకురాలు విజయలక్ష్మి, అరుణరెడ్డి, భగవంతరెడ్డి, అశోక్, షాషు, అత్తర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ద్వారానే గణనీయంగా అభివృద్ధి

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు**




ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 17, ప్రభాత వార్త : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతే కూకట్‌పల్లి ప్రాంతం గణనీయంగా అభివృద్ధి సాధించిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్‌లో గల ఫిరోజ్‌గూడలో శుక్రవారం ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం కెపిహెచ్‌బి కాలనీలోని సీనియర్ సిటీజన్స్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి వారి మద్దతును కూడ గట్టుకున్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే కూకట్‌పల్లి ప్రాంతం శరవేగంగా అభివృద్ధి సాధించిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో మౌలిక సదుపాయాలతో పాటు రోడ్ల విస్తరణ, పార్కులు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మరింత మెరుగుపడిందన్నారు. కూకట్‌పల్లి ప్రాంత ప్రజలు అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపిస్తే కూకట్‌పల్లి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు.

**బిజెపి నుండి బిఆర్ఎస్‌లోకి చేరిన సీనియర్ నాయకులు గోపాల్ నాయక్**

తెలంగాణ రాష్ట్ర ఎస్టీ మోర్చా కౌన్సిల్ సభ్యులు పి.గోపాల్ నాయక్ బిజెపి పార్టీకి రాజీనామ చేసి మాధవరం సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.

## కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘతన కాంగ్రెస్ పార్టీది

**శేరిలింగంపల్లి అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్**

**కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వివేకానందనగర్ డివిజన్‌లో జగదీశ్వర్‌గౌడ్ ఇంటింటి ప్రచారం**



కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న శేరిలింగంపల్లి అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 17 ప్రభాతవార్త : కుల, మత, ప్రాంత, వర్గ భేదాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేత ృత్వంలోని గత ప్రభుత్వాలు తెలంగాణతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు బాటలు వేసిన విషయాన్ని ప్రజలకు గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని రామక్రిష్ణనగర్, హనుమాన్‌నగర్, ఆర్‌పి కాలనీల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకట్‌రావుతో కలిసి జగదీశ్వర్‌గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు స్థానిక మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పదేళ్ల అవినీతి, కుటుంబ పార్టీని అంతం చేసి, తమ కుటుంబ పార్టీ, ఇంధిరమ్మ పార్టీ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువస్తామని జగదీశ్వర్‌గౌడ్‌కు స్థానికులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో అతిపెద్ద పార్టీ అయిన కాంగ్రెస్ దేశం కోసం ప్రాణాలను అర్పించిందన్నారు. కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పి.జనార్ధన్‌రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిల హయాంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివ ృద్ధి చేశారని, నాడు నగరానికి దూరంగా ఉన్న శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసి నగరంలో కలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన, నిజమైన లబ్దిదారులకు చేరవేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకట్‌రావు, కపిల్‌రాజ్, ఏకాంత్‌గౌడ్, యాదగిరి, కల్పనగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో వివేకానందను గెలిపించాలి



నిజాంపేట్, నవంబర్ 17, ప్రభాతవార్త : డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని శుక్రవారం 13, 14 డివిజన్ పరిధిలో స్థానిక డివిజన్ కార్పోరేటర్లు రాజేశ్వరి బాల వెంగయ్య చౌదరి, ఆవుల పావని జగన్‌యాదవ్‌లతో కలిసి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ 13, 14వ డివిజన్ నారాయణరెడ్డి కాలనీలో కార్పోరేటర్లు రాజేశ్వరి బాల వెంగయ్య చౌదరి, ఆవుల పావని జగన్‌యాదవ్‌లు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఎమ్మెల్యే కెపి వివేకానంద చేసిన అభివృద్ధిని వివరిస్తూ మరింత అభివృద్ధిని కొనసాగించడానికి బిఆర్ఎస్ అభ్యర్థి వివేకానందకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ సునీల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రక్షిత మంచినీటిని అందిస్తున్న ఘనత బిఆర్ఎస్‌దే

**శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి గాంధీ**

**బిఆర్ఎస్ నాయకులతో కలిసి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం**



బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న శేరిలింగంపల్లి అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 17 ప్రభాతవార్త : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రతి ఇంటికి ఉచిత రక్షిత మంచినీటిని అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని, ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న ప్రత్యేక చర్యలతో నేడు గ్రేటర్ హైదరాబాద్‌లో మహిళలు బిందెలు పట్టుకొని తిరిగే పరిస్థితిని నివారించినట్లు తెలిపారు. నేడు శేరిలింగంపల్లిలోని ప్రతి ఇంటికి మంచినీటిని అందిస్తున్నామని, మంచినీటి సరఫరా కోసం కోట్లాది రూపాయలతో నూతన పైప్‌లైన్‌ను చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్‌ప్లాట్స్‌లో గాంధీ సతీమణి శ్యామలాదేవి, కుమారుడు పృధ్వీ గాంధీ, కోడలు భార్గవి, కుమార్తె ప్రణీతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వివేకానందనగర్ డివిజన్‌లో స్థానిక మాజీ కార్పొరేటర్ మాదవరం రంగారవుతో కలిసి కాలనీ వాసుల ఆత్మీయ సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. అనంతరం కొండాపూర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆదిల్ పటేల్ ఆధ్వర్యంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన దాదాపు 200మంది బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకోగా, పార్టీలో చేరిన వారిని అరెకపూడి గాంధీ బిఆర్ఎస్ కండువాలతో ఆహ్వానించారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని చంద్రనాయక్ తండా, సర్వే ఆఫ్ ఇండియా, అయ్యప్ప సొసైటీ, సాయినగర్, అరుణోదయ కాలనీలలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి గాంధీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ నేడు హైదరాబాద్ నగరాన్ని ఐటి రంగంలో అగ్రగామిగా నిలిపి, విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటి శాఖమంత్రి కెటిఆర్‌లకు దక్కుతుందన్నారు. దేశంతో పాటు వివిధ దేశాలకు చెందిన ప్రజలు నేడు నగరంలో స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే కారణం నగర శాంతిభద్రతల పరిరక్షణ అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం హైదరాబాద్ నగర భద్రత కోసం ప్రత్యేక ప్రణాళికతో బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందన్నారు. నేడు నగరంలో ఐటి రంగం ప్రపంచ స్థాయిని చేరుకుందని, దీని కారణంగా లక్షలాది మంది యువతకు కొత్తగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహించిన రాష్ట్ర గవర్నర్ డాక్టర్.తమిళి సై సౌందర రాజన్




బోరబండ సైట్ 2లో అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం చేస్తున్న ఆలయ అధ్యక్షులు

## హరిపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

యూసుఫ్‌గూడ, నవంబర్ 17, ప్రభాతవార్త : బోరబండ సైట్ 2లోని శ్రీ హరిపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం నుంచి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభమయింది. మొదటి రోజు దాతలుగా మురళీ కృష్ణమూర్తి, రామకృష్ణ, సురేష్ గౌడ్, శ్రీనువాస్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం జరిగింది. ఈకార్యక్రమంలో బాలకృష్ణ, కాశీరావు, విజయ్, సత్యనారయణ,తివారి, నాగార్జున,సురేష్, రాజగౌడ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వెంటే మేముంటాము.. సూపర్ మ్యాక్స్ కార్మికులు

పేట్‌బషీరాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త : బిఆర్ఎస్ వెంటే మేముంటాము అంటూ సూపర్ మ్యాక్స్ కార్మికులు ఎమ్మెల్యే కెపి వివేకానందను కలిసి హామి ఇచ్చారు. మంత్రి కెటిఆర్ ప్రకటన పట్ల వారు హర్షం వ్యక్తం చేసి వివేకానందను ఘనంగా సత్కరించారు. కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో శుక్రవారం సూపర మ్యాక్స్ కంపెనీ కార్మికులు ఎమ్మెల్యే కెపి వివేకానందను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, తమకు న్యాయం చేస్తామంటు మంత్రి కెటిఆర్ చేసిన ప్రకటన పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క కార్మికుడికి కూడా అన్యాయం జరగనివ్వమని, ఎందుకంటే సీఎం కెసిఆర్ కార్మికులపక్షపాతి అని అన్నారు. ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత కార్మికులతో ఉండేది బిఆర్ఎస్ పార్టీయే తప్పా కుత్బుల్లాపూర్‌లో ఆధరణలేని బిజెపి, కాంగ్రెస్‌లు కాదన్నారు.



వైట్ లిఫ్టింగ్‌లో సెలెక్ట్ అయి కిజికిస్థాన్‌కి వెళుతున్న తిరుపతి రావుకు ఆర్ధిక సహాయం అందజేస్తున్న పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం నాయకులు

## బిఆర్ఎస్‌కు ఎలా మద్దతిస్తారు..?

### మాల జెఎసిలో భిన్న స్వరాలు



సమావేశంలో మాట్లాడుతున్న చెరుకు రాంచందర్

సైఫాబాద్, నవంబరు 17 ప్రభాతవార్త: రాష్ట్రంలోని లక్షలాది మంది మాలల సమస్యల ను పరిష్కారిస్తామని ప్రకటించి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకే అసెంబ్లీ ఎన్నికల్లో సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఎసి ప్రకటించింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి చైర్మన్ చెరుకు రాంచందర్, ముఖ్య సలహాదారు రావుల అంజయ్య మాట్లాడుతూ భారతరత్న, అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని సిఎం కెసిఆర్ ప్రతిష్టించడం, సచివాలయంకు అంబేద్కర్ పేరును నామకరణ చేయడం గొప్ప హర్షించదగ్గ విషయమన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్నందుకే తమ జెఎసి మద్దతు ప్రకటిస్తున్నదని వివరించారు.

**మద్దతు వ్యతిరేకించిన కొంత మంది జెఎసి నాయకులు..**

ఇదిలా ఉండగా వేదికపై నుంచి రావుల అంజయ్య మాట్లాడుతున్నప్పుడు అనేక మంది జెఎసి నాయకులు బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చే అంశాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తమతో ఏలాంటి సమావేశం నిర్వహించకుండానే ఏకగ్రీవంగా బిఆర్ఎస్‌కు ఎలా మద్దతు ఇస్తారని వారు ప్రశ్నించారు. రాంచందర్, అంజయ్య వారికి ఎంతసేపు సర్ది చెప్పినప్పటికి పట్టించుకోలేదు. ఒకరి మీద మరొకరు అరుచుకోవడం, విమర్శించుకోవడం జరిగింది. వ్యతిరేక వర్గంలో బత్తుల రాంప్రసాద్, ఉత్తం సుమన్ తదితరులు ఉన్నారు

### జాకీ షోరూమ్‌లో అగ్ని ప్రమాదం

చార్మినార్, నవంబరు 17 ప్రభాతవార్త : పాతబస్తీ మదీనా సమీపంలోని జాకీ షోరూమ్‌లో శుక్రవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. లక్షలాది రూపాయలు విలువ చేసే వస్త్రాలు కాలి పోయాయి. చార్మినార్ సిఐ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. మదీనా సమీపంలో జాకీ షోరూమ్ ఉంది. శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మాత్తుగా మంటలు రావటంతో ఫైర్ ఇంజన్లు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశాయి.



ఈ నెల 27న జరిగే 554 బర్త్‌డే ఆఫ్ జగత్‌పేట్ శ్రీగురునానక్ దేవ్‌జీ మహరాజ్ బర్తడే ఆహ్వాన పత్రికను సిఎం క్యాంపు కార్యాలయంలో కెటిఆర్‌కు అందజేస్తున్న సికింద్రాబాద్-హైదరాబాద్ గురుద్వారాల అధ్యక్షులు గురుచరణ్‌సింగ్ బగ్గా, తెలంగాణ గురుద్వార్ సాహెబ్

# ఎల్బీనగర్ అభివృద్ధి కోసమే కష్టపడుతున్నాం : సుధీర్‌రెడ్డి


ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్‌బినగర్, నవంబరు 17 ప్రభాతవార్త :** ఎల్‌బినగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసమే నిరంతరం కష్టపడుతున్నామని ఎల్బీనగర్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ జైన్‌మందిర్ నుంచి స్నేహపురి వరకు శుక్రవారం సుధీర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న సుధీర్‌రెడ్డికి జనం నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్దే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులకు చెప్పుకోటానికి ఏమిలేక ఏదోవిధంగా గెలిచి ఆదాయం పెంచుకోవాలనే ఆశతో ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో తాను అరు సార్లు కరోనా బారిన పడ్డానని, అయినా నియోజకవర్గ ప్రజల క్షేమంకోసం అహర్నిశలు కష్టపడ్డానని చెప్పారు. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసరాలు ఇచ్చామని తెలిపారు. మధుయాష్కీ ఎప్పుడు ఏ నియోజకవర్గంలో తిరిగాడో చెప్పాలని, కనీసం ఏ కాలనీ ఎక్కడ ఉందో కూడా తెలియని నాయకులు అభివృద్ధి చేస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. నియోజకవర్గం మీద అవగాహన లేని వ్యక్తి ఏమి అభివృద్ధి చేస్తాడని, ఎమ్మెల్యే అంటే హోదా కాదు ప్రజల సేవకిచ్చిన అనుమతిగా భావించాలన్నారు. కొత్తగా వచ్చే నాయకులమాయమాటలు నమ్మకుండా ప్రజాసేవలో పాలు పంచుకునే వారికే ఓటేయాలని హితవు పలికారు. మరోసారి నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకొని వెళ్తా అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్‌గౌడ్, చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు మహేష్‌యాదవ్, మహేష్‌రెడ్డి, రాగిరి ఉదయ్‌గౌడ్, యాదగిరి, సాయికుమార్‌గౌడ్, లింగాల నిఖిల్‌గౌడ్, బొగ్గరపు వరుణ్‌చంద్ర, అనిల్, వెంకటేష్ పాల్గొన్నారు.

# మహేశ్వరాన్ని కాంగ్రెస్‌కు కంచుకోట చేసి పూర్వవైభవం తీసుకువస్తా : ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి


మహిళలకు కరచాలనం చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్న కెఎల్‌ఆర్


కెఎల్‌ఆర్ సమక్షంలో చేరిన మీర్‌పేట్ కార్పొరేటర్లు

**సరూర్‌నగర్, ఎల్‌బినగర్, నవంబర్ 17 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గాన్ని కాంగ్రెస్‌కు కంచుకోటగా తయారు చేసి పూర్వవైభవం తెస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. తనపై నమ్మకంతోనే నియోజకవర్గంలోని పలుప్రాంతాలకు చెందిన సా ధనిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్త లు పెద్ద ఎత్తున చేరుతున్నారని ఆయన వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజక వర్గానికి సేవకునిగా వచ్చిన తనను ఆదరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమం, అభివృద్ధి సాధ్యమని సోనియాగాంధీ ప్రకటించిన 6గ్యారంటీ పథకాలు కాంగ్రెస్‌కు శ్రీరామ రక్ష అని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలు అమలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో అందరి మద్దతుతో విజయం సాధించి తీరుతానని ఆయన స్పష్టం చేశారు.

**పార్టీలోకి కొనసాగుతున్న వలసల పరంపర...** లక్ష్మారెడ్డికి మద్దతుగా కాంగ్రెస్‌లో వలసలు కొనసాగుతున్నాయి. మీర్‌పేట్ కార్పొరేటర్లు వేముల నర్సింహ, అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యురాలు వేముల ఎల్లమ్మలు చేరి రెండు రోజులు గడువక ముందే మరో ఇద్దరు కార్పొరేటర్లు, పలువురు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్పొరేటర్లు ఎడ్ల మల్లేష్‌ముదిరాజ్, గజ్జెల రాంచందర్, మాజీ ఎంపిటిసిలు గజ్జెల పార్వతమ్మ, తయ్యబ్ దయానిలు కెఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరికలను కెఎల్‌ఆర్ స్వాగతించి వారికి సముచిత గౌరవాన్ని ఇస్తామన్నారు. అదే విధంగా జిల్లెలగూడలో కార్పొరేటర్ పోరెడ్డి పద్మా భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సమక్షంలో జిల్లెలగూడ అంబేద్కర్‌నగర్‌కు చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు దోమలపల్లి కుమార్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

**లక్ష్మారెడ్డిని గెలిపించాలని ముమ్మర ప్రచారం...** సిపిఐ సరూర్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో భగత్‌సింగ్‌నగర్, ఎన్టీఆర్‌నగర్‌లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, సిపిఐ మహేశ్వరం నియోజకవర్గం కొకన్వీనర్ మారగొని ప్రవీణ్‌కుమార్‌గౌడ్ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

# హైదరాబాద్ మాదిరిగానే మహేశ్వరం అభివృద్ధికి ప్రయత్నించా.. ఆశీర్వదిస్తే చేసి చూపెడుతా : ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి


టికెఆర్‌తో కలిసి ప్రచారం చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి


తల్లి గెలుపు కోసం ప్రార్థనలు చేస్తున్న కార్తీక్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 17 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ప్రాంతాల మాదిరిగానే మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేశాననీ.. ఇంకా చేయాల్సింది ఉందనీ తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజల కలలను సాకారం చేస్తానని నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో మాదిరిగానే ప్రజలకు మౌళిక సదుపాయాలను కల్పించడానికి వందలాది కోట్ల నిధులతో పనులు చేయించాననీ కొన్ని చెరువులను సుందరీకరణ చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే విధంగా చేశామని వివరించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని చూసిన ప్రత్యర్థి పార్టీలు జీర్ణించుకోలేక పోయాయని ఆమె అన్నారు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్‌కే ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంగా విశ్రాంతి తీసుకోకుండా అహరి న్షలు ప్రజల మధ్య ఉండి పని చేసిన తనను ఆదరించి గెలిపించాలని సబితారెడ్డి ప్రజలను కోరారు.

**సబితా ఇంద్రారెడ్డి ని గెలిపించండి: తీగల కృష్ణారెడ్డి**


మహేశ్వరం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సబితా ఇంద్రారెడ్డిని ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ నగర మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి నియోజకవర్గ ఓటర్లను కోరారు. అభ్యర్థితో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమనీ ఈ నేపథ్యంలో అవి కొనసాగాలంటే మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని ఆయన ఆకాంక్షించారు.

**ముస్లిం మైనారిటీలు బిఆర్ఎస్‌కు అండగా ఉండాలి: కార్తీక్‌రెడ్డి**

మహేశ్వరం నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలు బిఆర్ఎస్ పక్షాన నిలవాలని పార్టీ జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి కోరారు. మహేశ్వరంలో రామచంద్రాగూడలో జరిగిన గార్విఉత్సవాలకు హాజరై చద్దర్, పూలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో ముస్లింలసంక్షేమానికి, వారి ప్రాంతాల అభివృద్ధికి, మౌళిక సదుపాయాల కల్పనకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధిక ప్రాధాన్యతనిచ్చారని గుర్తు చేశారు. ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్న సబితారెడ్డికి మద్దతు ఇచ్చి గెలుపుకు సహకరించాలని కార్తీక్‌రెడ్డి కోరారు.

# మల్‌రెడ్డి గెలుపుకోసం నాయకుల ఇంటింటి ప్రచారం


పెద్దఅంబర్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు


కుంట్లూర్‌లో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో చామసంపూర్ణారెడ్డి

**హయత్‌నగర్, నవంబరు 17 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సోదరుడు మల్‌రెడ్డి రాంరెడ్డి గురువారం రాత్రి పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 23వార్డు పరిధిలోని లక్ష్మారెడ్డిపాలెంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ప్రధానంగా ట్రంక్‌లైన్ నిర్మాణం ఆలస్యం కావడంతో మురుగు సమస్యతో ప్రజలు సతమతం అవుతున్నారని తెలిపారు. కాలనీల రోడ్లు దుర్భరంగా ఉన్నాయన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపిస్తే వాటన్నింటినీ పరిష్కరిస్తారని తెలిపారు. స్థానిక కౌన్సిలర్ సిద్ధంకి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... పదిహేనేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేస్తున్న మంచిరెడ్డి పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీకి కేటాయించిన నిధులెన్నో తెలపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల మ్యానిఫెస్టో ద్వారా ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కుంట్లూర్‌లో మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్ జోర్క గీతశ్రీరాములు, నాయకులు చామ విజయశేఖర్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

# న్యాయవాదుల కోసం రక్షణ చట్టం తీసుకొస్తాం : మధుయాష్కీగౌడ్


న్యాయవాదుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కిగౌడ్

**ఎల్‌బినగర్, వనస్థలిపురం, నవంబరు 17 ప్రభాతవార్త:** సమాజ నిర్మాణంలో న్యాయవాదులది కీలకపాత్ర అని న్యాయవాదుల రక్షణకోసం చట్టాన్ని తీసుకువస్తామని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల అడ్వకేట్ ఫ్రెండ్లీ మీట్ కార్యక్రమంలో మధుయాష్కీగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. న్యాయవాదులు వారి సమస్యలను వ్యక్తపరచగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించారని, సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్న న్యాయవాదులకు న్యాయవాద రక్షణ చట్టం తీసుకొస్తాం అన్నారు. జూనియర్ న్యాయవాదులకు 5 ఏళ్ల వరకు రూ.5వేలు అందజేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ వాళ్లు బోగస్ ఓట్లు రిజిస్టర్ చేసారని తెలిసిందని, బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అక్రమాలపై న్యాయవాద సోదరులు ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. నేను ఒకటే నమ్ముతాను సత్యమేవ జయతే, నీతిగా నిజాయితీగా పోరాడుతున్న నావైపు ప్రజలు నిలబడుతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది న్యాయవాదులు మధుయాష్కీకి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్‌లో లక్ష్మారెడ్డి ప్రచారానికి బ్రహ్మరథం


బండారి లక్ష్మారెడ్డికి వీర తిలకం దిద్దుతున్న మహిళలు, స్థానికులు


సమ్మేళన కార్యక్రమంలో రావుల చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ డా. కె.వాసుదేవరెడ్డి

**ఉప్పల్, నాచారం, నవంబర్ 17 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకెళుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని రామంతాపూర్ డివిజన్ పరిధిలోని వాసవినగర్, కామాక్షిపురం, శ్రీనివాసపురం, పాత రామంతాపూర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి సిఎం కెసిఆర్ పథకాలు అందించారని, ప్రజల కోసం కష్టపడే నాయకుడిని గెలిపించాలని కోరారు. చిరు వ్యాపారుల సమస్యలు తెలుసుకుంటూ మిర్చిలు వేస్తూ, బట్టలు కుట్టి, పూరీలు వేసి ఓటు వేయాలని అభ్యర్థించారు. అంతకుముందు రామంతాపూర్ మసీదులో ముస్లిం మత పెద్దలను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రామంతాపూర్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు, పి.శ్రీకాంత్‌గౌడ్. సర్వబాబుయాదవ్, ముత్యాల నరసింహ, తిప్పని సంపత్, కొప్పు నర్సింగ్‌రావు, డి.బాలరాజు, కొండ్రన్‌పల్లి గిరిబాబు, బైగల్ల జంగయ్య, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం...** మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనకార్యక్రమానికి ఉప్పల్ ఎన్నికల ఇంచార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.వాసుదేవరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల బాధలను గుర్తించిన సీఎం కేసీఆర్ తమ సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు చేపట్టారని పేర్కొన్నారు. తమకు కొండంత ధైర్యాన్ని అందించి ఆత్మబంధువుగా నిలిచారని, సీఎం కేసీఆర్‌ను బలపర్చిన ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావనిరెడ్డి, ఎండి.మున్నా, వెంకట్, జగదీష్, యాదగిరి, అంజిమ్, నాగలక్ష్మి, అంకలప్పతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిజెపిని గెలిపిస్తే డబుల్ బెడ్ రూమ్‌లు : బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్


శ్రీరాములుయాదవ్‌కు పూలహారం వేస్తున్న బస్తీవాసులు

**ఎల్‌బినగర్, నవంబరు 17 ప్రభాతవార్త:** బిజెపిని గెలిపిస్తే భగత్‌సింగ్‌నగర్ వాసులకు డబుల్‌బెడ్‌రూమ్స్ ఇస్తామని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ కుమార్తో కలిసి శుక్రవారం అందెల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు బీజేపీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డి వేసిన రోడ్లు, డ్రైనేజీ తప్పా కొత్తగా అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. పేదలకు అందాల్సిన డబుల్‌బెడ్‌రూమ్స్, పెన్షన్లు, రేషన్ కార్డులు 9 ఏళ్లుగా ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఐఎం కోటాలో మంత్రి పదవి పొందిన సబితాఇంద్రారెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉందన్నారు. లోకల్ వ్యక్తిగా మహేశ్వరం నియోజకవర్గంలో సమస్యలు తెలిసిన వ్యక్తిగా ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆరుట్ల సురేష్, మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్‌రాజ్, చక్రాల వెంకటేష్, సిద్దూముదిరాజ్, బి.సురేష్‌ముదిరాజ్, సాతెల్లి నాగరాజు, జైన్‌బాబు, కట్టెల శివ, కార్తీక్, జంగయ్య, సురేష్ ముదిరాజ్, త్రివేణి పాల్గొన్నారు.

**ఆర్కేపురంలో...** మహేశ్వరం అసెంబ్లీ అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఆర్కెపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, నాయకులు రాములుయాదవ్, వెంకట్‌రెడ్డి, సుదర్శన్, కరుణ, షకీరా, రమేష్‌గౌడ్, భవాని, శ్రీవిధ్య, శ్రీశైలం, తులసి, సతీష్ పాల్గొన్నారు.

# సామ రంగారెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం : మొద్దు లచ్చిరెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న సామ రంగారెడ్డి, కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, నవంబర్ 17 ప్రభాతవార్త :** ఎల్బీనగర్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని చైతన్యనగర్, టీచర్స్ కాలనీలలో బి.యన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి నిర్వహించిన ఇంటింటికి తిరిగి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయడం వేయడం ఖాయమని, ప్రజలంతా డబల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురుచూస్తున్నారని ఎన్నికలలో కమలం పువ్వుగుర్తుకు ఓటువేసి అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, బొమ్మ రఘురాంనేత, శంకరయ్యగౌడ్, విష్ణువర్ధన్‌రావు, శరత్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి,పవన్‌రెడ్డి, మహిళానాయకురాలు ఆదిలక్ష్మి, సంతోషి, సౌమ్య, వనజ, జ్యోతి, నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 30న జరిగే ఎన్నికలకు బూత్‌ల వారిగా ఓటరు స్లిప్పుల పంపిణీ


ఓటు గురించి అవగాహన కల్పిస్తున్న బిఎల్‌ఓలు

**తుర్కయంజాల్, నవంబర్ 17 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ పురపాలక సంఘంపరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో, సంబధిత బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్పుల పంపిణీ చేస్తునట్లు మున్సిపాలిటీ కమీషనర్ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కేంద్రాలు కోహెడ 197నుండి 204వరకు, తొర్రూరు 209 నుండి 213వరకు, మునగనూరు 214 నుండి 218 వరకు, బ్రాహ్మణపల్లి 29 నుండి 20 వరకు, ఇంజాపూర్ 221 నుండి 226 వరకు, తుర్కయంజాల్ 227 నుండి 233 వరకు, రాగన్నగూడ 23 నుండి 22 వరకు కమ్మగూడ 243 నుండి 249, వరకు మొత్తం 72 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఈ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓటర్ స్లిప్పులు సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఓలు) ఇంటింటికి తిరిగి పంపిణి చేస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని, బిఎల్‌ఓలను సంప్రదించాలని కోరారు. అదే విధంగా పురపాలక సంఘ పరిధిలో ఓటింగ్ శాతాన్ని పెంచడంకోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని, అదే విధంగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలరాజ్, బిఎల్‌ఓలు నాగమణి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వినియోగంపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఉప్పల్, నవంబర్ 17 ప్రభాతవార్త :** స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు వినియోగం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓ హక్కు అత్యంత కీలకమైందని, యువత చేతిలో ఓటు వజ్రాయుధంగా మారుతుందని కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. హబ్సిగూడలోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో ఓటుహక్కు ప్రాధాన్యంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కుతో కలిగే మేలును వివరించారు. ఓటు వేయకుంటే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. ఓటు హక్కు వినియోగంచుకో. వడం బాధ్యతగా భావించాలి. నిజాయితీగా పనిచేసే నాయకుడికి ఓటు వేయాలి. స్నేహితులందరికి ఇదేవిధంగా చెప్తాను. మన భవిష్యత్తు మనమే నిర్ణయించుకునే అవకాశం ఉంటుంది. అనంతరం ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యువత తమ ఓటుహక్కును వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకున్నపుడే అ వృద్ధి సాధ్యమవుతుందని కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు ప్రాణమైతే ఎన్నికల వ్యవస్థలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఏవో అబ్బాస్ ఇతర అధ్యా పక, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా 45 మందికి నియామక పత్రాలు అందజేత


మెగా జాబ్‌మేళా కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ ఎం.శైలజ

**నేరెడ్‌మెట్, నవంబర్ 17 ప్రభాతవార్త :** నిరుద్యోగులు మెగా జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందవచ్చని నేరెడ్‌మెట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శైలజ పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మ్యాజిక్ బస్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించినట్లు తెలిపారు. ఈ మెగా జాబ్‌మేళాలో టెక్ మహింద్రా, జెన్‌పాక్ట్, బిపిఓసి, హెచ్‌ఆర్‌హెచ్‌నెక్స్ తదితర సంస్థలు పాల్గొన్నాయని తెలిపారు. డిగ్రీ పూర్తైన, ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సుమారు 102 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అందులో 45 మందిని ఎంపిక చేసి వారికి నియామక పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కన్వీనర్ డాక్టర్ జి.ఎన్ జగన్, మ్యాజిక్ బస్సు ఇన్‌చార్జి ఇస్మాయిల్, వైస్ ప్రిన్సిపల్ రాజు, బ్రిజేష్, చంద్రయ్య, రమేష్, స్వప్న, ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న నల్లధనం



యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా..
ఫించన్లు ఇస్తామంటున్నారు
50శాతం ఉన్న బిసిలు ఓట్లేస్తే
కచ్చితంగా అధికారంలోకి బిజెపి
మీట్ ది ప్రెస్‌లో ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** నల్లధనం, అక్రమ సంపాధన ..తెలంగాణ రాజకీయాలను శాసిస్తుందని ..తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని అనుకున్న నిరుద్యోగుల ఆశపై కెసిఆర్ నీళ్లు చల్లారని ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు ఎంపి,డాక్టర్ కె.లక్ష్మణ్ లక్ష్మణ్ అన్నారు. ప్రజలకు అందుబాటులోలేని కెసిఆర్ వంటి సిఎంను దేశంలో ఎక్కడా చూడలేదని మండిపడ్డారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్‌దిప్రెస్ కార్యక్రమంలో లక్ష్మణ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌పై విమర్శలు గుప్పించారు. కొత్త సచి వాలయం నిర్మించి నప్పటికీ ప్రగతిభవన్‌కే కేసిఆర్ పరిమిత మయ్యా రన్నారు. ముఖ్యం గా కమిషన్లకు కక్కుర్తిపడి రాష్ట్ర రాజకీయాలు నడుపుతున్నాడని వి మ ర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుక్ట పేరు మీద నీళ్ల రాలేదు కానీ.. కెసిఆర్ ఇంటికి నిధులు వచ్చాయని ధ్వజ మెత్తారు. కేంద్ర ప్రభు త్వం తెలంగాణకు తొమ్మిదిల లక్షల కోట్లు ఇచ్చిందన్న ఆయన తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష ..నీళ్లు, నిధులు నియామకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో దాదాపు 3లక్షల ఉద్యగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిఏటా డిఎస్సీ వేసేవారని ..కెసిఆర్ సర్కార్ డిఎస్సీ వేడయమే మానేసిందన్నారు. రాష్ట్రంలో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కెసిఆర్ వైఫల్యంతో ప్రభుత్వ బడులు మూతపడుతున్నాయని పేదవాడు చదవువకు దూరం అవుతన్నారని ఆరోపించారు. తెలంగాణకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని 3వందే భారత్ రైళు, జాతీయ రహదారులు మంజూరు చేశారన్నారు. దేశంలోనే ఎక్కువ హైవేలు తెలంగాణలో ఉన్నాయని లక్ష్మణ్ పేర్కొన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేస్తాన్న పార్టీ బిజెపినేని ..52శాతం ఉన్నబిసిలు ఓట్లు వేస్తే బిజెపి కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపికి ఒక్క అవకాశం ఇస్తే..అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎస్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ లీవ్, మెడికలన బిల్లులు, డీఏ మరియు పీఆర్‌సీ బకాయిల బిల్లులు వెంటనే ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయాలని ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశం జరిగింది. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం పీఆర్‌టీయూ టీఎస్ ఒక్కటేనని తెలిపారు. తెలంగాణ తొలి పీఆర్‌సీ 30 శాతం సాధించామని, రెండో పీఆర్‌సీలో కూడా మంచి ఫిట్‌మెంట్ సాధిస్తామని తెలిపారు. కోర్టు అడ్డంకులను తొలగించి త్వరలోనే ఉపాధ్యాయులకు బదలీ మరియు పదోన్నతుల షెడ్యూల్ కొనసాగించడమే కాకుండా సర్వీస్ రూల్స్ కూడా సాధిస్తామని తెలిపారు.

## ఓయులో సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతుల్లో ప్రమాణాల ఉల్లంఘన ఫిర్యాదులపై కమిటీ

15 రోజుల్లో స్పష్టమైన ప్రతిపాదనలను ఇవ్వాలి
ఉత్తర్వులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** వందేళ్లకుపైగా చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వ విద్యాలయంలో సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించడంలో యూనివర్సిటీ అధికారులు ప్రమాణాలు పాటించలేదన్న ఫిర్యాదులపై ప్రభుత్వం స్పందించింది. ప్రమాణాలు పాటించారా? లేదా? అన్న అంశాలపై స్పష్టమైన ప్రతిపాదనలను ఇవ్వాలని పేర్కొంటూ ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తూ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జీవో ఆర్‌టీ నంబర్ 293ని జారీ చేశారు. కమిటీలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్-1తోపాటు జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌ను కమిటీ సభ్యులుగా నియమించారు. కమిటీ 15 రోజుల్లో తమ నివేదికను ఇవ్వాలని.. నివేదికలో స్పష్టమైన ప్రతిపాదనలను ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లుగా ఉన్న వారిని సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించడం కోసం కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్(సీఏఎస్)లో భాగంగా పదోన్నతులు కల్పించారు. అయితే సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించడంలో యూనివర్సిటీ అధికారులు ప్రమాణాలు పాటించలేదని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(ఔటా) ప్రభుత్వానికి గతంలో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును పరిశీలించిన ప్రభుత్వం ఈ నెల 15న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రొఫెసర్ నుంచి సీనియర్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందాలంటే ప్రొఫెసర్‌గా అతను 10 సంవత్సరాల టీచింగ్ అనుభవం ఉండాలి. అలాగే యూజీసీ గుర్తించిన జర్నల్స్‌లో 10 పత్రాలను సమర్పించి ఉండాలి. అలాగే ప్రొఫెసర్‌గా ఉన్న వ్యక్తి తన గైడెన్స్‌లో కనీసం ఇద్దరికి పీహెచ్‌డీలు ఇచ్చి ఉండాలి. వీటిలో యూజీసీ గుర్తించిన జర్నల్స్‌లో ప్రచురితం అయిన వాటిల్లో ప్రచురితం అయిన వాటిని కూడా సక్రమంగా లేవని పేర్కొన్నారని ఔటా తన ఫిర్యాదులో ప్రభుత్వానికి తెలిపింది.

## రాష్ట్రంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రచారంపై స్పష్టత కరవు

కాంగ్రెస్ సభల్లో పాల్గొంటున్న జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తున్నాయి. అందులో భాగంగా సీపీఐకి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం శాసనసభ స్థానం కేటాయించారు. దీంతో కొత్తగూడెంలో సీపీఐతోపాటు కాంగ్రెస్ కలిసి ప్రచారం నిర్వహిస్తున్నాయి. అయితే సీపీఐ రాష్ట్రంలోని 119 స్థానాల్లో కేవలం ఒక స్థానం కేటాయించారు. దీంతో ఇపుడు సీపీఐ జాతీయ నాయకత్వం ఇప్పటి వరకు అక్కడ ఎప్పుడు ప్రచారం నిర్వహిస్తారనేది స్పష్టంగా చెప్పడం లేదు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా కొత్తగూడెంలో జరిగే ప్రచారంలో పాల్గొంటారని చెబుతున్నప్పటికీ.. ఎప్పుడొస్తారనేది ఇంకా స్పష్టత రాలేదు. కానీ సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఉన్న డాక్టర్ కె నారాయణ తాను స్వతంత్రంగానే కాంగ్రెస్ ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. ఆయన ఎక్కడ ప్రచారంలో పాల్గొంటారనేది ప్రణాళిక స్పష్టంగా లేకపోయినప్పటికీ కాంగ్రెస్ నిర్వహించే సభల్లో తనకు అవకాశం ఉన్న మేరకు నారాయణ నేరుగానే పాల్గొంటున్నారు. కొత్తగూడెం ప్రచారంలో సీపీఐ జాతీయ నాయకత్వం పాల్గొంటుందా? లేకపోతే ఒకటే స్థానం కదా రాష్ట్ర పార్టీ చూసుకుంటుందని భావిస్తుందా? అనే సందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. కొత్తగూడెంలో సీపీఐ తరపున పార్టీ రాష్ట్ర కార్యదర్శే పోటీ చేస్తున్నందున ప్రచారానికి సంబంధించి రాష్ట్ర నాయకత్వం పూర్తిస్థాయిలో పాల్గొంటుంది. కానీ జాతీయ నాయకత్వం ఎప్పుడు పాల్గొంటుందనేదానిపై త్వరలోనే స్పష్టత వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# మండే పదార్థాల రవాణా నిరోధంపై విస్తృత అవగాహన

● రైల్వే ప్రాంగణంలో తనిఖీలు చేపట్టిన దక్షిణ మధ్యరైల్వే

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 17, ప్రభాతవార్త:** మండే స్వభావం గల వస్తువులను రైల్వే ప్రాంగణంలో రవాణా చేయకుండా ఉండేందుకు దక్షిణ మధ్యరైల్వే అధికారులు అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. రైలు వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు దీపావళీ సిజన్‌కు ముందు నుంచే ఈ చర్యలను చేపట్టారు. దీనితో పాటు రైల్వే అక్టోబర్ నుంచి నెల రోజుల పాటు ఇంటెన్సివ్ డ్రైవ్‌ను నిర్వహించి ప్రయాణికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉల్లంఘించిన వారికి జరిమానా విధించేందుకు స్టేషన్‌లో రైల్వే అధికారులు తనిఖీలు నిర్వహించారు.

రైల్వే చట్టం 1989లోని సెక్షన్ 67,164,165 ప్రకారం రైల్వే ప్రాంగణంలో,రైల్వే ప్రయాణంలో మండే,పేలుడు వస్తువులను తీసుకెళ్లడం శిక్షార్హమైన నేరంగా దీని రవాణా ద్వార కలిగే ఏదైనా నష్టం గాయం లేదా నాష్టానికి భాధ్యత వహించడమే కాకుండా రూ.1000 వేల జరిమాన లేదా మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండు ఉండే కూడా ఉండే శిక్షార్హమైన నేరంగా రైల్వే పరిగణిస్తుంది.



సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేస్తున్న రైల్వే పోలీసులు

రైలు వినియోగ దారులు రైల్వే ప్రాంగణంలో లేదా రైలు కంపార్ట్‌మెంట్లలో, ప్రయాణ సమయంలో సామున్లు,పార్శిల్లు, టపాసులు, టపాసుల కోసం వాడే పదార్థాలు, గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డిజిల్, కిరోసిన్, స్టవ్‌లు,లాంతర్లు, పేలుడు రసాయాన పొడర్, యాసిడ్‌తో పాటు ఇతర ఏ పేలుడు మండే స్వభావం గల వస్తువులను తీసుకెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు వివిధ రైల్వే స్టేషన్లలో 1540 తనిఖీలు, వివిద రైళ్లలో 1028 తనిఖీలు, యార్డులు, వాషింగ్ లైన్లలో 186 తనిఖీలు నిర్వహించారు. టపాసులు మండే వస్తువులను తీసుకెళ్లుతూ ఉల్లంఘించిన వారిపై 7 కేసులు నమోదు చేశారు. దీంతోపాటు రైల్వే ప్రాంగణంలో ధూమపానం చేసే వారిపై 219 కేసులు నమోదు చేశారు.



## మంత్రి హారీశ్‌రావు సమక్షంలో కారెక్కిన కత్తి కార్తీక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** బిగ్ బాస్ షోతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ రేడియో,జాకీ,యాంకర్ కత్తి కార్తీక బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కత్తి కార్తీక మంత్రి హారీశ్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. హారీశ్‌రావు ఆమెకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కత్తి కార్తీక గతంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. అంతకు ముందు ఆమె ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున దుబ్బాక ఉప ఎన్నికల్లోనూ పోటీ చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవలే కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన కత్తి కార్తీక తాజాగా గులాబీ దళంలో చేరారు. గజ్వేల్,దుబ్బాక నియోజక వర్గాల్లో రోడ్ షోలు నిర్వహించాలని మంత్రి హారీశ్‌రావు ఆమెకు సూచించారు.

## వ్యవసాయ, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పంటలను రక్షించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మరియు ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో వ్యవహారించి పంటలను రక్షించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రెండు శాఖలు సమన్వయంతో అంచనా వేసి నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరిపంట కోత దశలో నీరులేక ఎండిపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతుందన్నారు. పత్తి, మొక్కజొన్న పంటలకు క్రిమికీటకాలు సోకడంతో లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లుతోందన్నారు. వర్షాభావం వల్ల వరినాట్లతోపాటు ఇతర మెట్టపంటలు ఆలస్యంగా వేయడంతో మరో 15 రోజుల్లో చేతికి వస్తుందని.. ఈ దశలో వరికిపాలు పట్టే దశలో నీళ్ల లేకపోవడంతో కంకులు తాలుగా మారుతాయని తమ్మినేని ఆందోళన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంటల గణాంకాలను సేకరించి జరిగిన నష్టానికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్దఎత్తున కుంభకోణం

తుగ్లక్ డిజైన్‌తో నిర్మించారు.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు
తెలంగాణ ఇంజనీర్స్ ఫోరమ్ కన్వీనర్ దొంతుల



మాట్లాడుతున్న సుబ్బారావు. చిత్రంలో లక్ష్మీనారాయణ, పాశం యాదగిరి, మామిడి సోమయ్య తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టు-మేటిగడ్డపై బ్యారేజ్‌పై చేసిన ప్రకటనలు తప్పుల తడకని ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలతో పూర్తి అయ్యే ప్రాజెక్టుకు రీడిజైన్ పేరుతో లక్షా 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలంగాణ ఇంజినీర్స్ ఫోరమ్ కన్వీనర్ దొంతుల లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఈ తుగ్లక్ డిజైన్‌తో నిర్మించి లక్ష కోట్ల ప్రజా ధనం వృదా చేశారని, ఆ ధనం సిఎం కెసిఆర్ ఫాంహౌస్‌కు వెళ్లిందని ధ్వజమెత్తారు. తెలంగాణ సమాఖ్య, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'కుంగిన మేడిగడ్డ బ్యారేజ్' కుంభకోణంపై జరిగిన చర్చా గోష్ఠిలో లక్ష్మీనారాయణ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 4 సంవత్సరాల పాటు కాలం వృదా చేశారని, 4 గేట్లు కుంగిపోయాయని, తిరిగి పునర్‌నిర్మాణం చేయడం సాధ్యం కాదన్నారు. అప్పులు చేసి నిర్మాణం చేసిన ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం గ్లోబెల్ ప్రచారం చేసుకుంటున్నదని, వాస్తవాలు చెపితే తనకు అవగాహన లేదని నిశితంగా విమర్శించారని, కెసిఆర్, హరీశ్‌రావు ఎన్నికల్లో ఈ ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తెలంగాణను తోడేళ్ళువలే దోచుకుంటున్నారని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. ఆఫీస్‌బాయిగా పనిచేసిన హరీష్‌రావు నేడు వేల కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని, ల్యాండ్ మాఫియా వారేనని, ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు డిజైన్ కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదని, రాష్ట్ర ప్రభుత్వమే సమకూర్చుకుందని, అందువల్లనే ఈ ప్రాజక్టు పరిశీలనకు కేంద్ర బృందం రాలేదన్నారు. వీటి అన్నింటిపైన కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. ప్రముఖ న్యాయవాది నిరూప్‌రెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయవాదులను సైతం మేడిగడ్డ బ్యారేజ్‌ని చూడనీయకుండా అడ్డుకున్నారని, ఇక్కడ ప్రజాస్వామ్యం లేదని ఆరోపించారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రజాస్వామ్యాని న కాపాడాలని మేధావులకు విజ్ఞప్తి చేశారు. పాశం యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రం అవినీతి మయం అయ్యిందని, కాంట్రాక్టులన్ని ఆంధ్రావాళ్ళకే కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. మీడియా అంటే ప్రశ్నించే గోంతుని, కొంత మంది జర్నలిస్టులు మీడియా పరువు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ఇద్దరు ఆర్టిజన్ ఉద్యోగులు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), నవంబరు 17, ప్రభాతవార్త :** ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటుకోసం బాధితులు నుండి 50వేలు లంచం తీసుకుంటూ ఇద్దరూ ఆర్టిజన్ ఉద్యోగులు ఏసీబీ వలలో చిక్కారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్‌బి కాలనీలో గల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఆర్టిజన్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న కోటిరెడ్డి, నాగరాజులు స్థానికంగా ఉండే ఓ వ్యక్తి ట్రాన్స్‌ఫ్రర్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో ఏడీఈ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు 50 వేల రూపాయలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించగా శుక్రవారం ఏసీ అధికారులు డ్రాప్ చేసి ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. ప్రస్తుతం ఎడిఇ కార్యాలయంలోనే విచారణ కొనసాగుతుంది.

## తెలంగాణ బయోగ్రఫీ విడుదల చేసిన రేవంత్

**హైదరాబాద్, నవంబరు 17,ప్రభాతవార్త:** తెలంగాణ ఆత్మఘోష, పదేండ్ల వేదన, రైతు, యువత, మహిళ మనోభావాలను ప్రతిబిం బిస్తూ తీసిన డాక్యుమెంటరీ-ఎ తెలంగాణ బయోగ్రఫీ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డాక్యుమెంటరీని విడుదల చేశారు. ఇది కేవలం తనకో, కాంగ్రెస్ పార్టీకో సంబంధించినది కాదని ప్రతీ తెలంగాణ బిడ్డచూడాల్సిన ఆత్మకథ అని రేవంత్ చెప్పారు. అందుకే ఏ తెలంగాణ బయోగ్రఫీ అని పేరు పట్టారని ప్రశంసించారు. తెలంగాణ మీద అక్కరతో ప్రజల ఆదేవన చూసి ఈ డాక్యుమెంటరీ నిర్మించినట్లు నిర్మాతలు విహాన్‌రెడ్డి చిలుక అయాన్ష్ బొంగునూరి కిషోర్ రెడ్డి తెలిపారు. విన్స్‌ప్పైర్ స్టాటజీస్ కాన్సెప్ట్ మరియు క్రియేటీవ్ బృందం ఈ డాక్యుమెంటరీని చిత్రీకరించారు.

## తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎండిపై సస్పెన్షన్ వేటు

● ఓఎస్డీ సత్యనారాయణపై కూడా..
● కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి బోయినపల్లి మనోహర్ రావును కేంద్ర ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది. ఇటీవల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెంట తిరుమలకు వెళ్లారని ఆయనపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కోడ్ అమల్లో ఉండగా, ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ పాటించాల్సిన అవసరం లేదనీ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈసీ హెచ్చరించింది. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపిన అనంతరం కేంద్ర ఎన్నికల సంఘానికి సీఈవో వికాస్ రాజ్ నివేదిక పంపారు. ఈ నివేదిక ఆధారంగా మనోహర్‌పై కేంద్ర ఎన్నికల సంఘం వేటు వేసింది. అలాగే, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఓఎస్డీ వై.సత్యనారాయణపై కూడా కేంద్ర ఎన్నికల సంఘం వేటు వేసింది. వీరిద్దరూ అక్టోబర్ 15, 16 తేదీల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెంట ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి తిరుమలకు వెళ్లిన కారణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు సీఈసీ వెల్లడించింది.

## ఉద్యోగం పోయిందని కుటుంబసభ్యుల ఆత్మహత్య

**హైదరాబాద్ (సికిందరాబాద్), నవంబరు 17, ప్రభాతవార్త:** పార్సిగుట్ట గంగపుత్ర కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. ముందుగా నాలుగేళ్ల కుమార్తెకు ఉరివేసిన అనంతరం భార్యభర్తలు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. కర్నూలు జిల్లా లక్ష్మీపురం గ్రామానికి చెందిన కొప్పుల సాయికృష్ణ, చిత్రకళ భార్యభర్తలు. వీరికి నాలుగు సంవత్సరాల కుమార్తె తేజస్వినిలు పార్సిగుట్ట సమీపంలోని గంగపుత్ర కాలనీలో నివాసం ఉండే వారు. చిత్రకళ బిర్లా ప్లానిటోరియంలో పనిచేసేది. కొన్ని రోజుల కిందట ఉద్యోగం పోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. గురువారం రాత్రి కుమార్తెకు ఉరివేసిన అనంతరం భార్యభర్తలు ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. ఉద్యోగ విషయంలో తమకు అన్యాయం జరిగిందని ఇంటిగోడపై సూసైడ్ నోట్ రాశారు. కేసు నమోదు చేసుకొని వారాసిగూడ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.



ఆత్మహత్య చేసుకున్న కుటుంబసభ్యులు (ఫైల్)

# తెలుగు సాహిత్య సంపద అన్య భాషల్లోకి అనువదించాలి

● మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 17, ప్రభాతవార్త:** తెలుగు భాషలో ఎంతో సాహితీ సంపద ఉందని, అన్య భాషలలోకి అనువాదం కావాలని, ఇందువల్ల మన సాహితీవేత్తల ప్రతిభ విస్తృతంగా పరిచయం అవుతుందని మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహిత్య జీవితం ఇతర భాషల వారికి పరిచయం కావాలని అభిప్రాయపడ్డారు. శుక్రవారం త్యాగరాయ గానసభ నిర్వహణలో తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షురాలు, రచయిత్రి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి తమ తండ్రి ఆచార్య కొలకలూరి ఇనాక్ జీవితచరిత్ర గ్రంథం 'నాన్న' ఆచార్య కొలకలూరి ఇనాక్ జీవిత చరిత్ర' తెలుగు గ్రంథం పారనంది నిర్మల హిందీ భాషలో అనువదించిన గ్రంథావిష్కరణ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన జూబ్లిహిల్స్‌లోని వెంకయ్యనాయుడు నివాసంలో జరిగింది. ముఖ్యఅతిథిగా వెంకయ్య నాయుడు గ్రంథావిష్కరించి ప్రసంగించారు. తండ్రి జీవిత కథను కుమార్తె రాయడం అరుదన్నారు. ఎట్టి అవాస్తవాలు లేకుండా సాధికారికంగా రాయగలశక్తి వారికే ఉంటుందని, ఇనాక్ విభిన్న ప్రక్రియలలో రచనలు చేసిన సాహితీ పండితులనీ, అంతేకాక ఉత్తమ పాలనా దక్షుడను అభినందించారు.ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ ఉన్నత పదవి నిర్వహించి ఆ పదవికే వన్నె తెచ్చిన వెంకయ్యనాయుడు మానవీయ విలువలు కలిగిన వారిని ఆత్మీయత ఆయన వేషభాషల్లో వుట్టి పడుతుందని కొనియాడారు. కళావిఎస్. జనార్దనమూర్తి మాట్లాడుతూ త్యాగరాయ గానసభలో జరిగబోయే త్యాగరాజుస్వామి ఆరాధన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని వెంకయ్యనాయుడును ఆహ్వానించారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ ఇనాక్ సాహిత్యం ఎంతో గొప్పదని, ఆయన సాహిత్యం అందరికి ఎన్‌సైక్లోపీడియా వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు పబ్బా వైకుంఠం, ఇనాక్ కుమార్తె కొలకలూరి శ్రీకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, చిత్రంలో ఆచార్య కొలకలూరి ఇనాక్, కళావిఎస్. జనార్దనమూర్తి తదితరులు

# టైటిల్ పోరులో యుద్ధ విమానాల విన్యాసం

## భారత్, ఆస్ట్రేలియా ప్రధానులు హాజరు

## కన్నుల పండువలా ప్రపంచ కప్ ఫైనల్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** భారత్ ఆతిథ్యంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచ కప్ సంగ్రామం తుది అంకానికి చేరింది. ఈ మెగా టోర్నీలో ఇక ఒకే ఒక్క మ్యాచ్ మిగిలి ఉండగా, టైటిల్ పోరులో భారత్, ఆస్ట్రేలియా జట్టు అమీతుమీ తేల్చుకోనున్నాయి.

ఈ ఫైనల్ పోరుకు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) ప్రపంచం మొత్తం గుర్తుండి పోయేలా భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా భారత వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలతో విన్యాసాలు నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి రిహార్సల్స్ కూడా ప్రారంభమయ్యాయి. ఫైనల్ మ్యాచ్ ప్రారంభం కావడానికి పది నిముషాల ముందు భారత వాయు సేనకు చెందిన సూర్య కిరణ్ ఏరోబాటిక్ బృందం విన్యాసాలు చేయబోతోంది. ఈ విన్యాసాల్లో మొత్తం 9 యుద్ధ విమానాలు పాల్గొననున్నాయి. ఈ మేరకు గుజరాత్‌కు చెందిన డిఫెన్స్ ప్రో ఒక ప్రకటన చేసింది. ఇప్పటికే ఆ దిశగా యుద్ధ విమానాలతో విన్యాసాల రిహార్సల్స్‌కు సంబంధించి జరుగుతున్నాయి.

మోదీ స్టేడియం పై యుద్ధ విమానాలు చక్కర్లు కొడుతున్నాయి. మరోపక్క భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఇద్దరు ప్రధానులు హాజరు కానున్నారు. వీరిలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒకరు కాగా, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ ఈ మ్యాచ్‌ను చూసేందుకు వస్తున్నారు. దీంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి పెరిగింది.

# వరల్డ్ కప్ ఫైనే గురి




## విశ్వకప్ విజేత కోసం పట్టుదలతో రోహిత్ సేన

## ఆసీస్‌పై కసి తీర్చుకునేందుకు భారత్ సన్నద్ధం

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ ట్రోఫీని దక్కించుకోవడంపైనే రోహిత్ సేన గురిపెట్టింది. తన చిరకాల శత్రువు ఆస్ట్రేలియాపై కసి తీర్చుకుని విశ్వకప్ విజేతగా నిలవాలనే పట్టుదలతో ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. గతంలో వివిధ సందర్భాల్లో ఆసిస్ చేతిలో పరాభవం చవి చూసిన భారత్ జట్టు ఈ సారి అటువంటి సంఘటన పునరావృతం కాకుండా వ్యూహాత్మకంగా దెబ్బతీసేందుకు సన్నద్ధం అవుతోంది. రెండు సార్లు ప్రపంచ కప్, ఒకసారి డబ్ల్యుటీసీ 2021-23 టోర్నీలో భారత్‌ను నాకౌట్ మ్యాచ్‌ల్లో దెబ్బకొట్టిన ఆస్ట్రేలియాపై రివెంజ్ తీర్చుకోవాలన్న కసితో రోహిత్ సారధ్యంలోని జట్టు ఉంది. ఈ సారి ఎలాగైనా ఫైనల్‌లో ఆసిస్‌ను మట్టికరిపించి ముచ్చటగా మూడో సారి ప్రపంచ కప్‌ను ముద్దాడాలని రోహిత్ సేన భావిస్తోంది. మరోపక్క ఇరు జట్ల మధ్య ఫైనల్ పోటీ తీవ్ర ఉత్కంఠతను రేకెత్తిస్తోంది. రోహిత్ జట్టు వరల్డ్ కప్‌ను సాధించాలని యావత్ భారత్ మొత్తం ఆకాంక్షిస్తూ ఆ క్షణాల కోసం ఎదురుచూస్తోంది. కాగా వరల్డ్ కప్ ట్రోఫీ-2023 టోర్నీలో ఇక ఒకే ఒక్క మ్యాచ్ మిగిలి ఉంది. టైటిల్ పోరులో భారత్, ఆస్ట్రేలియా జట్లు ఈ నెల 19వ తేదీ ఆదివారం అహ్మదాబాద్ వేదికగా అమీతుమీ తేల్చుకోనున్నాయి. విశ్వకప్ విజేతగా నిలిచేందుకు ఇరు జట్లు ఢీ అంటే ఢీ అనేలా తలపడనున్నాయి. ఆతిథ్య భారత్ ఫైనల్‌కు చేరడం ఇది నాలుగోసారి. ఆస్ట్రేలియాకు ఇది ఎనిమిదో ఫైనల్ కానుంది. కాగా వరల్డ్ కప్ విషయంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య గతంలో పలు మార్లు గట్టి పోటీ జరిగింది. ఇరు జట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఈవెంట్ నాకౌట్ మ్యాచ్‌ల్లో 7 సార్లు తలపడగా భారత్‌దే పై చేయి అయింది. కానీ ఆసిస్ నమోదు చేసిన మూడు విజయాల్లో భారత్ క్రికెట్ అభిమానులు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించిన ఈవెంట్ నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్, ఆస్ట్రేలియా ఫలితాలను పరిశీలిస్తే 1998 ఛాంపియన్స్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌లో భారత్ విజేతగా నిలిచింది. అలాగే 2000 ఛాంపియన్స్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌లోనూ భారత్‌దే విజయం. అయితే 2003 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా గెలుపొందింది. 2007లో జరిగిన టీ-20 సెమీ ఫైనల్‌లో, 2011 ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్‌లోనూ రెండు మ్యాచ్‌లోనూ భారత్ విజేతగా నిలిచింది. కానీ 2015 ప్రపంచ కప్ సెమీ ఫైనల్, 2023 డబ్ల్యూటీసీ ఫైనల్‌లో మాత్రం ఆస్ట్రేలియా విజయం సాధించింది.

ఇక 2003 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. అప్పుడు ఆసిస్ కెప్టెన్‌గా రికీ పాంటింగ్ ఉండగా, భారత్ జట్టుకు సౌరభ్ గంగూలీ నాయకత్వం వహించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసిస్ భారత్ ముంగిట 360 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. అయితే భారత్ 39.2 ఓవర్లలో 234 పరుగులకు ఆలౌట్ అయి, రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అదేవిధంగా 2015 ప్రపంచ కప్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా నిలిచిన భారత్ క్వార్టర్స్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించి సెమీస్‌కు దూసుకెళ్లింది. అయితే ఆ సెమీస్‌లో ఆస్ట్రేలియాతో తలపడిన భారత్ అన్యూహంగా పరాజయం పాలై ఇంటిబాట పట్టింది. ఆ మ్యాచ్‌లో 329 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 233 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో ట్రోఫీ ఆసిస్‌కు దక్కింది. ఇక 2021-23 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లోనూ భారత ప్రత్యర్థిగా మళ్లీ ఆస్ట్రేలియా పోటీలోకి దిగింది. ఈ మ్యాచ్‌లోనూ ఆసిస్ చేతిలో భారత్‌కు పరాభవం తప్పలేదు.

తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా రెండు ఇన్నింగ్స్‌లో వరుసగా 469, 270-8 నమోదు చేసింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 296 పరుగులకు ఆలౌట్ అయిన భారత్ 444 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. దీన్ని అధిగమించడంలో విఫలమైన భారత్ 234 పరుగులకే పరిమితమైంది. దీంతో 203 పరుగుల తేడాతో నెగ్గిన ఆస్ట్రేలియా టెస్ట్ ఛాంపియన్ షిప్‌ను ఎగరేసుకుపోయింది. ఇప్పుడా పరిస్థితి రాకుండా ఎలాగైనా వరల్డ్ ట్రోఫీని దక్కించుకోవాలనే పట్టుదలతో భారత్ సేన సర్వశక్తులనూ ఒడ్డేందుకు సిద్ధమవుతోంది.

# 30 న కోర్టులకు సాధారణ సెలవు

## డిసెంబర్ 16(శనివారం) పనిదినం

## హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 30 న హైకోర్టుతో పాటు కింది కోర్టులకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే సందర్భంగా డిసెంబర్ 16 శనివారాన్ని పనిదినంగా ప్రకటించారు. తెలంగాణ, హైకోర్టు న్యాయసేవాసంస్థలకు కూడా ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.



వరంగల్ పర్యటనలో ఓ టీ స్టాల్ వద్ద ఆగి టీ సేవిస్తున్న రాహుల్‌గాంధీ

# ఇది కాంగ్రెస్ సునామీ

≫ ప్రత్యేక కాన్వాయ్‌లో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహిస్తున్న రోడ్ షో వేదికకు చేరుకున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన వేదికపై వేలాదిగా హాజరైన ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను గద్దె దించే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం జై కాంగ్రెస్ నినాదాలతో చేతి గుర్తు కార్యకర్తలు చేస్తున్న ప్రచారంతో పెను తుఫాను రాబోతుందని, కాంగ్రెస్ తుఫాన్ కెసిఆర్, ఆయన పార్టీ కొట్టుకుపోవడం ఖాయమని రాహుల్ గాంధీ జోస్యం చెప్పారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే తరుణం ఇదే అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంతో తనకున్న సంబంధం రాజకీయ సంబంధం కాదని రక్త సంబంధం అని రాహుల్ గాంధీ నోట ప్రసంగం మొదలు కాగానే జై కాంగ్రెస్ అనే నినాదాలు మిన్నంటాయి. తానే కాదు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీలతో విడదీయరాని బంధం తెలంగాణాది అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ ఒక్కటే కాదని రాష్ట్రంలోని యువశక్తి త్యాగంతో తెలంగాణ ఏర్పడిందని ఆయన అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా దోపిడికి గురైందని ఆవేధన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏం చేసిందని ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి కాంగ్రెస్‌ను ప్రశ్నిస్తున్నారని అందుకు సరైన సమాధానాలు మా దగ్గర ఉన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాఠాలు నేర్చుకున్న బడి కట్టించినది కాంగ్రెస్సే అని నేడు తెలంగాణలో కెసిఆర్ నడుస్తున్న రోడ్లు నిర్మించినది కూడా కాంగ్రెస్సే అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు భిన్నంగా నూతన రాష్ట్రంలో ఏర్పడ్డ కెసిఆర్ ప్రభుత్వం ఆర్థిక మూలాలు అధికంగా ఉన్న మంత్రిత్వ శాఖలన్ని తమ కుటుంబ గుప్పిట్లోనే పెట్టుకుని తెలంగాణను అందినకాడికి దోచుకున్నాడని రాహుల్ గాంధీ ఆరోపించారు. తెలంగాణ ప్రజలు ప్రజల తెలంగాణ కోసం కళలు కంటే ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబ తెలంగాణ కల మాత్రమే గన్నారని ఆయన ఎద్దేవ చేశారు. ప్రతి పనిలోనూ ముఖ్యమంత్రి కెసిఆర్ తనదైన శైలిలో అవినీతితో అక్రమ సంపాదనకు మార్గాలు వేసుకున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తాను స్వయంగా పరిశీలించానని ఈ ప్రాజెకుట పేరుతో అక్షరాల రూ.లక్ష కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం లూటీ చేసిందని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఈ దోపిడిపై యావత్ తెలంగాణ ఇప్పటికే మేలుకుందని తాను భావిస్తున్నానన్నారు. ఏఏ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తాను ప్రమాణస్వీకారానికి ముందే ప్రజా ధనం వినియోగంలో స్పష్టమైన దిశానిర్ధేశం చేస్తానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో దోచుకున్న లక్షల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ప్రజల ఖాతాల్లోకి మళ్లించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ధరణి పేరుతో భూముల కంప్యూటరీకరణ అనే బూచీ చూపి రాష్ట్రంలోని వేలాది ఎకరాల భూములను కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు కూడబెట్టుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. నరేంద్ర మోడీ, కెసిఆర్‌లది అన్నదమ్ముల బంధంగా పేర్కొన్న రాహుల్ ఈ ఇద్దరి పాలన ఒకరి దోపిడికి మరొకరు మద్దతుగా ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. ధరణి ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20లక్షల మంది రైతులు భూ యాజమాన్యం హక్కులు కోల్పోయి దారుణమైన స్థితిలోకి నెట్టవేయబడ్డారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన వస్తే తెలంగాణ రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా ఏ మహిళ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన ఉచిత రవాణకు మార్గదర్శకాలు విడుదల అవుతాయన్నారు. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో తాము ఇచ్చిన ఈ హామీ నెరవేర్చి చూపామన్నారు.

# హత్య కేసులో ఇరుక్కున్న కేరళ నర్సు

## మరణ శిక్ష విధించిన కోర్టు.. రద్దు చేయాలన్న అభ్యర్థనకు తిరస్కృతి

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త :** ఉపాధి కోసం వేల మైళ్లు దాటి యెమెన్ దేశానికి వెళ్లిన కేరళ నర్సు నిమిష ప్రియ అక్కడే తనువు చాలించే విషాదకర పరిస్థితులు తలెత్తాయి. అనుకోకుండా జరిగిన ఘటన కారణంగా తనకు పడిన మరణ శిక్షను రద్దు చేయాలంటూ ఆమె చేసిన అభ్యర్థనను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో ఆమె మరణశిక్ష అమలు తప్పేలా కనిపించడం లేదు. మరోవైపు, ఆమె తల్లి తన కుమార్తెను కాపాడుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. కేరళకు చెందిన నర్సు నిమిష ప్రియ కుటుంబం కొన్నేళ్ల క్రితం ఉపాధి నిమిత్తం యెమెన్‌కు వెళ్లింది. 2014లో ఆమె భర్త, కుమార్తె స్వదేశమైన భారత్‌కు తిరిగి రాగా, ఆమె మాత్రం ఉద్యోగరీత్యా అక్కడే స్థిరపడింది. 2015లో యెమెన్ దేశస్తుడైన తలాల్ మహ్దీ సాయంతో అక్కడే ఓ క్లినిక్‌ను ప్రారంభించింది. అయితే, కొద్ది రోజులకే వీరి మధ్య విభేదాలు ఏర్పడటంతో ప్రియ పాస్‌పోర్టును మహ్దీ బలవంతంగా లాగేసుకున్నాడు. దీంతో పాటు ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించడం ప్రారంభించారు. అతడి నుంచి ఎలాగైనా పాస్‌పోర్టును తీసుకుని స్వదేశానికి రావాలనుకున్న ప్రియ 2017 జూలైలో మహ్దీకి మత్తు ఇంజక్షన్ ఇచ్చింది. అయితే, అది కాస్తా ఓవర్‌డోస్ అవడంతో మహ్దీ అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయాడు. మహ్దీ మృతి చెందడంతో భయాందోళనకు గురైన ప్రియ మరో వ్యక్తితో కలసి మృతదేహాన్ని మాయం చేసింది. ఘటన జరిగిన తరువాత నాలుగు రోజులకు వారి నేరం బయట పడటంతో పోలీసులు ఇద్దరినీ అరెస్టు చేశారు. ఈ కేసులో విచారణ జరిపిన యెమెన్ కోర్టు ప్రియకు మరణశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. కుమార్తె మరణశిక్ష విషయం తెలియగానే ఆమె తల్లి యెమెన్ వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, యెమెన్‌లో అంతర్యుద్ధం కారణంగా ఆ దేశానికి రాకపోకలపై భారత్ నిషేధం విధించింది. దీంతో అక్కడికి వెళ్లేందుకు తనను అనుమతించాలని ఆమె దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన కుమార్తెను విడిపించుకునేందుకు అభ్యర్థించింది. మరోవైపు, మరణశిక్షపై ప్రియ దాఖలు చేసిన అప్పీల్‌ను ఈనెల 13న యెమెన్ సుప్రీం కోర్టు తిరస్కరించినట్లు కేంద్ర తపఫు న్యాయవాది విచారణ సందర్భంగా కోర్టుకు తెలిపారు. దీంతో ప్రియ తల్లిని యెమెన్ పంపించే అంశంపై వారం రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని దిల్లీ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

# కాంగ్రెస్ గెలిస్తే 'ధరణి' బంగాళాఖాతానికే

## ఎవరో చెప్పిన అబద్ధాలు నమ్మి ఓటు వేయొద్దు

## గెలిచేది బిఆర్ఎస్ ప్రభుత్వమే : సిఎం కెసిఆర్

**పరకాల- ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తారని, విచక్షణతో ఓటు వేసి సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. హన్మకొండ జిల్లా పరకాలలో శుక్రవారం సాయంత్రం బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి మద్దతుగా కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసిఆర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకు సాగిందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనట్లుగా రైతుల కోసం రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చుకున్నాం. రైతు చనిపోతే రైతు బీమా క్రింద రూ.5లక్షలను వారం రోజుల్లోనే చెల్లింపు చేస్తున్నాం. ధరణితోనే రైతు బంధు సొమ్ము రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని చెప్పారు. ధరణితో రైతులకే యాజమాన్య హోదా ఇచ్చాం. అలాంటిది ధరణిని తీసేయాలని, కొందరు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారన్నారు. ధరణి తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యమే వస్తుంది అని కేసిఆర్ పేర్కొన్నారు. రైతుబంధు దుబారానా? ధరణి తీసేస్తే రైతుబంధు డబ్బులు బ్యాంకు ఖాతాల్లోకి ఎలా వేస్తారని కాంగ్రెస్ గెలిస్తే రైతులకు మూడు గంటల కరెంటుతో సరిపెడుతున్నారు.

**విచక్షణ జ్ఞానంతో ఓటు వేయాలి..**

ఎన్నికల్లో విచక్షణ జ్ఞానంతో ఓటు వేయాలి. లేదంటే ఐదేండ్లు బాధపడాల్సి వస్తుందని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. సరైన పార్టీకి ఓటు వేస్తేనే సరైన భవిష్యత్ ఉటుందని స్పష్టం చేశారు. ఎన్నికలు రాగానే అగమాగం అవుతున్నారు. అబద్దాలు చెప్పుడు, నిందలు వేయడం సహజమైంది. ప్రజాస్వామ్య ప్రక్రియకు రావాల్సిన పరిణితి మన దేశంలో రావడం లేదు. ఏ దేశంలో అయితే ప్రజాస్వామ్య పరిణితి వచ్చిందో ఆ దేశాలు బాగా పురోగతి చెంది ముందుకు పోతున్నాయన్నారు. బిఆర్ఎస్ తరుపున ధర్మారెడ్డి ఉన్నారు. వేరే పార్టీలో కూడా ఎవరో ఒకరు ఉంటారు. 30న ఓట్లు వేస్తారు. 3న లెక్క అయిపోతాయి. ఎవరో ఒకరు గెలుస్తారు. అది తప్పదు అని కేసిఆర్ అన్నారు. కానీ మీ బిడ్డగా తెలంగాణ తెచ్చిన నాయకుడిగా, బాధ్యత ఉంది. కాబట్టి చెబుతున్నా... ఏందంటే.. ఎన్నికల్లో ఒక వ్యక్తి నిలబడుతారు. మంచి, చెడు అతని గుణగణాలు ఆలోచించాలి. అంతేకాకుండా ఆ వ్యక్తి వెనుకాల ఏ పార్టీకి ఉంది. పార్టీకి చరిత్ర ఉంటుంది. ఆచరిత్ర ఎందో మీకు తెలుసు ప్రజలు, రైతుల గురించి ఏం ఆలోచిస్తున్నారు. అనేది ఆలోచించాలి. ఇవ్వన్నీ మీరు విచారించి ఓటు వేయాలనా కెసిఆర్ అన్నారు.



శుక్రవారం సాయంత్రం పరకాలలో ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

# 35,655 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

## 299 అదనపు పోలింగ్ కేంద్రాలకు ఇంఒ అనుమతి

## పోస్టల్ బ్యాలట్ పత్రాల ముద్రణ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** పెరిగిన ఓటర్లకు అనుగుణంగా 299 అదనపు పోలింగ్ కేంద్రాలకు ఈసీ అనుమతి ఇచ్చిందని, దీంతో రాష్ట్రంలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 35,655 చేరుకుందని డీప్యూటీ సీఈవో సత్యవాణి తెలిపారు. ప్రతి జిల్లాకు ఓట్ల లెక్కింపు కేంద్రం కౌంటింగన సెంటర్‌కు కూడా ప్రతిపాదనలు కేంద్ర ఎన్నికల సంఘానికి పంపినట్లు పేర్కొన్నారు. నామినేషన్ల ఆమోదం, తిరుస్కరణకు సంబంధించి ఆర్ఓలైప కొన్ని ఫిర్యాదులు వచ్చాయని, ఇందులో ఈసీ సహా ఎవరూ చేసేదేమీ లేదని వివరించారు. సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్‌కు సంబంధించి షెడ్యూల్ ఇచ్చి వారి ఇంటి దగ్గరే ఓటు నమోదు చేయించనున్నట్లు తెలిపారు. చంచల్‌గూడ ప్రభుత్వ ముద్రణాలయంలో పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రారంభమైందని వివరించారు. 18వ తేదీలోపు పోస్టల్ బ్యాలెట్ ముద్రణ పూర్తి కావాలని సీఈవో వికాస్‌రాజ్ ఆదేశించినట్లు తెలిపారు.

# ఇక్కడ కెసిఆర్, అక్కడ మోడీని దించేస్తాం

## అన్నివర్గాల అభివృద్ధికి ఆరు గ్యారంటీలు

## వరంగల్ తూర్పు రోడ్ షోలో రాహుల్‌గాంధీ



**వరంగల్ ప్రతినిధి, నవంబరు 17, ప్రభాతవార్త :** తెలంగాణాలో కాంగ్రెస్ సునామీ మొదలైందని, కేసిఆర్‌కు అర్థమైందని, కాంగ్రెస్ తుఫాన్లో కేసిఆర్ బిఆర్ఎస్, బిజెపి కొట్టుకుపోతుందన్నారు. కాంగ్రెస్ నేత, ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణ ఒక కుటుంబం కోసం ఏర్పడలేదని, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం మూడుపార్టీలు ఒక్కటేన్నారు. ఎక్కడ, కాంగ్రెస్, బిజెపి పోటీ ఉంటుందో అక్కడ కాంగ్రెస్ ఓట్లు చీల్చడనానికి ఎంఐఎం ఉంటుందని ఘాటుగా విమర్శించారు.

ప్రజల ఆశీస్సులతో కేంద్రంలో బిజెపిని, తెలంగాణాలో బిఆర్ఎస్‌ను చిత్తుగా ఓడిస్తామని ఆయన శపథం చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత పదేళ్లల్లో దేశాన్ని పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతున్న ప్రధాని మోడీని, ఈ పదేళ్లు తెలంగాణను దోచుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి అంతం పలికే రోజు వచ్చిందని, కాంగ్రెస్ నేత, ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ చౌరస్తా నుంచి మండి బజార్ మీదుగా పోచమ్మ మైదాన్ జంక్షన్ వరకు వేలాది మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేశారు.

అనంతరం పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ తనదైన శైలిలో మాటల తూటాలను ఎక్కుపెట్టారు. ఈ ఎన్నికలు గతంలా సాధారణ ఎన్నికలు కావని దోపిడీ వ్యవస్థ, నిరంకుశ పాలనను తరిమి కొట్టి పేదల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వం ఏర్పాటుకు జరిగే ఎన్నికలని అన్నారు. 20 లక్షల మంది రైతులను ధరణి పేరుతో మోసం చేశారని, అంతేకాకుండా అభివృద్ధి పేరిట, రైతుల భూములు లాక్కుని ఎందుకు భూములు ఆక్రమించుకున్నావంటే అక్రమ కేసులు పెట్టించిన ఘనుడని విమర్శించారు. తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని, మాజీమంత్రి కొండా సురేఖను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యమే**

అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేసుకుందామని, అధికారంలోకి రాగానే సోనియమ్మ హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలు అమలు అవుతాయన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలు రాష్ట్రమంతా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని చెప్పారు.

**దోపిడీ పాలనను తరిమికొట్టండి : మాజీ మంత్రి కొండా సురేఖ**

బిఆర్ఎస్ నిరంకుశ పాలన కూలబోతుందని, వరంగల్ తూర్పు నియోకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని కొండా సురేఖ శుక్రవారం కార్నర్ మీటింగ్‌లో జోష్యం చెప్పారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసిఆర్‌ను గద్దె దించుతామన్నారు. గల్లికో బెల్టు షాపులు ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్‌దే అన్నారు.

# బిఆర్ఎస్ 100% సెక్యులర్

≫ పాల్గొని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగించారు. రాష్ట్రంలో దళితబంధు, రైతు బంధు, రైతు భీమా, ఫించన్ల పెంపు వంటి అనే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గత పదేండ్ల పాలనలో ప్రవేశపెట్టి అమలు చేశామన్నారు. తెలంగాణ ఉద్యమానికి పునాది, అనేక విజయాలకు నాంది, రాష్ట్ర ప్రజలకు వ్యక్తిగతంగా నన్ను ఉద్యమ నాయకుడిగా అందించినటువంటి గడ్డ కరీంనగర్ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అనేక ఉద్యమ ఘట్టాలలో ప్రథమ స్థానంలో ఉండేది ఈ కరీంనగర్ మట్టి, కరీంనగర్ గడ్డ అద్భుతమైనటువంటి విజయాన్ని అందించి ఈ గ్రౌండ్ ఏ అని తెలిపారు. భారతదేశం చరిత్రలోనే వందల రూపాయలు పెన్షన్‌లు మానవ దృక్పథంతోని గుర్తించి వేల రూపాయలు చేసింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు నేటికి కూడా అనేక రాష్ట్రాలలో రూ.500ల నుండి రూ.700ల వరకు మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని గుర్తుచేశారు. మానవీయ కోణంలో ఉండేటటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చి అమలు చేస్తోందన్నారు. తాగు, సాగు నీటి కష్టాలు కరీంనగర్ జిల్లాలో తీరాయన్నారు. ధరణి పోర్టల్ ద్వారా అద్భుత ఫలితాలు వచ్చాయని, పంచాయతీలు తగ్గిపోయి రైతులకు భూముల మీద అధికారం వచ్చిందన్నారు. ధరణి ద్వారా రైతు బంధు డబ్బులు నేరుగా రైతుల ఖాతాలో వేస్తున్నామని స్పష్టం చేశారు. బారా హాజర్ కరోడ్ పది సంవత్సరాల్లో ముస్లింల అభివృద్ధి కోసం ఖర్చు చేశామన్నారు. 1019 రెసిడెన్షియల్ పాఠశాలలు రాష్ట్రంలో ఏర్పాటు చేశామన్నారు. మత, కుల పంచాయతీలు పెట్టె పార్టీలు కావాలా అన్ని వర్గాల ప్రజలను సమానంగా అభివృద్ధి చేసే సెక్యులర్ పార్టీ బీఆర్ఎసన కావాలా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఇవ్వలేదన్నారు. ఎన్ని సార్లు అడిగినా, లేఖలు రాసినా ఒక్క నవోదయ విద్యాలయాన్ని కూడా బిజెపి ప్రభుత్వం ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ విద్యాలయాన్ని కేటాయించాలని నిబంధనలల్లో ఉన్నప్పటికి రాష్ట్రానికి కేంద్రం మొండి చెయ్యి చూపిందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశామని, అందులో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నాలుగు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు.

**కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో ..**

కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ .. తెలంగాణ ఉద్యమ చరిత్రలో మొట్టమొదటి సింహగర్జన బహిరంగ సభకు ఎస్ఆర్ఆర్ కాలేజీ ఆవరణ వేదికగా నిలిచిందని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలోనే మొట్టమొదటి ఘట్టానికి ఆరంభం కరీంనగర్ జిల్లా కేంద్రంగానే జరిగిందన్నారు. కరీంనగర్ నియోజకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి గంగుల కమలాకర్ చాలా బాగా అభివృద్ధి చేశారని తెలిపారు. కరీంనగర్ ప్రజలకు నిత్యం గంగుల కమలాకర్ అందుబాటులో ఉంటారని, ఈ సారి గెలిస్తే ఆయనకు మంచి పదవి ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

**చొప్పదండి ప్రజా ఆశీర్వాద సభలో..**

చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ నిర్వహించిన సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి స్థానికుడైన సుంకే రవిశంకర్‌ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలలో అనేక కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. బిఆర్ఎస్ నుండి రవిశంకర్ పోటీ చేస్తున్నారని, అదేవిధంగా ఇతర పార్టీల నుండి కూడా వేరే వారు పోటీ చేస్తుంటారు కానీ అభ్యర్థి వెనుకన్ను పార్టీ గురించి ఆలోచించి, గతంలో చేసిన అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టింది తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం అని చెప్పారు. గోపాల్‌రావుపేట, ఘర్షకుర్తి గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేస్తామన్నారు.

**హుజూరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో ..**

హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగించారు. నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న పాడి కౌశిక్‌రెడ్డిని ప్రజలు గెలిపించాలన్నారు.

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కౌశిక్‌రెడ్డిని గెలిపిస్తే రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే అభ్యర్థిని గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానిస్తూనే, మరోవైపు ఒకే మాటలో కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ప్రయోజనం ఏమీ ఉండదని చెప్పకనే ముఖ్యమంత్రి ప్రజలకు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మూడవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బిఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు.


# రెజ్లింగ్‌లో తల్లీకూతుళ్లు పతకాల పంట



**పిల్లలు కాస్త పెద్దయ్యాక వాళ్లతోపాటు కలిసి చదువుకొనే తల్లుల్ని చూసుంటారు. కానీ వాళ్లతో పోటీపడుతూ క్రీడల్లో పతకాలు సాధించే అమ్మని చూశారా? ఇదిగో ఈ తల్లీకూతుళ్లు అలాంటివాళ్లే. సురగాని అంజనీదేవి, నిఖితాదేవి రెజ్లింగ్‌లో పతకాల పంట పండిస్తున్నారు. ఇదెలా సాధ్యమయిందో అమ్మ అంజనీదేవితో తెలుసుకుందాం.**

మాది బాపట్ల జిల్లా మార్టూరు. ఉద్యోగరీత్యా ప్రకాశం జిల్లాలో స్థిరపడ్డాం. నా చిన్నితనం నుంచీ క్రీడలంటే చాలా ఇష్టం. రెజ్లింగ్, హేమర్ త్రోలో మంచి ప్రతిభ కనబరిచేదాన్ని. దాంతో మా పిటి మాస్టారు నన్ను క్రీడల్లో ప్రోత్సహించేవారు. కానీ పదో తరగతిలోనే మా నాన్న చనిపోవడంతో ఆటల్లో ఎదగాలన్న నా కలకు బ్రేక్ పడింది. మా తాతయ్య మా కుటుంబ బాధ్యతలని తీసుకున్నారు. దాంతో తప్పని పరిస్థితుల్లో చదువు మాన్పించి పెళ్లి చేశారు. దీంతో నాకు ఎంతో ఇష్టమైన ఆటలకు దూరమయ్యా. చిన్న వయసులోనే సంసార బాధ్యతలు భుజాన వేసుకున్నా. మావారు హనమంతారావు. ప్రైవేట్ ఉద్యోగి. ఆయన ప్రోత్సాహంతోనే పట్టుదలతో దూరవిద్యలో డిగ్రీ పూర్తి చేశాను. ఆ ఉత్సాహంతోనే పోటీ పరీక్షలకూ సిద్ధమయ్యా. 2019లో సచివాలయ సంక్షేమ కార్యదర్శి ఉద్యోగాన్ని సాధించా. మాకో పాప. పేరు నిఖితాదేవి. నాలా మా అమ్మాయి విషయంలో కాకూడదని చిన్నతనం నుంచీ తనకి నచ్చిన రంగాల్లో ప్రోత్సహిస్తూ వచ్చాను. నిఖిత నవోదయ పాఠశాలలో చదివేది. నాలానే తనకీ ఆటలంటే ఇష్టం. అది గమనించిన ఉపాధ్యాయులు ఆమెని ఆటల్లో ప్రోత్సహించారు. సాక్షిమాలిక్ అంటే తనకి ఇష్టం. ఆ స్థాయికి వెళ్లాలని నిఖితకి రెజ్లింగ్‌లో శిక్షణ ఇప్పించా. తనని రోజూ శిక్షణా కేంద్రానికి తీసుకెళ్తోన్న సమయంలో నేను కూడా కొన్ని మెలకువలు నేర్చుకున్నా. గతంలో ఈ ఆటపై ఉన్న పట్టుతో ఎనిమిది నెలల్లోనే నేర్చుకోగలిగా. ఈ ఏడాది మధురవాడలో నిర్వహించిన స్టేట్‌మీట్‌లో తను అండర్-19లో 70 కేజీల విభాగంలో, నేను సీనియర్ మహిళ 90 కేజీల విభాగంలో మొదటి స్థానం సొంతం చేసుకున్నాం. దీంతో హరియాణలో నిర్వహించిన జాతీయ గ్రాప్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అవకాశం లభించింది. అక్కడ నేను బంగారు పతకాన్ని సాధిస్తే, నిఖిత రెండో స్థానంలో నిలిచి రజతం కైవసం చేసుకుంది. 2021లో ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన హేమర్ త్రోలో ప్రకాశం జిల్లా తరపున పాల్గొని రాష్ట్రస్థాయి బంగారు పతకాన్ని సాధించాను. డిస్క్ త్రోలో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నా. రెజ్లింగ్‌లో ఇంకా సాధించాలని ఉంది. మా అమ్మాయి నిఖిత ప్రస్తుతం బిఏ మొదటి సంవత్సరం చదరువుతోంది. సివిల్స్ చదవాలని ఆశపడుతోంది. ఆటల్లోనూ ప్రోత్సహిస్తా. ❑

# ఉదయాన్నే పచ్చిపాలు చాలు !



చర్మాన్ని తేమగా ఉంచి, యవ్వనవంతంగా కనిపించేలా చేయడానికి ఎన్నెన్నో క్రీములు వాడుతుంటాం. రోజూ ఉదయాన్నే పచ్చిపాలను రాసి చూడండి. దీనిలోని పోరనుంచి, కణాల్లోని నీరు బయటికి వెళ్లకుండా చూస్తాయి.

◆ పాలల్లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు యాక్నే, అలర్జీలవల్ల వచ్చే దురదలను దూరం చేస్తాయి. చెమట కారణంగా కలిగే చికాకు, ఎండకు ఎర్రబడటం వంటి వాటికీ చక్కని మందు గుమ్మడి గింజల పొడిలో తగినన్ని పాలు కలిపి రాస్తే ట్యాన్ తగ్గుతుంది.

◆ ముప్పై నిండకుండాన ముడతలు, గీతలు వేధిస్తున్నాయి కదూ! పాలల్లో ఎ,డి,ఇ విటమిన్లు. బీటాకెసిన్ ప్రొటీన్లూ ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలను దరిచేరనీయవు. యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించి కొలాజెన్ ఏర్పడటలో సాయపడతాయి.

◆ చర్మ ఛాయల్లో తేడాలను సరిచేయడం, నిర్జీవంగా మారిన చర్మాన్ని తిరిగి మెరిపించడంలో పచ్చిపాలు సాయపడతాయి. దీనిలోని లాక్టిక్ యాసిడ్ మృతకణాలను తొలగించి లోతైన శుభ్రతని స్తుంది. చక్కెర చేరిస్తే మరీ మంచిది. ❑

**పోషకాలు శరీరానికే కాదు చర్మానికీ చేసే మేలెంతో !**

◆ తేమ తగ్గి పొడిబారిన చర్మాన్ని తిరిగి కాంతిమంతంగా చేయడంలో పాలు సాయపడతాయి. దీనిలో సహజ కొవ్వులు , ప్రొటీన్లు తేమనందించి మృదువుగా మారుస్తాయి. దూదితో రాసి, ఆరాక కడిగేస్తే చాలు. చర్మంపై ఒక రక్షణ

# పిల్లల్లో ఏడుపు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లలు భయపడ్డా, దడుసుకున్నా, ఒంటరిగా ఉన్నా, బోర్ కొటినా, నిద్రవచ్చేముందు నిద్రలో కలలవల్ల కూడా ఏడుస్తుంటరు. దీన్నే స్లీపీ ఏడుపు అంటారు. పిల్లలు చెవి బాధ, పొట్టలో నొప్పి, జ్వరం ఉన్నప్పుడు గుక్కపట్టి తెరలు తెరలుగా ఏడుస్తుంటారు. నొప్పికి తట్టుకోలేక పొట్టలోకి కాళ్ళు ముడుచుకొని పడుకుంటారు దంతాలు వచ్చేటప్పుడు, మలబద్ధకం, ఆసనంలో పగుళ్ల ఉన్నప్పుడు ఏడుస్తుంటారు. ఇది చురుకుగా, సున్నితంగా ఉండే పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. దీన్నే పెయిన్ ఏడుపు, కోలిక్ క్రై అని అంటారు. అలాగేకొంతమంది పిల్లలు మొండిగా తమ పంతం నెగ్గించుకోవడానికి, తల్లిదండ్రుల ప్రేమ, అటెన్షన్ ఉండడానికి, అప్‌సెట్ కాకుండా ఉండడానికి, తల్లిదండ్రులతో ఆడుకోవడానికి కూడా ఏడుపును ఒక అస్త్రంలాగా సంధిస్తారు. ఎప్పుడూ ఎత్తుకునే తిప్పేదాకా ఏడుస్తుంటారు. దీన్నే అప్‌సెట్ (క్రై) ఏడుపు అని అంటారు. పిల్లలు అలసట, అనీజీ వల్ల కూడా ఏడుస్తుంటారు. పిల్లల వయస్సును బట్టికూడా పిల్లల ఏడుపుని పరిగణనలోకి తీసు కోవాలి. 3 నెలల వయస్సు వచ్చిన తర్వాత తక్కువగా, తరుచుగా, తక్కువ సమయాల్లో ఏడుస్తారు. 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలు తల్లి అటెన్షన్ వెంటనే చూపడంతో తగ్గిపోతుంది. అలసట వల్ల ఒక్కోసారి రాత్రిళ్ళు ఏడుస్తుంటారు. 3 నుండి 8 సంవత్సరాల పిల్లల్లో భయాలు, మూడ్, బిహేవియర్ ఆయికోవడానికి కూడా ఏడుపును ఒక ఆస్త్రం లాగా సంధిస్తారు. ఎప్పుడూ ఎత్తుకునే తిప్పేదాకా ఏడుస్తుంటారు. దీన్నే అప్‌సెట్ (క్రై)ఏడుపు అని అంటారు. పిల్లలు అలసట, అనిజీ వల్ల కూడా ఏడుస్తుంటారు పిల్లల వయస్సును బట్టి కూడా పిల్లల ఏడుపుని పరిగణనలోకి తీసుకోవాలి. 3 నెలల వయస్సు వచ్చిన తర్వాత తక్కువగా, తరుచుగా, తక్కువ సమయాల్లో ఏడుస్తారు. 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలు తల్లి అటెన్షన్ వెంటనే చూపడంతో తగ్గిపోతుంది. అలసట వల్ల ఒక్కోసారి రాత్రిళ్ళు ఏడుస్తుంటారు. 3 నుండి 8 సంవత్సరాల పిల్లల్లో భయాలు మూడ్, బిహేవియర్ ఆంగ్జైటీ ప్రాబ్లమ్స్, నైట్ టెరర్స్ వల్ల ఏడుస్తుంటారు. స్కూల్‌కి వెళ్ళాలన్నా, హోంవర్క్ చేయాలన్నా ఏడుస్తారు. ఇది పిల్లల వయస్సు మానసిక శారీరక అభివృద్ధి దశపై ఆధారపడి ఉంటాయి.



**జాగ్రత్తలు - చికిత్స....**27% పేరెంట్స్ 4 నెలల్లో 78% మంది 1 సంవత్సరం లో పిల్లలు ఎందుకు ఏడుస్తున్నారో పిల్లల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకుంటారు. పేరెంట్స్‌లో స్ట్రెస్, డిప్రెషన్ లెవల్స్ ఎక్కువ కాకుండా ముందే కౌన్సిలింగ్ తీసుకోవడం అన్ని విధాలా మంచిది. పదని వస్తువుల్ని దూరం చేయాలి. గ్రుడ్లు, గింజలు, పాలు, పదునైన ఆట వస్తువుల్ని అందుబాటులో ఉంచరాదు. 3 నుండి 8 సంవత్సరాల పిల్లల్లో భయాలు, మూడ్, బిహేవియర్ ఉంటుంది. ❑

ఆరోగ్య భాగ్యం

# ఏ నూనెతో దీపారాధన చేయాలి?

'దీపం జ్యోతి పరబ్రహ్మ.. దీపం జ్యోతి మహేశ్వర.. దీపేన సాధ్యతే సర్వం, సంధ్యాదీపం నమోస్తుతే.. అంటూ దీపారాధన చేసి సకల దేవతలను పూజించడం మనందరికీ తెలిసిన విధానమే దీపారాధన ఎంతో శ్రేష్టమైనది. ఇది సకల శుభాలను కలిగిస్తుంది. జీవితంలోవెలుగులు నింపుతుంది. అందుకే ప్రతి ఒక్కరికీ దీపారాధన ఎలా చేయాలో తెలిసి ఉండాలి. మరి, కారీకమాసం సందర్భంగా దీపం ప్రాముఖ్యం గురించి, దీపారాధన గురించి కొన్ని విశేషాలు తెలుసుకుంది. దీపంలో ఉన్న నూనె మనలో దాగున్న అనేక దుర్గుణాలకి సంకేతం అంటారు పెద్దలు. అందులోని వత్తి మనలోని అజ్ఞానానికి ప్రతీక. ఎప్పుడైతే మనం భక్తి భావనతో మనలోని దీపాన్ని వెలిగిస్తామో.. నెమ్మదిగా మనలోని అజ్ఞానం దహిస్తుంది. దుర్గుణాలన్నీమాయమవుతాయి. అని నిగూఢంగా చెబుతుంది దీపం. అందుకే వెలిగే దీపాన్ని అజ్ఞాన తిమిరాలను తరిమే శక్తికి, కాంతికి సంకేతంగా భావిస్తారు. దీపారాధనకు ఏ నూనె వాడాలన్నది చాలామందికి ఎదురయ్యే ప్రశ్న. అయితే మన పూజించే దేవత, పొందాల్సిన ఫలాల పైన కూడా ఏ నూనె వాడాలన్న విషయం ఆధారపడి ఉంటుందంటారు విజ్ఞులు. .



దీపారాధనకి ఆవు నెయ్యి ఉపయోగిస్తే.. ఆర్థిక సమస్యలు దూరం అవుతాయని ఓ నమ్మకం. అంతేకాదు. ఆరోగ్యం, ప్రశాంతత, ఆనందం వెల్లివిరుస్తాయంట. నువ్వుల నూనెతో చేసే దీపారాధన వల్ల మనల్ని వేధించే సమస్యలు, చెడు ప్రభావాలు, మనకు ఎదురయ్యే కష్టాలు తొలగిపోతాయి. అందుకే శని గ్రహ శాంతి కోసం ప్రయత్నించే వాళ్లు నువ్వుల నూనెని ఎక్కువగా ఉపయోగిస్తారు. కీర్తి, ప్రతిష్టలు పొందాలనుకునే వాళ్లు ఇష్టదైవాన్ని ఆముదంతో ఆరాధిస్తే మంచిది. ఇంటిలోని చెడు ప్రభావాలు తొలగించడానికి, గృహంలో శాంతిని నెలకొల్పడానికి.. పంచదీప నూనెతో దీపారాధన చేయాలి. ఈ దీపారాధన మనలోని చెడు ఆలోచనల్ని దూరం చేయడమే కాదు.అనారోగ్యం, పేదరికాలను కూడా దరి చేరనివ్వదని పెద్దలు చెబుతారు. ఈ నూనెను కొబ్బరి లేదా నువ్వుల నూనె, ఆముదం, వేప నూనె, ఇప్ప నూనె, ఆవునెయ్యి కలగలిపి తయారు చేస్తారు. ❑

ఆధ్యాత్మికం

# ఆలు చీలా

**కావలసినవి** : అలుగడ్డలు-రెండు, ఉల్లిపాయ-ఒకటి, శనగపిండి-మూడు టేబుల్‌స్పూన్లు, గోధుమపిండి-రెండు టేబుల్‌స్పూన్లు, కారం - ఒక టీస్పూన్ ఉప్పు-తగినంత, జీలకర్ర-ఒక టీస్పూన్, మిరియాల పొడి-అర టీస్పూన్, వెన్న-కొద్దిగా.

**తయారీ విధానం :** అలుగడ్డను సన్నగా, ముక్కలుగా తర గాలి. ఉల్లిపాయను కట్‌చేసుకోవాలి. కట్ చేసుకున్న బంగాళదుంప ముక్కలను చల్లని నీటిలో ఐదు నిమిషాల పాటు ఉంచాలి. 'ఒక చిన్న బౌల్‌లో శనగపిండి తీసుకుని అందులో గోధుమపిండి, ఉల్లిపాయ, కారం, జీలకర్ర, మిరియాల పొడి, తగినంత ఉప్పు వేసి, కొద్దిగా నీళ్ల పోసుకుంటూ మెత్తటి మిశ్రంలా కలుపుకోవాలి. తరువాత నీళ్లలో నానబెటిన అలును వేసి కలియబెట్టాలి. స్టవ్‌పై పాన్ పెట్టి కొద్దిగా వెన్న రాసి స్పూన్‌తో కాస్త మందంగా దోశలా పోసుకోవాలి. రెండు వైపులా బాగా కాల్చుకోవాలి. బ్రేక్‌ఫాస్ట్‌లోకి పొటాటో-అనియన్ చీలాను పుదీనా చట్నీతో సర్వేచేసుకోవాలి. ❑





## మహేష్ ఫ్యామిలీ ఎంజాయ్ మూమెంట్స్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన సన్నిహితులతో సరదాగా పార్టీలను ఆస్వాదిస్తారనే విషయం తలిసిందే.. ఇటీవల జరిగిన వేడుక కూడ ఇందుకు నిదర్శనంగా నిలిచింది. జేవియర్ అగస్టీన్ పుట్టినరోజు వేడుకల్లో మహేష్ తనస్నేహితులతో ఎంతోవిలువైన సమయాన్ని గడిపారు..





మహేష్‌ఆయన భార్య నమ్రత కూడ పాల్గొన్నారు.. గత రాత్రి వారు తమ సన్నిహితులతో సందాగా ఎంజాయ్ చేశారు.. పుట్టిన రోజు బాలుడు జేవియర్‌తో విష్కపటమైన క్షణాన్ని సంగ్రహిస్త, సమావేశం చిత్రాలను పంచుకోవటానికి మహేష్ భార్య నమ్రత శిరోద్కర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఫన్ ఈవెనింగ్ అంటూ క్యాప్షన్ కూడ పెట్టారు. నగేష్‌కుమార్, షాలిని భూపాల్,నబీనా అగస్టీన్, నీలిమ దివి, దివ్యరెడ్డి ఇతర స్నేహితులు పాల్గొన్నారు.

## బాబ్జీ దర్శకత్వంలో 'పోలీస్ వారి హెచ్చరిక'

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ తన తొలి ప్రయత్నంగానిర్మిస్తున్న చిత్రం 'పోలీస్ వారి హెచ్చరిక'. సింగిల్ షెడ్యూల్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. దసరా పండుగ రోజున ఈచిత్రం సినీ కళామతల్లికి జై ..వర్ధిల్లాలి తెలుగు సినీ పరిశ్రమ ..వర్ధిల్లాలి భారతీయ సినీ పరిశ్రమ..అనే నినాదాల మధ్య ఈ సినిమా ప్రారంభోత్సవం జరగటం విశేషం.హైదరాబాద్, ఘట్‌కేసర్, ఘణపూర్, షామీర్‌పేట తదితర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటూ 50శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది. డిసెంబర్ మొదటివారానికి షూటింగ్ పూర్తవుతుందని దర్శకుడు బాబ్జీ తెలిపారు.మనపిల్లలకు, మన కుటుంబానికి పంచే ప్రేమలో కొంతైనా మనచుట్టూ ఉండే అనాధ బాలలకు పంచాలని లేకుండా వారు ఆదరణ, అప్యాయతలు లేక సంఘ వ్యతిరేక శక్తుల చేతుల్లో చిక్కుకునిసమాజాన్నినాశనం చేసే నేరస్తులుగామారే ప్రమాదం ఉందనే సందేశంతో ఉంటుందన్నారు. నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడారు. అజయ్‌ఘోష్ గతంలో ఏ చిత్రంలో చేయని గొప్ప పాత్రను ఇందులోచేస్తున్నారని, ఆయన చిత్రానికి హైలెట్‌గా నిలుస్తుందని తెలిపారు.



## 'యానిమల్' ట్రైలర్ రిలీజ్



బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణబీర్ కపూర్ , రష్మిక మందన్న జంటగా నటించిన లేటెస్ట్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'యానిమల్'..యువ దృశకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తు న్నారు. ఈ మూవీపై అన్నిభాషల ఆడియెన్స్‌లోమంచి అంచనాలున్నాయి.. కాగా ఈపాన్ ఇండియన్ మూవీని భద్రకాళి పిక్చర్స్, టి.సిరీస్ ఫిలిమ్స్, సినీఫన్ స్టూడియోస్ బ్యానర్లు కలిసి గ్రాండ్ లెవల్లోనిర్మిస్తున్నాయి. ఇప్పటికే యానిమల్ నుంచి రిలీజ్ అయిన ఫస్ట్‌లుక్ టీజర్, సాంగ్స్ అందరిరీ ఆకట్టుకుని మూవీపై అంచనాలు పెంచేశాయి..ఈ మూవీ ట్రైలర్‌ను శుక్రవారం దుబాయ్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. ప్రముఖ ఎత్తైన బిల్డింగ్ అయిన బుర్జ్ ఖలీఫాపై ప్రదర్శించనున్నారని తెలిసింది.. యానిమల్‌చిత్రం డిసెంబర్ 1న పలు భాషల్లో విడుదల కానుంది.

## వరుస ఆఫర్లు





చిత్రపరిశ్రమలో అడుగుపెట్టిన రెండేళ్లలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది శ్రీలీల... వరుసగా ఆఫర్లు దక్కించుకుంటోంది.. ప్రస్తుతం ఆమె చేస్తున్న, కమిట్ అయిన సినిమాలు దాదాపు పది వరకు ఉన్నాయని తెలుస్తోంది. అతి తక్కువ కాలంలోనే పెద్ద హీరోలతో నటించే అవకాశాలు ఆమెను వరించాయి. భగవంత్ కేసరి సినిమాలో కీలక పాత్రలో మెప్పించింది తాను కూడ నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను చేయగలను అని మెప్పించింది.. ఇదిలా ఉంటే అందాల ఆరబోత విషయంలో అమ్మడు ఒకడుగుముందే ఉంటుందని తెలిసిందే.. సినిమాల్లో సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అమ్మడు అందాల ఆరబోత చేస్తూ అభిమానులు, ఫాలోవర్స్‌కు కనుల విందు చేస్తోంది.. తాజాగా బ్లాక్ చీరకట్టుతో మురిసి మెరిపించింది.. ఈ ఫొటోలను ఆమె షేర్ చేసింది.. శ్రీలీల అందం చూసి మనసు పిచ్చెక్కిపోతోంది..అంటూ నెటిజన్లు కామెంట్లు కురిపిస్తున్నారు.. కెరీర్ పరంగాచూస్తేత్వరలో ఆమెనటించిన 'ఆదికేశవ' రిలీజ్‌కు రెడీ అయ్యింది. సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో నటించిన 'గుంటూర కారం' సంక్రాంతికి రాబోతోంది.

## కంద పద్య సంపుటి 'జమునా రమణా' ఆవిష్కరణ

అందం,అభినయం, అభిజాత్యం కలిగిన గొప్ప నటీమణి జమున అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ 'ఆకృతి' ఆధ్వర్యంలో తాజాగా జూబ్లీహిల్స్‌లోని వెంకయ్యనాయుడు నివాసంలో ప్రముఖ రంగస్థల ,సినీ నటుడు డాక్టర్ అక్కిరాజు సుందరరామకృష్ణ రచించిన కంద పద్య సంపుటి 'జమునా రమణా'ను వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కంద పద్యం తెలుగు వారికి చాలా ఇష్టమైన పద్య ప్రక్రియ అన్నారు. ఓ సినీనటిపై పద్య శతి రాయటం ప్రశంసనీయమని అన్నారు. జమున అందంతోపాటు నటనతో ఇతర నటులతో పోటీపడేవారన్నారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సినీ పాత్రికేయుడు ఇమంది రామారావు మాట్లాడుతూ, జమున అందంతోపాటు అభినయంలో కూడ దిట్ట అన్నారు. ప్రముఖ హీరోలైన అక్కినేని, ఎన్టీఆర్‌లతో కలిసి పలు చిత్రాల్లో పోటీపడి నటించారని పేర్కొన్నారు. ఎందరో పేద కళాకారులకు ఆమె జీవన భృతి కల్పించారని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనురాధాదేవి మాట్లాడుతూ, సినీరంగంలో మేటి అయినా రంగస్థలంపై నటించటం ఎంతో విశేషమని అన్నారు. జమున కుమార్తె స్రవంతి తనతల్లి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు.. 'ఫిక్కీ' సిఎండి అచ్యుత జగదీశ్ చంద్ర జమునపై తన అభిమానాన్ని చాటుకున్నారు.. 'ఆకృతి' సుధాకర్ స్వాగతం పలికారు.



## తారక్ అన్నయ్యది అత్యంత దయగల హృదయం: అల్లు శిరీష్



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్.. ప్రస్తుతం 'దేవర' సినిమా చేస్తున్నారు. ఈచిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రంలోజాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది..ఈచిత్రం వచ్చే ఏడాద ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..ఇదిలా ఉంటే ఎన్టీఆర్‌కు టాలీవుడ్‌లో అందరి హీరోలతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయి.. వివరాల్లోకి వెళితే.. అల్లు యువ హీరో శిరీష్ తాజాగా యంగ్ టైగర్‌ఎన్టీఆర్‌తోకలిసి దిగిన ఫొటో తన సోషల్‌మీడియా ప్రొఫైల్స్‌లోపోస్ట్ చేశారు. ఈ ఫొటోలో ఎన్టీఆర్‌ను హగ్ చేసుకున్న శిరీష్ అభిమానులకుమంచి ట్రీట్ ఇచ్చారు. ఎవరైనా తారక్ అన్న ఫొటో కోసం అడిగినపుడు నాకు అదే అప్యాయత , ప్రేమ కన్పిస్తుందని, ఆయనది అత్యంత దయగల హృదయం అంటూ శిరీష్ తన పోస్ట్‌లోపేర్కొన్నారు. ఈఫొటో ఇపుడు వైరల్ అవుతోంది.

## సినీప్రముఖులచే 'చిట్టిముత్యాలు'కు శ్రీకారం

'వంటల మాంత్రికుడు', దర్శకుడు కూచిపూడి వెంకట్ కిచెన్ కిరీటంలో మరో కలికితురాయి చేరింది. ఫుడ్ ఇండస్ట్రీలో సూపర్‌స్టార్‌గా వెలుగొందుతున్న కూచి పూడి వెంకట్ తాజాగా చిట్టి ముత్యాలు పేరుతో రెస్టారెంట్‌కు శ్రీకారం చుట్టారు. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, టీజీ విశ్వప్రసాద్, దర్శకుడు హరీష్ శంకర్,అనిల్ రావిపూడి ప్రారంభించారు.






# 1967 నుండి చార్మినార్ మజ్లిస్‌లదే

చార్మినార్ - ప్రభాతవార్త

ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గంలో రసవత్తర రాజకీయం నడుస్తోంది. 1967 నుంచి నేటి వరకు చార్మినార్ నియోజకవర్గంలో ఓవైసీల నేతృత్వంలోని ఏఐఎంఐఎం పార్టీ విజయం సాధిస్తున్నది. ప్రతీ ఎన్నికల్లో చార్మినార్ నియోజకవర్గం ఎంఐఎం కంచుకోటగా నిలుస్తున్నది. చార్మినార్ నియోజకవర్గంలో మొత్తం 224179 ఓట్లు ఉన్నాయి. చార్మినార్ నియోజక వర్గంలోని ఘాన్సీ బజార్, పురానాపూల్, మొగల్‌పుర, శాలిబండ, ఫత్తర్‌గట్టి డివిజన్లలో ఐదు మంది ఎంఐఎం కార్పొరేటర్లు జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలిచారు. 2018 ఎన్నికల్లో ఎంఐఎం తరుపున ముంతాజ్ అహ్మద్ ఖాన్ పోటీ చేసి బిజెపి అభ్యర్థిపై విజయం సాధించారు. కాంగ్రెస్ మూడవ స్థానంలో ఉండగా, రెండవ సారి చార్మినార్ నుంచి ఎన్నికల బరిలోకి దిగిన మహ్మద్ సలావుద్దీన్ లోదీకి గత ఎన్నికల్లో 6223 ఓట్లు లభించాయి. లోధీకి 2018 ఎన్నికల్లో డిపాజిట్ కూడ దక్కలేదు. 2023లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, ఏఐఎంఐఎం, బిఆర్ఎస్, బిఎస్‌పితో పాటు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎంఐఎం పార్టీ టిక్కెట్‌ను పలువురు కార్పొరేటర్లు ఆశించినప్పటికి అనూహ్యంగా మాజీ మేయర్, రెండు సార్లు కార్పొరేటర్‌గా గెలుపొందిన మీర్ జుల్ఫికర్ అలీకి లభించింది. పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీతో పాటు ఐదు మంది ఎంఐఎం కార్పొరేటర్లు నియోజక వర్గంలో ప్రచారం చేస్తున్నారు. చార్మినార్ నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేఘారాణి అగర్వాల్ వృత్తి రీత్యా న్యాయవాది. చార్మినార్ నుంచి చాలా మంది బిజెపి నాయకులు టిక్కెట్‌ను ఆశించినప్పటికి అగర్వాల్ కులానికి చెందిన మేఘారాణి అగర్వాల్‌కు దక్కింది. చాలా మంది బిజెపి నాయకులు ప్రచారానికి దూరంగా ఉన్నప్పటికి అభ్యర్థి మెగారాణి అగర్వాల్ తన విజయం కోసం పార్టీ నాయకులతో కలిసి చార్మినార్ నియోజకవర్గంలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. 2018 ఎన్నికల్లో చార్మినార్ నియోజక వర్గంలో బిజెపికి 21,222 ఓట్లు వచ్చాయి. అప్పటి అభ్యర్థి టి.ఉమామహేంద్ర రెండవ స్థానంలో నిలిచారు. హిందీ భాషీయులు, మరాఠీ, కన్నడ ఓటర్లు ఉన్న ప్రాంతాలు, ఇతర బస్తీలలో కూడ బిజెపి ప్రచారాన్ని నిర్వహిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే ఐదు మంది అభ్యర్థులు టిక్కెట్ కోసం ప్రయత్నించగా న్యాయవాదిముజీబుల్లా షరీఫ్‌కు టిక్కెట్ దక్కింది. చార్మినార్ కాంగ్రెస్ టిక్కెట్ విషయమై ఆఖరి నిమిషం వరకు ఎంతో ఉత్కంఠంగా కొనసాగింది. పార్టీ అధిష్టానం చివరకు చార్మినార్ నియోజకవర్గంలోని మూసాబౌలి ప్రాంతానికి చెందిన మహ్మద్ ముజీబుల్లా షరీఫ్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. ముజీబుల్లా స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. చార్మినార్ నియోజకవర్గంలో గత కొంత కాలం నుంచి ముజీబుల్లా షరీఫ్ పార్టీ కోసం పని చేస్తున్నారు. కాగా నియోజకవర్గంలో ఏఐఎంఐఎం, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. రెండవ సారి చార్మినార్ నుంచి మహ్మద్ సలావుద్దీన్ లోధీ బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్నారు. లోధీకి టిక్కెట్ ఇవ్వటం పట్ల నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బిఆర్ఎస్,ఎంఐఎంలు స్నేహ పూర్వకంగా పోటీ చేస్తున్నాయి. చార్మినార్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,24,179. ఇందులో 1,17,553మంది పురుషఓటర్లు ఉండగా, 1,06,598 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇతరులు 28 మంది ఉన్నారు. మొత్తం పోలింగ్ స్టేషన్లు 198 ఏర్పాటు చేస్తున్నారు.

**ప్రతిపక్షాల ప్రభావం నామమాత్రమే**

**చార్మినార్ నియోజకవర్గంలో 1967 నుంచి 2018 వరకు ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన వారి వివరాలు**

| | | |
|---|---|---|
| 1967 | సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ | స్వతంత్ర అభ్యర్థి |
| 1972 | సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ | స్వతంత్ర అభ్యర్థి |
| 1978 | సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ | స్వతంత్ర అభ్యర్థి |
| 1983 | సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ | స్వతంత్ర అభ్యర్థి |
| 1985 | మహ్మద్ ముక్రముద్దీన్ | స్వతంత్ర అభ్యర్థి |
| 1989 | విరాసత్‌రసూల్‌ఖాన్ | ఏఐఎంఐఎం పార్టీ |
| 1994 | అసదుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం పార్టీ |
| 1999 | అసదుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం పార్టీ |
| 2004 | సయ్యద్‌అహ్మద్‌పాషాఖాద్రి, | ఏఐఎంఐఎం పార్టీ |
| 2009 | సయ్యద్‌అహ్మద్‌పాషాఖాద్రి, | ఏఐఎంఐఎం పార్టీ |
| 2014 | సయ్యద్‌అహ్మద్‌పాషాఖాద్రి, | ఏఐఎంఐఎం పార్టీ |
| 2018 | ముంతాజ్ అహ్మద్ ఖాన్ | ఏఐఎంఐఎం పార్టీ |



# నకిరేకల్‌లో నువ్వా..నేనా?

ప్రభాతవార్త - నకిరేకల్

నియోజకవర్గం ఒకప్పటి కమ్యూనిస్టుల కోటలో నేడు అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీల అభ్యర్థులు హోరాహోరీ పోరాటం చేస్తూ నువ్వా..నేనా..అనే రీతిలో విస్తృతంగా ప్రచారం చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది నల్లగొండ జిల్లాలోని నకిరేకల్ నియోజక వర్గం. ఈ నియోజకవర్గం ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచు కోట. ఉద్దండులైన నర్రా రాఘవరెడ్డి, నోముల నర్సింహయ్యలు ఎన్నోమార్లు విజయం సాధించి కమ్యూనిస్టులకు కంచుకోట అని నిరూపించారు. తెలంగాణ ఆవిర్భావ అనంతరం ఈ నియోజకవర్గంపై కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల ఆధిపత్యంతో కమ్యూనిస్టు పార్టీ మూడవస్థానంలోకి పోయింది. అయితే ఈనెల 30న జరిగే నకిరేకల్ అసెంబ్లీ పోలింగ్ నేపథ్యంలో అందరి దృష్టి ఈ నియోజకవర్గంపై పడింది. అయితే పార్టీలు మారినా అభ్యర్థులు వారే కావడం గమనార్హం.

నియోజకవర్గ చరిత్ర..

నకిరేకల్ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 14మార్లు ఎన్నికలు జరుగగా అందులో 9మార్లు కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించగా, కాంగ్రెస్ పార్టీ మూడుసార్లు, పీపుల్స్ డెమోక్రటిక్‌పార్టీ ఒక మారు, టిఆర్ఎస్ పార్టీ ఒకసారి విజయం సాధించింది. ఈ నియోకవర్గం నుంచి నర్రా రాఘవరెడ్డి అత్యధిక సార్లు కమ్యూనిస్టు నుంచి ఐదు మార్లు విజయం సాధించగా, కాంగ్రెస్ నుంచి మూసపాటి కమలమ్మ, చిరుమర్తిలింగయ్యలు గెలుపొందగా టిఆర్ఎస్ నుంచి వేముల వీరేశం విజయం సాధించారు. నకిరేకల్ శాసనసభ స్థానానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్య ర్థుల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్లు జరగనుంది. పార్టీలు మార్చినా అభ్య ర్థులు వారే ఉన్నారు. ఈసారి బీఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం బరిలో నిలిచారు. ఈ ఇద్దరు నేతలు గత 2014, 2018లో జరిగి ఎన్నికల్లో ఇద్దరు నేతలే వేర్వేరు పార్టీల నుండి ప్రధాన ప్రత్య ర్థులుగా నిలిచి మూడో సారి 2023 ఎన్నికల్లో తలపడు తున్నారు. ఈ ఎన్నికల్లో మాత్రం వారి పార్టీలు, గుర్తులు మారిపోయాయి. మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచేం దుకు బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే చిరుమర్తిలింగయ్య, రెండోసారి గెలిచేందుకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం తీవ్ర ప్రయ త్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న పట్టుదలతో శ్రమి స్తున్నారు. ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గంలో నకిరేకల్,చిట్యాల రెండు మున్సిపాలిటీలు ఉండగా, నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్, నార్కట్‌పల్లి, రామన్నపేట, చిట్యాల మండలాలు ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తల చేరికలపై దృష్టి సారించారు. ప్రచార సమావే శాలలో సైతం ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు, వ్యక్తిగత ఆరోపణలకే ప్రాధానస్తుండటం గమనార్హం. ఆయా గ్రామాలలో ఇంటింటికి ప్రచారం,గ్రామ కూడళ్లలో ప్రచార సభలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ తర పున ప్రచార ఇన్చార్జిగా రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, నకిరేకల్ ఎన్ని కల సమన్వయకర్త డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ తరపున భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపి కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ నేతి విద్యాసాగర్, టిపిసిసి నేత చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు కాంగ్రెస్‌పార్టీ తరపున వీరేశం గెలుపుకొరకు నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఈ నెల 14న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే చిరు మర్తి తరపున పెద్దఎత్తున రోడ్‌షో నిర్వహించారు. కాగా ఈనెల 20న నకిరేకల్‌లో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయ వంతం చేసేందుకు బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. ప్రస్తుత ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య 2009లో మొదటిసారిగా నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నుండి బరిలోకి దిగి సీపీఎం అభ్యర్థి మామిడి సర్వయ్యపై 12,176 ఓట్లతో గెలుపొందారు. 2014లోనూ రెండోసారి కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి పోటీ చేసిన చిరుమర్తి లింగయ్య 2,370 స్వల్ప ఓట్లతో టిఆర్ఎస్ అభ్యర్థి వేముల వీరేశం చేతిలో ఓడిపోయారు. 2018లో మూడోసారి కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి పోటీ చేసిన చిరుమర్తి రెండోసారి ఎమ్మెల్యేగా 8,259 ఓట్ల మెజార్టీతో వేముల వీరేశంపై విజయం సాధిం చాడు. ఆ తర్వాత కొంత కాలానికే నియోజకవర్గ అభివృద్ధి కోసమని బీఆర్ఎస్ (నాటి టీఆర్ఎస్) పార్టీలో చేరారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభి వృద్ధి, సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలతో పాటు, గత నాలుగేళ్లుగా తాను పార్టీలకతీతంగా చేసిన ఆభివృద్దే తనను గెలిపిస్తాయనే ధీమాలో చిరుమర్తి ఉన్నారు. నియోజకవర్గంలో ప్రతిఇంటికి ఏదో ఒకరకంగా ప్రభుత్వపథకాలు అందాయని, లబ్ధిపొందిన కుటుంబం తమ పార్టీని ఆదరరించి అండగా నిలుస్తారని ఎమ్మెల్యే చిరుమర్తి చెబుతున్నారు. నాలుగోసారి ప్రస్తుతం బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న చిరుమర్తి ఈ ఎన్నికల్లో మరోసారి గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించాలని తీవ్రంగా శ్రమిస్తుండగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇటీవల బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో పోరు రసవత్తరంగా మారింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత జరిగిన 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వేముల వీరేశం మొదటిసారి ప్రయత్నంలోనే 2,370ఓట్లతో విజయంసాధించారు. 2014లోజరిగిన ఎన్నికల్లోనూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 8,259 స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. నాటినుండి కార్యకర్తలను, అభిమానులను కాపాడుకుంటూ వచ్చారు. నియోజక వర్గంలోని ఆరుమండలంలో వీరి సంఖ్య గణనీయంగానే ఉంది. కానీ బీఆర్ఎస్ నుంచి టికెట్ ఆశించినా ఫలితంలేకపోవడంతో అనుచరులతో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.

దీంతో కోమటిరెడ్డి సోదరులు వేముల వీరేశంకు అండగా నిలవడంతో పాటు కరోనా సమయంలో చేసిన సేవా కార్యక్రమాలతో వీరేశానికి నియోజకవర్గంలో మరింత బలం చేకూరిందని రాజకీయ విశ్లేషకులు అంచనా. తొలి జాబితాలోనే నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థిత్వం కూడా ఖరారయింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ పథకాలు, బీసీ డిక్లరేషన్ ను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, గతంలో ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధికి తోడు బలమైన పార్టీ క్యాడర్, కోమటిరెడ్డి సోదరులకు నియోజకవర్గంపై ఉన్న గట్టిపట్టు, నేతి విద్యాసాగర్ అనుచరవర్గం కూడా తనకు తోడు రావడంతోపాటు నకిరేకల్, కట్టంగూర్, రామన్నపేట ఎంపిపిలు, చిట్యాల మున్సిపల్ చైర్మన్ తదితరులు బిఆర్ఎస్‌కు గుడ్‌పై చెప్పి కాంగ్రెస్‌పార్టీలోకి చేరడంతో తనను గెలిపిస్తాయని ప్రచారంలో దూసుకుపోతున్నారు వేముల వీరేశం. మూడోసారి పోటీచేస్తూ ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోనున్న ఆయన రెండోసారి ఎమ్మెల్యే అయ్యేందుకు వీరేశం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

ఇదిలావుంటే వీరితోపాటు నకిరేకల్ నియోజకవర్గం నుండి పలువురు వివిధ పార్టీల నుంచి పలువురు నాయకులు బరిలో దిగనున్నారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) నుండి పీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ కమ్యూనిస్టు పోరాట యోధుడు నూనె వెంకటస్వామి బరిలో నిల్చగా, బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపుమేరకు తన ఉద్యోగాన్ని సైతం మానివేసి ప్రజా సేవ లక్ష్యంగా ముందకు వచ్చి ఆ ఆ పార్టీ తరపున పోటీచేస్తున్నారు మేడి ప్రియదర్శిని. గత రెండు సంవత్సరాలుగా ఆమె ప్రజా సమస్యలను తెలుసుకుంటూ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు.

**ఒకప్పటి కమ్యూనిస్టుల కంచుకోటలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల భీకర పోరు..**

**నియోజకవర్గంలో ఓటర్లు..**
మొత్తం ఓటర్లు : 2,44,467
పురుషులు : 1,22,021
స్త్రీలు : 1,22,442
ట్రాన్స్‌జెండర్లు : 4




# హీరో ఎవరో.. జీరో ఎవరో!

షాద్‌నగర్ - ప్రభాతవార్త

ఎన్నికల పోరులో గెలవడమే లక్ష్యంగా, అసెంబ్లీలో అడుగుపెట్టడమే ఆశయంగా నమ్మిన పార్టీని గెలిపించడమే కర్తవ్యంగా అభ్యర్థులు ముందుకు సాగుతున్నారు. వ్యూహాలతో ప్రతి వ్యూహాలతో ప్రతి అడుగు ముందుకు వేస్తున్నారు. హ్యాట్రిక్ విజయం కోసం బీఆర్ఎస్, కంచు కోటను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీలు నువ్వా నేనా అన్న తరహాలో పోటీపడుతున్నాయి. మరో వైపు భారతీయ జనతా పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులు ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

షాద్‌నగర్ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. మొట్టమొదటి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన బూర్గుల రామకృష్ణారావు అప్పటి హైదరాబాద్ స్టేట్ ముఖ్యమంత్రిగా పని చేశారు. 1956లో విశాలాంధ్ర అవతరణకు మద్దతుగా తన పదవీకి రాజీనామా చేశారు. ఇక 1957లో జరిగిన ఎన్నికల్లో ముస్లీం మహిళా షాజహాన్ బేగం ఎమ్మెల్యేగా గెలిచారు. 1962లో దామోదర్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తరువాత ఈ నియోజకవర్గాన్ని ఎస్సీ రిజర్వుడ్‌గా మార్చారు. ఈ క్రమంలో 1967లో నాగన్న, 1973లో జగన్నాథం, 1978లో భీష్వ కిష్టయ్య, 1983లో డాక్టర్ పి.శంకర్‌రావు ఈ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఈ ఏడాది దాకా కాంగ్రెస్ తప్ప మరో పార్టీకి ఈ నియోజకవర్గం నుంచి అవకాశం దక్కలేదు. తెలుగుదేశం పార్టీ ప్రభంజనం ఉన్న 1983లో కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి విజయం దక్కింది. అయితే 1985లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో తొలిసారి తెలుగుదేశం పార్టీ బోణి చేసింది. ఈ పార్టీ మహిళా అభ్యర్థి ఇందిర ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే 1989లో తిరిగి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అందుకుంది. డాక్టర్ పి.శంకర్‌రావు రెండవ సారి విజయాన్ని దక్కించుకోవడమే కాకుండా అప్పటి మంత్రివర్గంలో స్థానం సంపాదించారు. చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. 1994లో రెండవ సారి తెలుగుదేశం పార్టీకి విజయం దక్కింది. ఈ పార్టీ అభ్యర్థి బక్కని నర్సింహులు 45,871 ఓట్ల మెజారిటీతో భారీ విజయాన్ని అందుకున్నారు. నియోజకవర్గం మొత్తం మీద ఇదే భారీ మెజార్టీ, ఇక 1999, 2004 సంవత్సరాలల్లో వరుసగా కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించింది. మాజీ మంత్రి శంకర్‌రావు అభ్యర్థిగా నాలుగు విజయాలు సాధించి రికార్డు సృష్టించారు. 2009లో ఈ నియోజకవర్గాన్ని ఎస్సీ నుంచి జనరల్‌గా మార్చారు. ఈ కోటాలో టికెట్ సాధించిన చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి మరో విజయాన్ని అందించారు. ఇక తెలంగాణ రాష్ట్రం వచ్చాక కాంగ్రెస్ కంచుకోటకు బీటలు వారింది. బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ 2014, 2018లలో వరస విజయాలను అందుకున్నారు.

ఇక వర్తమానంలోకి వస్తే షాద్‌నగర్ నియోజకవర్గంలో నాలుగు స్తంభాలాట నడుస్తుంది. ఒకవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు అధికారం కోసం హోరాహోరీగా తలపడుతుండగా మరోవైపు భారతీయ జనతా పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు కూడా గట్టి పోటీతో ముందుకు వచ్చారు. బీఆర్ఎస్ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మూడోసారి రంగంలోకి దిగారు. ఎలాగైనా హ్యాట్రిక్ సాధించాలన్న తపనతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆయన కుమారులు రవీందర్‌యాదవ్, మురళీ యాదవ్‌లు ఆయనకు పెద్ద అండ. ఇక కాంగ్రెస్ పార్టీ గత రెండు విడతల వైఫల్యాల తర్వాత ఎలాగైనా కంచుకోటను తిరిగి స్వాధీనం చేసుకోవాలని చూస్తుంది. ఈ పార్టీ తరపున వీర్లపల్లి శంకర్ రంగంలో ఉన్నాడు. బీఆర్ఎస్ నుంచి టికెట్ ఆశించి భంగపడిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తనతో పాటు కేశంపేట జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు జమృద్‌ఖాన్ లాంటి హేమాహేమీలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ బలం పెరిగిపోయింది. ప్రస్తుతం టీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చే స్థాయికి కాంగ్రెస్ ఎదగడంతో రెండు పార్టీల మధ్య హోరాహోరీ కొనసాగుతుంది. ఇక బీజేపీ ముదిరాజ్ బిడ్డ అందె బాబయ్యకు టికెట్ ఇవ్వడంతో 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న అందె బాబయ్య తన అనుభవాన్ని రంగరించి ప్రచారంలో దూసుకుపోతున్నారు. రెండు ప్రధాన పార్టీలకు దీటుగా వ్యూహాలు రచిస్తూ ముందుకు సాగుతున్నారు. మరోవైపు ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన వ్యక్తి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి బీజేపీ నుంచి టికెట్ ఆశించి భంగపడిన ఆయన ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ తరపున టికెట్ తీసుకొని రంగంలోకి దిగారు. వివిధ సేవా కార్యక్రమాలతో ఇప్పటికే గ్రామాల్లో పేరు తెచ్చుకున్న ఆయన విస్తృతంగా ప్రచారం చేస్తూ ఈ ముగ్గురికి గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ ఇద్దరు అభ్యర్థుల ప్రభావం ప్రధాన పార్టీల అభ్యర్తుల మీద ఉంటుంది. వీళ్ల చీల్చే ఓట్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల్లో ఎవరి ఓట్లను చీలుస్తాయని దాని మీదే పార్టీల విజయం ఆధారపడి ఉంటుంది. ఉన్న సమయంలో ప్రచారాన్ని మరింత విస్తృతం చేయగలిగితే ఈ పార్టీలు కూడా విజయానికి చేరువగా వచ్చే అవకాశం లేకపోలేదు. ఇతర పార్టీలు, స్వతంత్రులు రంగంలో ఉన్నా ప్రధాన పోటీ మాత్రం ఈ పార్టీల మధ్యనే ఉంటుందన్నది వాస్తవం.

**షాద్‌నగర్ అసెంబ్లీలో నాలుగు స్తంభాలాట.. గట్టి పోటీ ఇస్తున్న బిజెపి, ఎఐఎఫ్‌బి పార్టీలు**




**1952 నుంచి నేటి వరకు షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేలుగా గెలుపొందింది వీరే....**

| | | |
|---|---|---|
| 1952 | బూర్గుల రామకృష్ణారావు | కాంగ్రెస్. |
| 1957 | షాజహాన్ బేగం | కాంగ్రెస్. |
| 1962 | దామోదర్‌రెడ్డి | కాంగ్రెస్. |
| 1967 | నాగన్న | కాంగ్రెస్. |
| 1973 | జగన్నాథం | కాంగ్రెస్. |
| 1978 | భీష్వ కిష్టయ్య | కాంగ్రెస్. |
| 1983 | డాక్టర్ పి.శంకర్‌రావు. | కాంగ్రెస్. |
| 1985 | ఇందిర | తెలుగుదేశం. |
| 1989 | డాక్టర్ పి.శంకర్‌రావు. | కాంగ్రెస్. |
| 1994 | బక్కని నర్సింహులు | తెలుగుదేశం. |
| 1999 | డాక్టర్ పి.శంకర్‌రావు. | కాంగ్రెస్. |
| 2004 | డాక్టర్ పి.శంకర్‌రావు. | కాంగ్రెస్. |
| 2009 | చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి | కాంగ్రెస్. |
| 2014 | అంజయ్యయాదవ్ | టీఆర్ఎస్. |
| 2018 | అంజయ్యయాదవ్ | టీఆర్ఎస్. |


కాంగ్రెస్ 11, తెలుగుదేశం 02, టీఆర్ఎస్ 02 సార్లు విజయం సాధించాయి.

# ఓరుగల్లు పశ్చిమలో పాగా వేసేదెవరో !

**బరిలో తలపడుతున్న మూడు ప్రధాన పార్టీల అధ్యక్షులు**
**వరంగల్ పశ్చిమలో రసవత్తర పోరు**

ప్రభాతవార్త ప్రతినిధి -హన్మకొండ

పోరాటాలకు పురిటిగడ్డ, విప్లవోద్యమాలకు నిలయంగా తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలు ఊదిన చారిత్రాత్మక రాజకీయ చైతన్యంకలిగిన ఓరుగల్లు పశ్చిమ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 15మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలు అయినా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిమధ్య త్రిముఖ పోటి నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రస్తుత తాజా మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్, హన్మకొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు నాయిని రాజేందర్ రెడ్డి, బిజెపి పార్టీ నుండి హన్మకొండ కమలం పార్టీ అధ్యక్షురాలు రావుపద్మ ఈ ముగ్గురు ప్రధాన పార్టీల అధ్యక్షులు పోటాపోటిగా పశ్చిమలో ప్రచారం నిర్వహిస్తుండటంతో పశ్చిమలో రాజకీయం రసవత్తరంగా మారింది. ప్రస్తుత ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ నాలుగు పర్యా యాలు పశ్చిమ నుండి గెలుపొంది ఎదురు లేని బీసీ నెతగా కొనసాగుతూ ఐదోసారి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగు తున్నారు. కాగా గత కొన్ని సంవత్సరాలుగా పశ్చి మపై కన్నేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని రాజేందర్‌రెడ్డికి ప్రతి సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ వచ్చినట్లే వచ్చి చేజారిన విషయం తెలిసిందే. ఈ సారి కాంగ్రెస్ అదిష్టానం పశ్చిమ నియోజకవర్గంలో నాయిని రాజేందర్‌రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిపింది. బిజెపిపార్టీ అభ్యర్థిగా రావు పద్మ రంగంలోకి దిగడంతో పోటీ మాత్రం ప్రధానంగా బిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యనే గట్టిపోటి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పశ్చిమనియోజకవర్గంలో క్లాస్ మాస్ కలిగిన ప్రజలు నివసిస్తారని అన్నిరంగాలతో పాటు ఉన్నత విద్యాలయాలకు నిలయంగా రోజు వారి దినసరి కూలీలు మొదలుకొని ఉన్నత విద్యా, ఉద్యోగులు, నివసిస్తున్న హన్మకొండ నగరంలోని పశ్చిమ ఓటర్లు ఈ సారి జరిగే ఎన్నికల్లో ఏపార్టీకి పట్టం కడుతారో అన్న చర్చ జోరందుకుంది. ప్రస్తుతం తెలంగాణలో రోజు రోజుకు మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్లు తలపడుతుండటం గత రెండు పర్యాయాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి ఉండటం సీఎం కేసిఆర్ పాలనపై మరి ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ప్రజా వ్యతిరేకతతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తుండటం కర్ణాటక తరహా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్న చర్చ జోరందుకోవడంతో దీని ప్రభావం ఓరుగల్లు పశ్చిమపై పడనుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా పిలువబడుతున్న ఓరుగల్లు నగరాన్ని సీఎం కేసిఆర్ ఆశీస్సులతో అభివృద్ధి చేశానని వినూత్నమైనటువంటి ప్రజా సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ తనదైన శైలిలో గెలుపు తనదేనని ప్రచారంలో దూసుకెళుతున్నారు. ఓరుగల్లు నగరం గత కాంగ్రెస్‌హయాంలోనే అభివృద్ధి జరిగింది తప్పా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ హయాంలో నగరాభివృద్ధి జరగ లేదని, బిఆర్ఎస్ పాలనలో భూకబ్జా లకు నిలయంగా మారిందని, బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, వరదలు వచ్చినప్పుడల్లా నగర ప్రజలు నరకయాతన పడుతున్నారని తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు ఒక్కఅవకాశం ఇచ్చి తనను ఆశీర్వదించాలని కాంగ్రెస్‌అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి ఓటర్లను కోరుతూ ప్రచార హోరును కొనసాగిస్తున్నారు. ఓరుగల్లు నగరాభివృద్ధి డబుల్‌ఇంజన్ సర్కారుతోనే సాధ్యమని కేంద్రం ఇచ్చిన నిధులతోనే నగరాభివృద్ధి జరుగుతుందని ఈ సారి కమలం పార్టీని ఆశీర్వదించాలని రావు పద్మ తనప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఓరుగల్లు పశ్చిమలో మూడు ప్రధాన పార్టీల అధ్యక్షులు తమప్రచారంతో హోరెత్తిస్తుండటం గమనార్హం. మూడు పార్టీల చరిత్రను అభ్యర్థులను సైతం పశ్చిమ ఓటర్లు నిశితంగా పరిశీలిస్తున్నారు. మరి ఏ పార్టీ అభ్యర్థి పట్టం కడుతారో వేచి చూడాల్సిందే.



పశ్చిమ మొత్తం ఓటర్లు 2,77,125
మహిళలు.... 1,39,976
పురుషులు.....1,37,139.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.